


26-12-75
60 పైసలు





కథ: బాలమురుగన్ మాటలు: మోదుకూరి జాన్సన్ పాటలు: ఆచార్య ఆత్రేయ సంగీతం: కె.వి. మహదేవన్ ఫోటోగ్రఫీ: విన్సెంట్ కళ: జి.వి. సుబ్బారావు కూర్పు: మార్తాండ్

40 సం॥ అనుభవం
వరి బీజము బుడ్డలు బీజకుబు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
వివరములకు:
కె అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీబిల్డింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

1975-76 ఫలితాలు

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేని పువ్వు పేరు లేదా అక్షరంపేరు మాత్రం తెల్పండి 12 నెలలకు మీ జీవిత ఫలితాలు రు. 5/- లకే (Rs. 5/- only) తెల్పబడతాయి.

"DESTROYER"

డిస్ట్రాయర్ అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3నిమిషాలలో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది. తిరిగి రాకుండ నివారిస్తుంది.

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది. చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజిఅదనం. పూర్తి కోర్సు 3 బుడ్లు రు. 8-00

"Correspond in English"
UNITED COMMERCIAL CO,
(A. M. W. 12/75)
Beat No. 32, Flat Door 3884x
Ambala Cantt - 133001 (N. I.)

మీకు సంతానం లేదా?



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

ముందుకు సాగిపోతున్న ఈ కాలంలో జీవితంలోని సుఖసంతోషాల కోసం,

ఝండూవారి
స్త్రైనెక్స్
(మగవారికి, ఆడవారికి)


ఇందులో శక్తిని పెంపొందించే ఆయుర్వేద ద్రవ్యాలెన్నో సరిసమానంగా మాత్రీకరించబడ్డాయి. ఆ ద్రవ్యాలు: అశ్వగంధ, కౌంచ, చంద్రోదయ (మకరధ్వజ), మౌక్తిక భస్మ, అభ్రక భస్మ, శిలజిత, ఏంబర్ (పచ్చ కర్పూరం), కస్తూరి & ఇటువంటివి ఇంకా ఎన్నో. వీటన్నింటితో దానికదే సాటి అనిపించే ఉత్పాదనే స్త్రైనెక్స్.

స్త్రైనెక్స్—వృద్ధాప్యంలోనూ, బలహీన పరిస్థితుల్లోనూ ఒక మహత్తరమైన వరప్రసాదం.

10 మాత్రలుగల స్ట్రిప్ ప్యాకింగ్‌లలో దొరుకుతుంది.

ZANDU PRODUCT
ది ఝండూ
ఫార్మస్యూటికల్ వర్క్స్
లిమిటెడ్, బొంబాయి-400 025

3 BROTHERS/TEL



OBM-4494A TEL

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

అందమైన ముఖచిత్రాలను వేయుటంలో మన ఆంధ్రపత్రికకు ఏ పత్రిక సాటిరాదంటే అత్యుక్తికాదు. కాని వేసిన తారల ఫోటోలే మళ్లీ వేయుటమో లేదా హిందీ తారల చిత్రాలు వేయుటమో జరుగుచున్నది. ఇది చాల పక్షపాతంగా ఉన్నది. మన తెలుగు చిత్రసీమలో ఉన్న క్రొత్త తారలు ఉదాహరణకి ప్రభ, సంగీత, జయసుధ మొదలయినవారి చిత్రాలు ముఖచిత్రంగా వేయలేదు. పాప్యులర్ అయిన నటీనటులనేగాక కొత్త తారలకు కూడా ముఖచిత్రంపై అవకాశం కలిగించవలసినదిగా కోరుచున్నాను.

సి. దేవప్రసాద్, (గుంటకల్.)

* * *

12.12.75 వారపత్రిక ముఖచిత్రం ఇంతవరకు వెలువడిన పత్రికలకే హైలైట్

బి. శ్యామసుందర్, (సింగాపురం.)

విజ్ఞానం—వికాసం

హిందీనటి "సిమీగరేవాల్" ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో "బంధుప్రీతి, మేడిపండు" కథలు చాలా బాగున్నాయి. మాలాంటి సైన్సు స్టూడెంట్స్‌కు ఉపయోగపడేట్లుగా "ఓ జోన్ మండలానికి సూర్యుని ప్రమాదం" అనేది ప్రచురించారు. ఇలాంటి సైన్సు వివరాలు ఇంకా ఇంకా ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.

పబ్బరాజు రామనాథరావు, (బిమ్మంమెట్ట.)

సినిమా

5.12.75 సంచికలో సినిమా విషయంలో శ్రీనివాస్‌గారు "వేములవాడ భీమకవి" చిత్రానికి సంగీత దర్శకత్వం ఎస్. రాజేశ్వరరావు వహించినట్లు తెలిపారు. ఇంతకుముందు పెండ్యాల నాగేశ్వరరావు, స్వరకల్పన అంటూ తెలిపి యున్నారు. ఈ రెండింటిలోను ఏది నిజమో తెలుపగోర్తాను

సూరాడ నారాయణరావు, (హిమ్మగర్.)

మినీ ఇంటర్వ్యూ

మినీ ఇంటర్వ్యూ శీర్షిక కేవలం కృష్ణా, గుంటూరు జిల్లాలలోని యువతీ యువకులకే పరిమితమైపోయింది.

పంతంగి రవీంద్రశ్రీనివాస్ (కొత్తగూడెం).

కథలు

పరిష్కారం చదివాక నిట్టూర్పు వచ్చింది. కథ పాతదే అయిన, కథనం ఎంతో సహజంగా నడిపించారు రచయిత.

బద్వేలి రమేష్, (అనంతపురం.)

శ్రీ గౌతమ్ పిక్చర్స్ వారి


ఈ కాలం దంపతులు

(శ్రీమతి కావిలిపాటి విజయలక్ష్మి [illegible] ఆధారంగా)

నిర్మాత యన్. రామబ్రహ్మం * దర్శకుడు డి. యోగానంద



alpana LAKSHMI





సైనిక్ స్కూలు, కోరుకొండ

1976 సెషన్‌లో VI క్లాసులో ప్రవేశము

VI వ తరగతి ప్రవేశమునకు మాత్రము 1976 ఫిబ్రవరి 21 మరియు 22వ తేదీలలో అఖిలభారత ప్రవేశ పరీక్షలు నిర్వహించబడును. 2వ జూలై 1965 తర్వాత మరియు 1 వ జూలై 1966కు ముందు జన్మించిన బాలురు మాత్రమే అర్హులు. కనీస విద్యార్హతలు నిర్ణయించ లేదు ఇంగ్లీషుయందు పరిజ్ఞానము అవసరము లేదు. బాలురు ఈ పరీక్షను తెలుగు/ఇంగ్లీషు/హింది/ఉర్దూ లేక గుర్తింపబడిన ఏ యితర భాషలోనైన వ్రాయవచ్చును. ఆంధ్రప్రదేశ్ యందు కోరుకొండ, ఏలూరు, గుంటూరు, అనంతపూరు, తిరుపతి, మరియు హైదరాబాదు కేంద్రములలో పరీక్షలు జరుపబడును. 20 మంది అభ్యర్థులు పైబడి ఉన్నచో నిజామాబాద్ కేంద్రములో కూడ పరీక్షలు జరుపబడును. *సుమారు సీట్ల సంఖ్య 55.* షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపులు అనుమతించబడవు. కాని ప్రవేశ పరీక్షలో వారు పొందే అర్హతనుబట్టి మెరిట్‌లిస్టుతో సంబంధము లేకుండా ప్రవేశము కల్పించ బడును. వీరికి అర్హత ప్రమాణములలో కూడ కొంత సడలింపు వుంటుంది.

లభించు స్కాలర్‌షిప్పులు : [ఎ] ఆంధ్రప్రాంతంలో నివసించు బాలురకు రాష్ట్రప్రభుత్వముయొక్క ఉదార ఉపకార వేతనములు లభించును. తల్లిదండ్రులు వారి ఆదాయము ననుసరించి చెల్లించవలసిన సాలుసరి రుసుము

(1) రు. 0 300: రు 25 (2) రు.601-1000 రు. 1100
(3) రు 301-600 రు 350 (4) రు 1001-1600 రు. 1850

[బి] రక్షణదళములకు చెందిన (మాజీ సైనికులతో సహా) వ్యక్తుల కుమారులకు డిఫెన్స్ స్కాలర్‌షిప్పులు మరియు యానంలో స్థిరపడినవారికి యూనియన్ టెరిటరీ స్కాలర్ షిప్పులు లభించును స్కాలర్ షిప్పులను వుపయోగించుకుని ఎన్నికైన పక్షంలో నేషనల్ డిఫెన్స్ ఎకాడమీలో చేరవలెను.

ప్రాస్పెక్టసు (దరఖాస్తు ఫారమునకు నమూనా ప్రశ్నాపత్రములు చేరినసెట్టుకు) [ఎ] రు. 3-00 లకు క్రాసు చేసిన పోస్టల్ ఆర్డరు *ప్రిన్స్‌పాల్, సైనిక్ స్కూలు, కోరుకొండ* పేరున వ్రాసి సైనికల్ స్కూల్ (కోరుకొండ) సబ్ ఆఫీసులో మార్చుకొనుటకు వీలుగా పంపవలెను. [బి] సొంత చిరునామ కవరు 9"X4"తో 85 పైసల స్టాంపు పంపించి సాధారణ పోస్టుద్వారా తెప్పించుకో వచ్చు. రిజిస్టర్డు పోస్టులో కోరువారు రు. 2-10 స్టాంపులు పంపించవలెను [సి] నమూనా ప్రశ్నాపత్రములు (తెలుగు లేక ఇంగ్లీషు లేక హిందీ లేక ఉర్దూ) భాషలలో కావలసినవారు దరఖాస్తు ఫారములో స్పష్టంగా వ్రాయవలెను.

పూర్తి చేసిన దరఖాస్తులు రు 5లు క్రాసుచేసిన పోస్టల్ ఆర్డరును జతపరచి (రిజిస్ట్రేషన్ ఫీజు నిమిత్తం) ఈస్కూలుకు 24 జనవరి 1976 తేదీలోపు పంపవలెను.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాదుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 26-12-'75
రాక్షసనామసం. మార్గశిరమాస బ. అష్టమి
సంపుటము : 69 సంచిక : 16
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
★
సంవత్సర చందా – రు. 33-80
ఆరుమాసాల చందా – రు. 16-90
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

మనలో మాట

అందరికీ
క్రిస్మస్ శుభాకాంక్షలు

* * *

ఈ వారం నుంచి "మనుగడలో మలుపులు" సీరియల్ వేస్తున్నాము. 1961 లో ఆంధ్ర సచిత్ర వార పత్రికలో 'హంస గమన' అన్న కథ పడ్డ రచయిత జీడిగుంట రామచంద్రమూర్తి గారి తొలి సీరియల్ రచన యిది ఈమధ్య కాలంలో వీరు చాలా కథలు వివిధ పత్రికలలో రాశారు. హైదారాబాద్ రేడియో శ్రోతలకి వీరు నాటికలు, రూపకాలద్వారా సుపరిచితులే. అక్కడే ప్రస్తుతం వీరు అసిస్టెంట్ ఎడిటర్‌గా వుద్యోగం చేస్తున్నారు.




వయసు 35 సంవత్సరాలని, ముగ్గురు పిల్లలనీ తెలియజేశారు. జన్మస్థలం నిడదవోలు. బి. ఏ. బియ్యీడీ పట్టభద్రులు. 'జీవనవాహిని' 'రామరాజ్యం' అనే రేడియో నాటకాలు సుప్రసిద్ధమైనాయి. వీరికీమధ్యనే సెంట్రల్ వెల్‌ఫేర్ కమిటీవారు నిర్వహించిన నాటికల పోటీలో "ఈ సమాజం మారదు" అన్న రచనకు మొదటి బహుమతి వచ్చిందని తెలిపారు. "ఈ మనుగడలో మలుపులు" మా పాఠకుల ఆదరణ పొందగలదని అనుకుంటున్నాము.

* * *

1976 జనవరి 16 వ తేదీ సంచిక సంక్రాంతి సంచిక కావచ్చును. ఈ సంచికకు "ముగ్గులు" మాత్రం పంపవద్దని మనవి. తతిమ్మా రచనలు, కార్టూన్‌లు పంపేవారు కవరు మీద సంక్రాంతి సంచిక కోసం అని రాయడం మంచిది ఉత్తరాలు రాసేవారు ప్రచురణామోదం కాకపోతే త్రిప్పి పంపండి అని రాస్తూంటారు కొందరు. కాని ఉత్తరాల శీర్షిక కోసం వచ్చే వాటిని తిరిగి పంపలేమని వేరే చెప్పనక్కరలేదు అనుకుంటున్నాము.

* * *

కార్టూనిస్టులు కూడా రచయితలు, కవులు లాగే 'జంట కవిత్వం' ప్రారంభించారు. ఈ సంచికలో యిద్దరు దూర దూర గ్రామాల్లో వున్న కార్టూనిస్టులు కలిసి వేసిన కార్టూన్ వేశాము లోగడ కూడా 'జయదేవ్,' "మురళి" "రమణ"లు కలిసి వేసిన కార్టూన్‌లు కొన్ని పత్రికలో పడ్డాయని పాఠకులకు జ్ఞాపకం వుందనుకుంటాము. ఇంతకీ యీ కార్టూనిస్టులిద్దరూ కలిసి ఏ విధంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. భావము కరిదీ రూపకల్పన మరొకరిదీనా ? లేక ...? ఇలాంటి విషయాలు ఆ కార్టూనిస్టులే చెప్పాలి తప్ప మేము వూహించలేక పోతున్నాము.



ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు అవతరించడానికి ముందు రాక్షసులు రాజులుగా పుట్టి ప్రజలను పీడిస్తూ వుండేవారు. వారు భూమికి చాలా బరువైపోయారు. వాళ్ళను సంహరించి, తన భారాన్ని తగ్గించవలెనని భూదేవి విష్ణువుతో మొరపెట్టుకున్నది. బ్రహ్మాది దేవతలున్నూ అదేవిధంగా ఆయనను ప్రార్థించారు. విష్ణుదేవుడు శ్రీకృష్ణుడుగా అవతరించి దుష్ట సంహారానికి పూనుకొన్నాడు. ఆ దుష్టులలో నరకుడొకడు. మూర్తీభవించిన అహంకారం. శ్రీకృష్ణుడు సత్యభామతో కూడా అతని రాజధాని ప్రాగ్జ్యోతిషానికి పోయి, యుద్ధంలో అతణ్ణి సంహరించాడు.

నరకుడు భూ పుత్రుడు. విష్ణుదేవుని వరాహావతార సమయంలో అతనికి భూదేవి యందు కలిగినవాడు. అందువల్ల విష్ణువుకూ, భూదేవికీ కూడా పుత్రుడే. అయినా, దుష్టుడు పుత్రుడయినా, వానిని శిక్షించడం ధర్మం కాబట్టి శ్రీకృష్ణుడతనిని చంపవలసి వచ్చింది.

గ్రహాల్లో అంగారకుడున్నూ భూపుత్రుడే. అందువల్ల నరక, కుజు లిద్దరూ భౌములుగా ప్రసిద్ధులు. కుజుడూ దుష్టగ్రహమే. రక్తవర్ణుడు. అహంకారి అయిన నరకుడున్నూ రక్తవర్ణుడనే ఊహించుకోవచ్చు.

మహాతేజస్వి అయిన సూర్యగ్రహాన్ని సమీపిస్తే అంగారకుని తేజస్సు నశిస్తుంది. ఆ విదంగానే మహాతేజస్వి అయిన శ్రీకృష్ణుని చేరగానే నరకునికి ప్రాణహాని కలిగింది. భౌములైన ఈ యిద్దరికి సమానమైన ప్రతిఫలమే లభించింది.

పుత్రుడైన నరకుని మరణానికి భూదేవి విచారించలేదు. వాస్తవానికి 'కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా న భవతి' అనే సూక్తి ప్రకారం కొడుకులు చెడ్డవాళ్లయి తల్లికి విరోధంగా ప్రవర్తించినా తల్లిమాత్రం వాళ్ల విషయమై చెడ్డగా ప్రవర్తించదు నిజమే! తన విషయంలో ద్రోహం తలపెట్టినా తల్లి పుత్రుణ్ణి అభిమానంతో చూడవచ్చును. కాని, వాడు లోకకంటకుడైతే మాత్రం సహించడం దుర్లభం. నరకుని నాశంవల్ల లోకం సుఖపడి, హర్షిస్తూ ఉండడంవల్ల అతని మరణానికి భూదేవి విచారించలేదు.

పుత్రనాశంవల్ల ఆమె మనస్సు బాధపడి ఉండవచ్చు. కష్టమనిపించవచ్చు. కాని ఆమె సర్వం సహ. ఎవరు ఏ విధంగా బాధించినా, తనకు ఎట్టి కష్టాలు కలిగినా సహించే సామర్థ్యం ఆమెకు ఉన్నది. తన పుత్రులు విన్నిరీతుల బాధించినా కూడా ఆమె వారికి సత్ఫలితాలనే ఇస్తూ ఉండడం మనం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాము.



రాత్రి పన్నెండు గంటలు దాటింది. అమావాస్య రాత్రి. చిమ్మ చీకటిగా ఉంది. నక్షత్రాలు మాత్రం ఉజ్వలంగా మెరుస్తున్నాయి. బెజవాడ నుంచి వస్తున్న టాక్సీ హైదరాబాద్ పొంమేర చేరుకుంటోంది. దూరాన్నుంచి ఎంతో ఎత్తుగా, బ్రహ్మరాక్షసి గుడ్లు లాగా మెరుస్తూ, ఆకాశవాణి ప్రసారంచేసే రేడియో స్థంభాలపై ఎర్రని దీపాలు మెరుస్తున్నాయి. ఆ దీపాలు చూడగానే, హైదరాబాద్‌లో జరుగుతున్న రక్తపాతం కళ్లకి కట్టినట్లయి గుండె ఝల్లుమంది వెంకటేశానికి.

ఎదురుగుండా లారీ వస్తోంది వేగంగా. లారీదీపాల వెలుగు టాక్సీలో పడి, వెంకటేశం దృష్టి మార్చింది. లారీ మహావేగంగా వస్తోంది టాక్సీ అంతకన్నా వేగంగా ఎదురు వెళ్తోంది. వేగం తగ్గించమని డ్రైవరుకు చెబుదామనుకున్నాడు వెంకటేశం. కాని నోరు పెగిలి రాలేదు. ఏది జరుగుతే అది జరుగుతుందిలే అనే నిర్లిప్తత ఏర్పడింది.

లారీ దగ్గరకు వచ్చేస్తోంది. ఆ కాంతిలో, రోడ్డు ఎంత ఇరుకుగా ఉన్నది స్పష్టంగా కన్పిస్తోంది. టాక్సీడ్రైవర్ వెంటనే టాక్సీని ప్రక్కకు పోనిచ్చి సడన్ బ్రేక్ వేశాడు. కీచుమని అరుచుకుంటూ ఒక్క కుదుపుతో టాక్సీ ఆగింది. మహా వేగంతో లారీ, టాక్సీని ఇంచు మించు రాసుకుంటూ, దూసుకుపోయింది. వెనక్కు తిరిగి చూసేసరికి కనుమరుగైపోయింది. టాక్సీ కుదుపుతో ముందు సీట్లో కూర్చున్న వెంకటేశం ముఖం, ముందు ఉన్న అద్దానికి కొట్టుకుంది. అద్దం పగలలేదు. తలా పగలలేదు. కాని నుదుటన బొప్పి మాత్రం కట్టింది. కెవ్వుమని కేకవేస్తూ వెనక సీట్లో హాయిగా నిద్రపోతున్న ముగ్గురూ లేచారు ముందు సీటుకు కొట్టుకున్న వారి ముక్కులపై చేతులు వేసుకుంటూ. వాళ్ల అరుపుల్లో "సారీ సార్" అన్న డ్రైవర్ మాట ఎవరికీ వినిపించలేదు.

"అంత తొందర ఏమొచ్చింది ... నెమ్మదిగా నడపరాదా?" అన్నాడు వెంకటేశం.

"మళ్ళీ రిటరన్ ట్రిప్‌లో విజయవాడకి వెళ్లిపోవాలి సార్. అయినా యిది మీకుకొత్త కాని మాకు అలవాటే" అన్నాడు డ్రైవర్

"ఏమి అలవాటో... మాకు ముఖాలు పగిలాయి" అన్నాడు వెనకసీట్లోని ఒకాయన.

"ఈ టాక్సీలవాళ్లూ, లారీలవాళ్లూ ఇంతేనండీ! ప్రాణాలమీద ఆశవదులుకుంటేనే వీటిమీద రావాలి. ప్రాణంమీదకు వచ్చిన, అవసరంపడితేనే, ప్రాణాలకు తెగించి, ఇవాళ ఈ టాక్సీ ఎక్కాను. ఆ ఏడుకొండలవాడు చల్లగా చూశాడుకాని లేకుంటే మళ్లీరిటరన్ ట్రిప్ అవసరమే లేకపోయేది" అన్నాడు ఇంకో ఆయన.

"ఏమైనా మనచేత మంచి ఎడ్వంచర్ చేయించాడు డ్రైవర్. టేక్ ఇట్ ఈజీ" అంటూ ఆవలిస్తూ చెప్పాడు మూడోఆయన.

వెంకటేశానికి ఈ సంభాషణ అంతా విసుగ్గా వుంది. ఎప్పుడువెళ్ళి ఇంట్లోపడతానా అని వుంది. జేబులోంచి సిగరెట్‌తీసి ముట్టించాడు.

"సార్... ఆ అగ్గిపెట్టె ఓ సారి ఇల్లా ఇయ్యండి" అన్నాడు వెనకసీట్లో మధ్య కూర్చున్నాయన.

ఏమీ మాట్లాడకుండా అగ్గిపెట్టె తీసి అందించాడు వెంకటేశం.

''థాంక్యూ'' అంటూ అది తీసుకుని సిగరెట్ ముట్టించాడు ఆయన అదే పుల్లతో ఆయనకి ఒక ప్రక్కనున్నాయన బీడీ మరొక ప్రక్కనున్నాయన సిగరెట్ ముట్టించుకున్నారు. అగ్గి పెట్టె తిరిగి యిస్తూ ''మీరు ఏ పేటకి వెళ్ళాలి సార్?'' అన్నాడు ఆయన వెంకటేశంతో.

''యాకుత్‌పురా'' అన్నాడు వెంకటేశం.

''అబ్బా ... అది బాగా ముస్లింలుండే లొకాలిటీ! ఇంతరాత్రప్పుడు అక్కడికి ఎల్లా వెళ్తారుబాబూ ?'' అన్నాడు ఆయన.

''యాకుత్పురానా! హిందూ ముస్లిం తగాదాలు వచ్చాక అక్కడ అల్లర్లు జరుగని రోజులేదు రోజూ పేపర్లో చూస్తూనే ఉన్నాంకదా'' అన్నాడు మరొక ఆయన.

''చూడు బాబూ నీపేరేమిటి ?'' అని అడిగాడు బీడీ కాలుస్తున్నాయన పొడిదగ్గు దగ్గుతూ.

''వెంకటేశం'' అన్నాడు వెంకటేశం, ఈ సంభాషణపట్ల ఇరకాటపడుతూ.

''పెద్దవాడిని చెబుతున్నాను నామాట వినుబాబూ ... నీవువెళ్ళేచోటు మంచిదికాదు. ఈ రాత్రికి ఎక్కడైనా పడుకుని పగటిపూట ఇంటికి వెళ్ళు'' అన్నాడాయన.

'అంత భయపడడానికి ఏముందండీ! ఏదో రౌడీమూకలు కొట్టుకుని చస్తారుకాని మనజోలికి ఎవరొస్తారండీ ?'' అన్నాడు వెంకటేశం.

''అల్లా అనకండి సార్. ఈమధ్య కలహాలు వచ్చిన తర్వాత అపోహకు గురి అవుతోంది ఏమీ ఎరుగని అమాయక ప్రజలే... మొన్నీమధ్య మా బావమరిది, సినిమా నుంచి ఇంటికి వస్తుంటే యాకుత్‌పురాలోనేగా పొడిచింది'' అన్నాడు మొదటి ఆయన.

''అరే అల్లాగా! ఇప్పుడెల్లాగున్నారాయన'' అన్నాడు వెంకటేశం ఆత్రంగా.

''మా చెల్లెలు పుస్తె గట్టిదవడంవల్ల గండం గడిచింది సార్. ఉస్మానియాలో కోలుకుంటున్నాడు'' అన్నాడు ఆయన నిట్టూరుస్తూ.

''పోనీ మీకు అభ్యంతరం లేకపోతే, మా యింటికి వచ్చేయండి. మేము ముగ్గురం ఒకింటి వాళ్ళమే. నారాయణగూడాలో వుంటున్నాము. అక్కడేగొడవలు లేవు. ప్రొద్దున్న వెళ్దురుగాని'' అన్నాడు మూడో ఆయన

''అవును బాబూ. ఆ విధంగానే చేయి. మొండి ధైర్యంతో ప్రమాదం తెచ్చుకోకు'' అన్నాడు పెద్దాయన.

''ఫర్వాలేదండి. మీరింతగా చెపుతున్నారు కాబట్టి, ఈ రాత్రికి ఏ స్నేహితుని గదిలోనో పడుకుని తెల్లారి వెళ్తాను. మీమాటఎందుకు కాదనాలి?'' అన్నాడు వెంకటేశం.

''మంచిది బాబూ'' అన్నాడు పెద్దాయన.

సంభాషణలో తెలియకుండానే హైదరాబాద్ వచ్చేసింది. అప్పుడే మలక్‌పేట వచ్చేసింది. నగరంరాగానే టాక్సీని మౌనం ఆవరించింది.

చాదర్‌ఘాట్ వంతెన వచ్చేసింది. టాక్సీ ఆపమని చెప్పి వెంకటేశం దిగిపోయి అందరి దగ్గరా సెలవు తీసుకున్నాడు.

టాక్సీ వెళ్ళిపోయింది.

2

రోడ్లు నిర్మానుష్యంగా ఉన్నాయి. అల్లరి మూకలు పగలకొట్టగా మిగిలిన కొద్ది లైట్లు మినుకు మినుకు మంటున్నాయి. వెంకటేశం ఆలోచనలో పడ్డాడు. గత కొద్ది రోజులుగా హైదరాబాద్ నగరం మత కలహాలతో అట్టుడికి పోతోంది. వీటిఫలితంగా ఇరువర్గాల వారిలోనూ అనేకమంది మృతి చెందారు. ఎందరో అనేక బాధలకు గురి అయ్యారు. ఈ అదును చూసుకుని గూండాలు, దొంగలూ విశృంఖలంగా విజృంభించారు. అనేకమంది భయంతో నగరంవదిలి వెళ్ళిపోయారు. మరికొందరు తమ సంసారాలని వేరేఊళ్ళకి పంపించేసి, తాము మాత్రం ఉండిపోయారు. ఈ విధంగా నగరమంతా అల్లకల్లోలంగా ఉంది.


వెంకటేశం ఉంటున్న 'యాకుత్పురా' ప్రాంతం, ప్రధానంగా మహమ్మదీయులు ఉన్నట్టిది. అక్కడ ప్రతిరోజూ ఏదో గడబిడ జరుగుతూనే ఉంటోంది. ఎంతోమంది హిందువులు కత్తిపోట్లకు గురిఅయ్యారు. తత్ఫలితంగా కొంతమంది చనిపోయారు కూడా. వెంకటేశం ఇంటి చుట్టు ప్రక్కల నున్న హిందువు లందరూ, భయావహులై ఇళ్ళకి తాళం పెట్టి ఊళ్లకు వెళ్ళిపోయారు. ఊరు వదలి వెళ్ళిపోదామన్న ఇంటిలోని పోరు ఎక్కువైపోయింది వెంకటేశానికి. అయితే అతనికి మాత్రం ఉద్యోగ రీత్యా ఊరు వదిలిపెట్టి వెళ్లే అవకాశంలేదు. అందువల్ల తన సంసారాన్ని, క్రితంరోజు తీసుకునిపోయి, విజయవాడలోని మామ గారింటివద్ద వదిలివచ్చేశాడు. తాను ఒక్కడూ తిరిగి హైదరాబాద్ రావడానికి భార్య ఎంత మాత్రమూ ఒప్పుకోలేదు. అయితే తాను రాత్రిళ్లు ఆ ప్రాంతంలో ఉండననీ, ఏ స్నేహితుని ఇంట్లోనో, ఆఫీసులోనో సురక్షితంగా ఉండే ప్రాంతంలో ఉంటాననీ ఖాయంగా చెప్పి తిరిగి వచ్చాడు.

ఇళ్లు వదిలి ఊరు వెళ్లిన వాళ్ల ఇళ్లలో చాలా దొంగతనాలు జరుగుతున్నాయి. తాము లేని సమయంలో తన యిల్లు ఎల్లాగుందోననే ఆందోళన కలిగింది వెంకటేశానికి. వెంటనే ఇంటికి వెళ్లాలని అడుగు ముందుకు వేశాడు.



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

మా నూతన ప్రచురణలు



సి. ఆనందారామం

జాగృతి	6-00
అజ్ఞాత బంధాలు	6-00
దశావతారములు	6-00
మమతల కోవెల	6-00
మారే కాలంలో మారని విలువలు	6-00

కావిలిపాటి విజయలక్ష్మి

బొమ్మలాంటి బేళ	6-00
అపశృతులు	6-00

పై వాటిలో ఏ మూడు పుస్తకాలకు M.O చేసినా పోస్టేజీ ఉచితం. V.P.P పద్ధతి లేదు!

న్యూ స్టూడెంట్స్ బుక్ సెంటర్
ఏలూరు రోడ్డు: విజయవాడ-2
PHONE: 74677

చీకట్లో వెంటాడిన నీడ

టాక్సీలో వాళ్ల హెచ్చరిక జ్ఞాపకానికి వచ్చి వెన్ను చరిచినట్లయింది.

మినుకు మినుకు మంటున్న దీపాలు, నిర్మానుష్యంగా ఉన్న వీధులు, చీకట్లు కురిపిస్తున్న అమావాశ్య రాత్రి, మూసీనది మీద నుంచి వస్తున్న చల్లని ఈదురుగాలి భయం కలిగిస్తున్నాయి. తాను అంత రాత్రి అపుడు ఇంటికి వెళ్లడం మంచిది కాదేమో. ఇంకెక్కడికైనా వెళ్లడం మంచిదేమోనని పించింది.

తన భయాన్ని చూసి మనస్సు అపహసించింది. వెంకటేశం స్వతహాగా గుండె ధైర్యం కల మనిషి. తనకి కలుగుతున్న భయం అర్థంలేనిదనిపిస్తోంది. భయపడుతున్న తనని చూసి తనకే నవ్వు వచ్చింది. 'ఛ! ఏమవుతుంది? అనవసరంగా నేను భయపడుతున్నాను నన్నెవరేమి చేస్తారు? ఎవరైనా ఏమైనా చేస్తే తాను ఊరుకుంటాడా? ధైర్యం పుంజుకొని ఇంటికి వెళ్లడానికే నిశ్చయించుకున్నాడు. దగ్గరలో ఏదైనా రిక్షా ఉందేమోనని కలయజూశాడు. కాని ఏమీ కనిపించలేదు.

నడుచుకుంటూ ముందుకు సాగాడు వెంకటేశం. కమల్ టాకీసు సమీపంలో ఒక రిక్షా కనిపిస్తే దానిని పిలిచాడు.

"కాఁ జానా?" అంటూ దగ్గరికివచ్చాడు రిక్షావాలా రిక్షా తొక్కుకుంటూ.

"యాకుత్పురా" అన్నాడు వెంకటేశం.

"యాకుత్పురా!" అని భయంతోకూడిన ఆశ్చర్యంలో అని "నై ఆతా సాబ్" అన్నాడు రిక్షావాలా, రిక్షాని మళ్లీ వెనక్కి త్రిప్పి వెళ్ళిపోతూ.

మరికొంచెం దూరం ముందుకు నడిచాడు వెంకటేశం. వెనకనుంచి ఒక ఖాళీరిక్షా వచ్చింది. వెంకటేశం దానిని ఆపి "యాకుత్పురా వస్తావా ?" అని అడిగాడు.

రానని ఉర్దూలో అంటూ ముందుకు సాగిపోయాడు ఆ రిక్షావాడు.

వెంకటేశం మనసులో ఆందోళనతో పాటు భయంకూడా చోటుచేసుకుంది. తన వెంట టాక్సీలో వచ్చిన ముగ్గురి హెచ్చరికా జ్ఞాపకానికి వచ్చింది. పెద్దవాళ్లు ఎందుకు చెప్పారో చెప్పారు ఈ ఒకరాత్రి తాను ఇంటికి వెళ్లకుండా ఉంటే మించిపోయేది లేదు. ఏ స్నేహితుని ఇంటికైనా రూమ్కైనా వెళ్ళడం కష్టంకాదు. కాని అతని అంతరంగంలో భయాందోళనతోపాటు మొండి ధైర్యంకూడా పరిమాణం పెంచుకుంటోంది. చివరకి దానిదే పైచేయి అయింది. ఏమవుతుందో చూద్దామని, నడిచైనాసరే వెళ్లిపోవాలనే నిర్ణయానికి వచ్చాడు వెంకటేశం.

ఆలోచనలతో ముందుకు నడవసాగాడు ఒంటిగా. "రిక్షా హోనాసాబ్ ?" వెనకనుంచి వినవచ్చిన శబ్దంతో ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు వెంకటేశం.

రాడనుకుంటూనే "యాకుత్పురావస్తావా గాంధీ పుల్లే దగ్గరికి" అని అప్రయత్నంగా తెలుగులో అడిగాడు వెంకటేశం.

"యాకుత్పురా!" అని ఒక్క క్షణం ఆలోచించి "ఏమిస్తావ్?" అని తెలుగులోనేఎదురు ప్రశ్న వేశాడు రిక్షావాడు.

"ఏమిమ్మంటావ్?" అని తిరిగి అడిగాడు వెంకటేశం.

"ఒక్కటేమాట దేడ్ రూపాయి ఇయ్యి సాబ్" అన్నాడు రిక్షావాడు.

ఎప్పుడూ నలభై పైసలకన్నా ఎక్కువ అడగని ఆ ప్రాంతానికి, ఎంత రాత్రయినా రూపాయిన్నర అడిగేసరికి ఏమీ తోచలేదు వెంకటేశానికి.

"నేనేమైనా కొత్తవాడి ననుకుంటున్నావా? ఎప్పుడూ ఇచ్చేది నలభై పైసలు. రాత్రి కనుక అర్థరూపాయిస్తాను ఒక్కటే మాట" అన్నాడు.

"ఈ గడబిడ దినాల్లో, యింత రాత్రి యాకుత్పురాకి ఎవరొస్తారు సాబ్, ఆఖరి మాట. ఒక్క రూపాయి ఇస్తావా పొమ్మంటావా" అంటూ సైకిల్ పెడల్ ఒక్కసారి తొక్కాడు రిక్షావాడు.

ఒక్క క్షణం ఆలోచించాడు వెంకటేశం. మాటల్లో సబబు కనిపించింది. పైగా ప్రమాద ప్రాంతమని తెలిసి తెలిసీ ఎందుకు నడిచిపోవడం! అయినా ప్రయాణం చేసి వచ్చాక విసుగ్గా ఉండి, ఎప్పుడు ఇంటికిపోయి నడుం వాలుద్దామా అనిఉంది. అవసరానికి ఎంతైనా తప్పదు అనుకుని "మంచిది. రా" అని రిక్షాని పిలిచాడు.

రిక్షా దగ్గరకు రాగానే, బ్రతుకు జీవుడా అని అందులో కూలబడ్డాడు.

వేసవికాలం...కొండగాలి జుమ్మని వీస్తూ అలసిపోయిన దేహానికి జోల పాడుతోంది. ఏదురు గాలిగా నున్నందువల్ల, పై టాప్

తీసేశాడు రిక్షావాడు.

రిక్షా నెమ్మదిగా సాగివెళ్తుంది. రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి డబీర్‌పురా మెయిన్ రోడ్డు మీదకి రిక్షా వచ్చింది. ఇరవైనాలు గ్గంటలూ తెరచి ఉండే ఇరాని హోటళ్ళు కూడా మూసి ఉన్నాయి. గుర్రాల మీద ఎక్కి గస్తీ పోలీసులు ఎదురుగా వస్తున్నారు. దూరాన్నుంచే రిక్షాని చూసి "ఏయ్ రిక్షా కహాఁ జాతేరే సాలే" అంటూ ఒక పోలీసు గట్టిగా అరిచాడు.

ఆ కేక విని రిక్షాని ప్రక్క సందులోకి పోనిచ్చి వడి వడిగా త్రొక్కడం మొదలు పెట్టాడు. రిక్షావాడు.

"ఈ గడబిడలు షురూ అయినాక మాకీ పొట్టమీద కొట్టినాదిసాబ్. ఈకట్‌మల్‌వాళ్లు మమ్మల్ని అస్సల్కి బతకనియ్యడం లేదు." అన్నాడు.

"ఈ గడబిడలు తగ్గలేదా ?" అని అడిగాడు వెంకటేశం.

"ఏమి తగ్గినాయి సాబ్ ... కల్ రాత్ మాసాలాని హిందూలోగ్ పొడిచినారు" అన్నాడు రిక్షావాలా.

వెంకటేశం గుండె ఝల్లుమంది. "హిందూలోగ్" అంటున్నాడు. అంటే వీడు ముసల్మానన్నమాట. ఎంత పొరపాటయి పోయింది! తను తెలుగులో మాట్లాడు తుండడం చూసి, తాను హిందూ అని వీడు పసిగట్టే ఉంటాడు వీడేమీ నాప్రాణం తియ్యడుకదా! వెంకటేశం మనస్సు పరిపరి విధాల పోతోంది.

"ఏమిసాబ్ ... నీది ఈఊరుకాదా ?" అని అడిగాడు రిక్షావాడు నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

"యేంయాశహర్" అంటూ అప్రయత్నంగా ఉర్దూలో సమాధానం చెప్పాడు వెంకటేశం వెంటనే వెన్నుమీద భయం మరో చరుపు చరిచింది. 'బయటి ఊరు వాళ్లంటే వీళ్లకేమీ కోపం ఉండదేమో ఈఊరివాడినని తెలియగానే వాడిలో పగ రేకెత్తుతుందేమో. ఇదేమి ప్రారబ్దం తెచ్చి పెట్టుకున్నానురా నాయనా" అనుకుంటూ మనస్సులో పరిపరి విధాల వాపోవసాగాడు. చల్లని గాలి తగులుతున్నా వెంకటేశానికి ముచ్చెమటలు పోస్తున్నాయి.

"అయితే నీవు ఊళ్లో లేవా సాబ్?" అని మళ్ళీ తెలుగులో ప్రశ్న వేశాడు రిక్షావాడు.

"లేను ఊరెళ్ళి ఇప్పుడే తిరిగి వస్తున్నాను" అంటూ ముక్తసరిగా తెలుగులో సమాధానం చెప్పాడు వెంకటేశం. నావిషయం కనుక్కుని నా సంగతి తేల్చేటట్టున్నాడు వీడు" అని వెంకటేశానికి వణుకు ప్రారంభమయింది.

కొంచెం దూరంలో ఒక చిన్న కాకా హోటలూ, దానిముందు ఒక బడ్డీ కొట్టు కనిపిస్తున్నాయి. వాటిని సమీపించగానే రిక్షా ఆపి "బీడీ ముట్టించుకుని వస్తాను సాబ్" అని ఉర్దూలో చెప్పి రిక్షా ఆపి వెళ్లాడు రిక్షావాడు.


"ఈసారి ఉర్దూలో మాట్లాడాడు వీడు. అంటే వీడు నేను ఈ వూరివాడినేనని ఖాయ పర్చుకున్నాడన్నమాట. తొందరగా పోనీయక ఇక్కడెందుకాపాడో ఈ ముండాకొడుకు"— వెంకటేశానికి భయంతో నాలిక తడి ఆరి పోతోంది.

అటుప్రక్కకు చూశాడు వెంకటేశం. హోటల్లో ఒక బల్ల చుట్టూ నలుగురు కూర్చుని ఏదో మాట్లాడు కుంటున్నారు. వాళ్ల గడ్డాలూ, లుంగీలు చూస్తే, ముస్లిములని అనిపిస్తోంది. రిక్షావాడు బడ్డీకొట్టు వాడితో ఏదో మాట్లాడుతూ బీడీ ముట్టించు కుంటున్నాడు. వెల్తురులో వాడి ఆకారం స్పష్టంగా చూశాడు వెంకటేశం. గళ్లలుంగీ —తురక గడ్డం—స్పష్టంగా మహమ్మదీయుడని తెలుపుతున్నాయి. తను రిక్షా ఎక్కినప్పుడు ఇవేమీ గమనించలేదు పైగా అప్పుడు వెల్తురుకూడా సరిగ్గాలేదు. గమనించి ఉంటే తాను అసలు ఆ రిక్షా ఎక్కి ఉండేవాడు కాదు ఇప్పుడు ఏమనుకుని ఏమి లాభం. ఏం జరిగినా అనుభవించవల్సిందే. తన హ్యాండ్‌బాగ్‌లో డబ్బు కూడా ఎక్కువగానే ఉంది. మతం కోసం కాకపోయినా, మత కలహాలను అడ్డుపెట్టుకుని తన డబ్బు కోసం, చేతినున్న ఖరీదైన వాచికోసం, ఈ రిక్షావాడు తనని చంపినా చంపవచ్చు." వెంకటేశం వెన్నులోంచి భయం పైకి ప్రవహిస్తుంది.

రిక్షావాడూ, బడ్డీకొటు వాడూ ఏదో మాట్లాడుకుంటున్నారు. మధ్య మధ్య ఆ బడ్డీకొట్టు వాడు తనవేపు చూడడం గమనించాడు వెంకటేశం. రిక్షావాడు కూడా తన వంక చూస్తున్నాడు. మధ్య మధ్య. "సందేహంలేదు. వీళ్లిద్దరూ తనపై ఏదో కుట్ర పన్నుతున్నారు; అసలు తను గమనించలేదుకాని, ఈ రిక్షావాడి ప్రవర్తన మొదటినుండీ అనుమానంగానే వుంది. వాడంతట వాడే అడిగాడు "రిక్షా కావాలా?" అని. ఎవ్వరూ రానన్న యాకుత్పురాకి వీడు వచ్చాడు. ఏ దురుద్దేశంలేనిదే ఎందుకు వస్తాడు? బీడీ ముట్టించుకోడం ఇంతసేపా! ఇదంతా నటన. ఈ సాకుతో ఏదో కుట్ర పన్నుతున్నాడు—" ఏమి చేయడానికి పాలుపోవడంలేదు, వెంకటేశానికి. భయంవల్ల ఏర్పడ్డ చలితో వళ్లు వణుకుతోంది. ఆలోచనలతో, ఆందోళనలతోనూ మెదడు వేడెక్కి పోతోంది.

"క్యాం క్యా హై సాబ్" అన్న రిక్షావాని ప్రశ్నతో తిరిగి ఈ లోకంలోకి వచ్చాడు వెంకటేశం. బడ్డీకొట్టు దగ్గరనుంచే అడి

ప్రపంచంలో ఎత్తైన హొటల్



ప్రపంచంలో అతి ఎత్తయిన హోటల్ జార్జియాలోని అట్లాంటాలో ఉంది. బొమ్మలో మధ్య కన్పిస్తున్న దీని పేరు ప్లాజా హోటల్. 70 అంతస్తులు, 1,100గదులు కల ఈ హోటల్‌భవనం వీధి మట్టానికి 220 మీటర ఎత్తు ఉంది. అంతేకాకుండా భూగర్భంలోవున్న అంతస్తులో 500 మోటారు వాహనాలు నిలబెట్టుకోడానికి తగిన వసతి ఉంది.

గాడు, చీకటిలో వాచీలో మెరుస్తున్న ముళ్ళ వంక చూసి "ఏక్ బజే" అన్నాడు అతి కష్టంమీద నోరు పెగిల్చి, వెంకటేశం. సమాధానం చెప్తుంటే గొంతు జీరబోయింది

"సందేహం లేదు. వాడు ఏదో దుష్ట

చీకట్లో వెంటాడిన నీడ

ప్రయత్నంలోనే ఉన్నాడు. నా చేతికి వాచీ వుందో లేదో చూడడంకోసం కాకుంటే వీడికి ట్టైమెంత్తైతే ఎందుకు"– వెంకటే



శానికి నాలుక పిడచకట్టుకుపోతోంది. రిక్షాలోంచి క్రిందకు దూకి పారిపోతే బాగుం డుననిపిస్తోంది. కాని ధైర్యం చాలడంలేదు. పారిపోతే ఇప్పుడే వెంటబడి చంపుతారేమో! 'భగవంతుడా నీదే భారం' – అనుకొంటూ భయంతో గట్టిగా కళ్ళుమూసుకొని దైవ ధ్యానం చేయసాగాడు వెంకటేశం.

దగ్గరలో ఎవరో దగ్గుతున్న శబ్దం వినిపించింది. కళ్ళు తెరచి చూశాడు వెంకటేశం హోటల్లో ఉన్న నలుగురిలో ఒకడు బయటకు వచ్చి రిక్షావాడితో ఏదో మాట్లాడుతున్నాడు, రిక్షా వంక చూస్తూ. రిక్షావాడు ఏదో సమాధానం చెప్తున్నాడు తన వంక వేలితో చూపిస్తూ.

"అనుమానంలేదు. వీళ్ళంతా ఏదోదొంగల ముఠాలా ఉన్నారు ఈ కాకాహోటల్ మతో న్మాదుల కూడలి స్థలమయ్యుంటుంది. చేతులారా తను పులినోట్లో తలదూర్చాడు." తన బుద్ధితక్కువకి తనని తానే కసితీరా తిట్టుకోసాగాడు వెంకటేశం. పెద్దవాళ్ళ సలహాని పెడచెవిని పెట్టినందుకు తనకీ శాస్తి కావలసిందేననుకున్నాడు. తన జీవితానికి ఇంక ఆఖరుక్షణాలు దాపురించాయి కళ్ళుమసగలు క్రమ్ముతున్నాయి. క్రిందభూమి తిరుగుతున్నట్లనిపిస్తోంది. ప్రత్యక్ష నరకం అనుభవించసాగాడు.

భార్యా బిడ్డలు జ్ఞాపకానికొచ్చారు వెంకటేశానికి. కళ్లల్లో నీళ్లు తిరిగాయి. తాను దిక్కులేని చావు చావబోతున్నాడు. చివరికి తన మరణవార్త అయినా తన వాళ్లకి తెలుస్తుందో తెలియదో! తాను ఎవర్తైందీ తెలిపే గుర్తు కూడా తన దగ్గరలేదు. తన శవం చివరకి, రోడ్డు ప్రక్కన దిక్కులేక పడివుంటే అది ఎవరిదైనదీ కూడా తెలియక, మునిసిపల్ వాన్‌లోపడేసి తీసుకొనిపోయి, శవపరీక్ష కోసం ఒళ్లంతా కోసి చివరకి ఏ దహన సంస్కారమూ లేకుండా గోతిలో పాతిపెట్టేగతి తన ముఖాన రాశాడు కాబోలు బ్రహ్మ"– ఇంక ఆలోచించలేకపోయాడు వెంకటేశం– కళ్ళు గట్టిగా మూసుకుని తల పట్టుకున్నాడు.

రిక్షా కుదుపుతో మళ్లీ కళ్ళు తెరిచాడు.

రిక్షావాడు "మాఫ్ కర్నా సాబ్... జరా దేర్ హో గయా" అంటూ రిక్షా తొక్కడం ప్రారంభించాడు.

వెనక్కి తిరిగి చూచాడు వెంకటేశం. చీకట్లో ఎవరూ కనిపించడంలేదు. ఎదురు

సామాన్యుని సణుగుడు

అయ్యా! ఆకాశంలో ప్రయాణం చేసే 'ధరల రధచక్రాలను' భూమార్గం పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. బాగానే వుంది. బియ్యం ధరలు తగ్గాయి– మహదానందంగా వుంది. సరే! కొన్ని టాయిలెట్ సబ్బుల రేట్లు పడ్డాయి– సబ్బు వాడుకున్న రేపర్ తిరిగి యిస్తే– పది పైసలు తక్కువ రేటుకే మా సబ్బులు అమ్ముతాం అంటూ వో కంపెనీవారు ప్రకటించారు....సంతోషం! అయితే కూరగాయల, ఉల్లిపాయల రేట్లు మాత్రం "స్పెన్సర్" రేట్లలాగా వున్నాయి– సరే... ధనుర్మాసంలోనైనా యివి తగ్గుముఖానికి రావా? అన్న ఆశ వుంది... యీలోగా కొత్త కూరగాయల స్థానే పాత పూరగాయలతో ఎలాగో యీ ఆత్మారాముడి గోల చల్లారుస్తాం...బాగానే వుంది కానండీ,మరో ఖరీదైన పదార్థముందండీ ... అయ్యా కోడిగుడ్లు అనుకుంటున్నారా? కాదు కాదు... అవి కొనలేము; తినలేము. వూరికే అలా చూసి చాలా బలమైన ఆహారం కదూ...రేడియోలో తినమంటూంటారు యివేగా అనుకుంటాం. కాని... "పాలు"- ఈ పాలు అనే పదార్థం మాత్రం తెల్లారేసరికి యింటికి రాకపోతే మాత్రం కాఫీగతప్రాణి అయిన సామాన్యుడికి యిక ఆ రోజు అంతా వొంట్లో సత్తువుండదుగా... అంచేత పాలు కూడా తెలుగు సిన్మాలాగే మామూలు మనిషి నిత్యావసర అత్యవసర వస్తువుల్లో ఒకటే... ఔనామరి,

ఆవుపాలా? గేదెపాలా? మేకపాలా? ఏది శ్రేష్ఠం అని అడగకండి. మనకి తెల్లు– మనకి "సీసాపాలే" సమస్తం... ప్రాజెక్టుపాలే యింటిల్లిపాదికి ఆరోగ్యకరం. వీటికి ఉత్పత్తిదారు సౌకర్యార్థం...ఆమధ్య రేటు పెరిగింది.. పాల ఉత్పత్తి దారు అంటే గేదె కాదా? అన్న అనుమానం ఎవరికేనా వస్తే అదిరాకూడదు. ఉత్పత్తిదారు అంటే గేదెలుగల ఆసామీ అన్న మాట! "రైతు" అని కూడా అంటారు కొందరు. అయితే గేదెలు తినే గడ్డి, తవుడు మరియు పౌష్టికాహారం... అదేదో వుంటుందిగా మరి...రేడియోలో చెప్తూంటారు... అది యివన్నీ గాక రైతుకు కావల్సిన ఎరువులు గట్రా రేట్లు కూడా తగ్గుతున్నాయి అంటున్నారు కదా... మరి అలాంటప్పుడు యీ పాల వ్యవహారంలో కూడా ఏమైనా మార్పు రాకూడదా? అని ఓ సందేహం కలుగొచ్చు... సామాన్య జనానికి. కాని ఆ రేటులోను, శీతాకాలమే అయినా ఆ పాలలో వుండు క్రొవ్వురేటులోను మార్పులేదు... కాపోతే ఓ కొత్తతనం వుంది. ప్రాజెక్టువారు వారానికో, పక్షానికో వోసారి పాలసీసాల మూతలు [యివి తగరానివి కాస్టీ కూడాను...!?] అంటే మూతల రంగులు మార్చేస్తున్నట్లు దినపత్రికల్లో ప్రకటనలు వెలువడుతుంటాయి. ప్రకటన అంటే స్టేటుమెంట్లు, అడ్వర్టైజుమెంట్లు కావు... లోపలి పాలు అవే... అందులో క్రొవ్వు శాతం అదే... తతిమ్మా షరాలన్నీ మామూలే. రోజా ప్రొద్దున్నే సీసామూతలు మొదట చూసే యిల్లాండ్ర కళ్లకి కొంత "రిలీఫ్"గా యీ రంగులు మారుస్తున్నారా? ప్రాజెక్టువారు? అన్న అనుమానం సహజమే గాని... కాదు కాదు వారు కల్తీ నిరోధం కోసం యీ రంగులు మార్చుతున్నారూ అని కొందరు పరిశీలకుల అంచనా! భేష్! అయితే మంచిదే గాని... వెనకటికి వో బామ్మగారు కొబ్బరికాయల్ని దొంగలు కోసుకుపోకుండా ఆచెట్టుకి తన కొత్త సైను పంచని మడిబట్టచేసి కట్టిందిటా... అట్లాగా... అన్నట్లు మనం పాలరేటు సంగతి కదూ అనుకుంటున్నాం. అది యింకా నూటఏనభై పైసలేనండి ... మార్పేమీలేదు... [సిరాజీ]

గాలిని ఎదుర్కోలేక సైకిల్ చైను టక్కు టక్కు మంటోంది. నెమ్మదిగా నిండు చూలాలిగా నడుస్తోంది రిక్షా. వెనకాల అడుగుల చప్పుడు అస్పష్టంగా వినవస్తోంది. "నిస్సందేహంగా హోటల్లోనున్న ఆ నలుగురే వస్తుండి ఉంటారు. ఈ రిక్షావాడు కూడా కావాలనే నెమ్మదిగా రిక్షాలాగుతున్నట్లున్నాడు. నన్ను చంపడానికి వాళ్ళకి అనువైన ప్రదేశం దొరకలేదు కాబోలు! ఇంకా ఎంతసేపు ఈ చిత్రవధ...ఒక్కసారి చంపేస్తే పోలా?" ప్రాణం వదిలివేయడానికి సన్నద్ధమవుతున్నాడు వెంకటేశం. రామనామ స్మరణ ప్రారంభించాడు.

తన జీవితాన్ని భీమాచేయని విషయం జ్ఞాపకానికి వచ్చింది వెంకటేశానికి. భార్యాబిడ్డలు కళ్ళముందు మెదిలారు. "వాళ్ళ గతి ఏమిటి? చిప్పచేత పుచ్చుకొని వీధెక్కవలసిందేనా?" దుఃఖం పెల్లుబికి వస్తోంది. బయట పడలేని దుఃఖం గుండెని బరువెక్కిస్తోంది.

యాకూత్పురా మెయిన్ రోడ్ వచ్చింది. అల్లరిమూకలు చాలా బల్బులు పగలకొట్టడం వల్ల, అక్కడక్కడ దూరదూరంగా వెలుగుతున్నాయి దీపాలు. రోడ్డుమీద వెలుతురు మసక మసకగా ఉంది. ఎప్పుడూ జనం తిరుగుతూ ఉండే ఆ రోడ్డు ఖాళీగా ఉంది.

మెయిన్‌రోడ్ కంటపడగానే ప్రాణంలేచి వచ్చినట్లయింది వెంకటేశానికి ఆశాకిరణం కొంచెం కొంచెం వెలికి రాసాగింది. వెను వెంటనే ఆలోచన ఒకటి వచ్చింది– "ఇప్పుడు తాను తిన్నగా ఇంటికి వెళ్ళిపోతే, ఈ రిక్షావాడు ఇల్లు గుర్తుపెట్టుకొని, తనముఠాతో, ఈ రోజుకాని, మరోరోజుకానివచ్చి మీదపడితే! ఈ రాత్రి నా ప్రాణం తీయడానికి వీళ్ళకి వీలు చిక్కలేదు. అవకాశం చూసుకుని వాడు ఎప్పుడు ఏమి చేస్తాడో! కనుక వీడికి నా ఇంటి ఆచూకీ తెలియనీయకూడదు." వెంకటేశం మెదడు పాదరసంలా పనిచేస్తోంది.

రిక్షా జాఫర్ జంగ్ చౌరస్తా సమీపించింది. వెంకటేశం ఇల్లు దగ్గరకు వచ్చేస్తోంది. తాను ఇక్కడే దిగిపోయి, రిక్షావాడిని పంపించేసి ఇంటికి వెళ్లిపోతే ఏ భయమూ ఉండదు." తన ఆలోచనకి తనని తానే మనస్సులో అభినందించుకున్నాడు వెంకటేశం.

"రిక్షా ఇక్కడే ఆపేయి" అని అరిచాడు వెంకటేశం ఉరకలు వేస్తున్న ఉత్సాహంతో. చౌరస్తాలో మెర్క్యురీ దీపం ప్రకాశవంతంగా ఉంది.

రిక్షా ఆగింది. ఒక్క ఉదుటున క్రిందకు దూకాడు వెంకటేశం. జేబులోంచి డబ్బు తీశాడు. రెండు రూపాయల నోటు వచ్చింది. అది రిక్షావాడి చేతిలో పెట్టి హడావుడిగా వెనుదిరిగాడు.

చీకట్లో వెంటాడిన నీడ

"చిల్లర నై సాబ్" అన్నాడు రిక్షావాడు.

"నా దగ్గరాలేదు. పర్వాలేదు ఉంచుకో" అంటూ పరుగెత్తుతున్నట్లు నడవడం మొదలు పెట్టాడు వెంకటేశం, ఎదుటి సందులోకి.

"సాబ్...సాబ్" అంటూ రిక్షా తొక్కు కుంటూ వెనకాలే వచ్చాడు రిక్షావాడు

వెంకటేశం గుండె ఝల్లుమంది. "సందేహంలేదు. అనుకోకుండా నేను ఇక్కడే దిగిపోవడంతో, కొయ్యబారిపోయాడు వెధవ; నన్ను చంపాలన్న విషయం జ్ఞాపకానికి వచ్చి ఉంటుంది. వెంటపడ్డాడు వెధవ" ఆలోచనలు వెంకటేశం మనస్సుని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

"సాబ్ మీ ఇల్లు గుర్తు చెప్పండి. పొద్దున్నే వచ్చి చిల్లర యిస్తాను" అంటున్న రిక్షావాడి మాటలతో తిరిగి ఈ లోకంలోకి వచ్చాడు వెంకటేశం.

"వద్దులే. నేను ప్రొద్దున్నే మళ్ళీ ఊరెళ్ళిపోతున్నాను. ఆ రూపాయి నువ్వే ఉంచుకో. చీకట్లో కష్టపడ్డావు" అంటూ వడివడిగా ముందుకుసాగాడు వెంకటేశం.

"షుక్రియా సాబ్" అంటూ వెనక్కి తిరిగాడు రిక్షావాడు.

"వెధవ...వీడి ఎత్తులు నా దగ్గరా... చిల్లర పొద్దున్న తెచ్చి ఇస్తాడుట! ఎంత నిజాయితీ! ఇల్లు గుర్తు తెలుసుకొని మళ్ళీ వచ్చి నా కొంప ముంచడానికేగా వీడి నాటకం! ఆ మాత్రం తెలుసుకోలేననుకున్నాడేమో ! అమ్మో...నా దగ్గరా. చక్కగా అబద్ధం ఆడి బోకరా కొట్టించాను వెధవని..." తన తెలివి తేటలకి తానే మురిసిపోయి, సంతోషంతో సాగిపోసాగాడు వెంకటేశం. సందు కారు చీకటిగానున్నా భయమే వేయడంలేదు అతనికి ఆ క్షణంలో.

"సాబ్" అంటూ వెనకాలనుంచి మళ్ళీ కేక వినిపించింది. వెంకటేశం గుండెల్లో పిడుగుపడింది."బతికిబయట పడ్డాననుకుంటే మళ్ళీ ఇదేమికర్మరా భగవంతుడా ... స్వామీ ఏడుకొండలవాడా...నీ దర్శనానికి అతిత్వరలో వస్తాను. నన్ను కాపాడు" అనుకుంటూ నలువైపులా చూశాడు. అర ఫర్లాంగు దూరంలో దీపం కనిపిస్తోంది రిక్షావాడికేక వినిపించుకో నట్లుగా పరుగు లంకించుకున్నాడు. కాని భయంతో కాళ్ళు వణికిపోతుండడంతో అడుగులు తడబడుతున్నాయి. పరుగు సాగడంలేదు.

"సాబ్" అంటూ మళ్లీ కేకవినిపించింది.

"అయిపోయింది నాపని. నేను వీడిని వదలించుకున్నా వీడు నన్ను వదిలేటట్టు లేదు. బహుశా వీడి మురాకూడా వీడినివచ్చి కలిసివుంటుంది. ఈ సందు చీకటిగా చాలా అనువుగా ఉంది. అందుకే.నన్ను సఫా చేయడానికి తన మురాతో వస్తున్నాడు. చివరకి వీడి చేతిలో నాకు దిక్కులేని చావు రాసిపెట్టినట్లుంది"– వెంకటేశం గుండె దడదడలాడిపోయింది.

ఎల్లాగైతే వెంకటేశం దీపస్థంభం సమీపంలోకి వచ్చేశాడు. రిక్షా బాగా దగ్గరికి వచ్చేస్తోంది. "ఇంక తనుఎల్లానూ తప్పించుకోలేడు. రోడ్డుమీద ఎవరూ లేకపోయినా,ఈ దీపం వెలుగులో నిలబడితే బహుశా వాడికి నన్ను ఏమీచేసే ధైర్యం ఉండకపోవచ్చు. ఏమైనా ఇంక తప్పించుకునే అవకాశం లేదు. ఇంక వాడినిఎదిరించి పోట్లాడి వాడిఅంతమో తన అంతమో తేల్చుకోవల్సిందే." అని నిర్ణయించుకున్నాడు వెంకటేశం. చావు తప్పదని తెలిసిన అతనికి ధైర్యం వెల్లువవలె రాసాగింది. తనంతట తనే రిక్షావాడి మీదికి పులిపిల్లలా దూకడానికి సిద్ధంగా ఉన్నాడు.

రిక్షా బాగా దగ్గరకి వచ్చేసింది. వెంకటేశం దీపం క్రింద నిలబడ్డాడు. రిక్షావాడు ఒక చేతిలో తన హ్యాండుబాగ్ ఎత్తిపట్టుకుని "సాబ్ ... సంచీ మరిచిపోయారు" అంటూ దగ్గరకి వచ్చి రిక్షా ఆపాడు.

ఆ బ్యాగ్‌ని చూడబట్టికాని, లేకుంటే రిక్షావాడి మీదికి ఉరికిఉండేవాడే వెంకటేశం.

రిక్షావాడు హేండ్‌బ్యాగ్‌ని వెంకటేశం చేతికిచ్చాడు అప్రయత్నంగా దానిని అందుకుని నిశ్చేష్టుడైపోయాడు అతడు.

"వస్తాను సాబ్" అంటూ తిరిగి రివ్వున రిక్షా తిప్పి తొక్కుకుంటూ వెళ్లిపోబోయాడు. రిక్షావాడు.

ఆ మాటతో తిరిగి ఈ లోకంలోకి వచ్చాడు వెంకటేశం అతనిలో సంతోషం ఉరకలు వేస్తోంది తాను రిక్షావాడిని అనుమానించినందుకు హృదయం సిగ్గుతో కృంగిపోతుంటే అతను చూపించిన నిజాయితీ మనస్సుని చెళ్ళున కొడ్తోంది వివిధ భావాలు ఒకదాన్ని ఒకటి తరుముకొని వస్తున్నాయి.

"ఇదుగో ... ఇల్లారా" అంటూ గట్టిగా పిలిచాడు వెంకటేశం. రిక్షావాడు తిరిగి దగ్గరకు వచ్చాడు.


"నీపేరేమిటి?" ప్రశ్నించాడు వెంకటేశం

'అఫ్జల్‌ఖాన్" అన్నాడు రిక్షావాడు.

"నీ నిజాయితీకి నాకు చాలా సంతోషంగా ఉంది. ఇదుగో ఈ బక్షీష్ తీసుకో" జేబులోంచి డబ్బుతీసి ఇవ్వబోయాడు వెంకటేశం.

"వద్దుసాబ్...అల్లా దయసూడాలి. నీకే నేను రూపాయి ఇయ్యాలి" అంటూ పిలుస్తున్నా వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు, రిక్షావాడు వడివడిగా రిక్షా త్రొక్కుకుంటూ.

వెంకటేశం కళ్ళలో ఆనందభాష్పాలు నిండాయి. తాను సృష్టించుకున్న నరకంలో తాను బందీకావడం తలపులోకి వచ్చింది. తనని చూసి తనకే నవ్వు వచ్చింది. తనపై జాలివేసింది – అసహ్యం వేసింది. ఆ రిక్షా కనుమరుగయ్యేదాకా చూస్తూ ఇంటి దారి పట్టాడు.




రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు
B
R
I
T
A
N
N
I
A
BISCUITS
BRITANNIA
Glaxo
BISCUITS
పెరిగే పాపాయిలకు
రుచివంతమైన తోడు
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే. పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో. బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే మీ పిల్లలకు ఎంతో మంచివి.
బ్రిటానియా
బిస్కట్లు అత్యుత్తమమైనవి
లింటాస్-BBC.GLX-6-140 TL

డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

పి. ఎమ్. — మండూరు

నా కళ్లల్లో ఎప్పుడూ నీళ్ళు తిరుగుతూ ఉంటాయి. 10 నిముషాలు చదివితే కళ్ళల్లో నీళ్ళు ఎక్కువవుతాయి. కళ్ళు మంటగాను, గుడ్లు నొప్పిగాని ఏమీ లేవు. దీనికి ఏ మందులు తీసుకోవలెను.

కంటి రెప్పలలో చిన్న రంధ్రం ఒకటి ముక్కుకు దగ్గరగా అంచులమీద ఉంటుంది. ఈ రంధ్రం ద్వారా కన్నీరు — మామూలుగా ఉత్పత్తి అయ్యేది కూడా, ముక్కు వెళ్ళే నాళాని చేరి, చివరి — ముక్కుకి చేరటం జరుగుతుంది. ఈ మార్గంలో అవరోధం ఏర్పడితే ఉత్పత్తి అయిన కన్నీరు బహిర్గతమవటం సహజం. దీనికి చిన్న శస్త్ర చికిత్స (అవరోధం తొలగించ డానికి) అవసరం.

టి. ఎస్. — గుంటూరు.

నాకు ముందరి దంతములు పొడవుగా ఉండి, వెడల్పుగా ఉంటాయి. ఆ వెడల్పు మొదట్లో కంటే చివరలకు కొంచము ఎక్కువ వెడల్పు ఉంటుంది. చివరల ఒకదాని మీద ఇంకోటి ఉన్నట్లు ఉంటుంది. ఆ దంతములు పొట్టి చేసి, వెడల్పు తగ్గించాలంటే ఏమయినా వీలవుతుందా?

దంత వైద్యులను కలుసుకుంటే వారు, నవీన మార్గాల ద్వారా మీకు కావలసిన విధంగా వాటిని రూపుమార్పులవా లేక తీసివేసి వేరే కృత్రిమ దంతాలను అమర్చటమో చేస్తారు. ఇలా చేయు టం ప్రమాదం లేనిది కాబట్టి భయపడకుండా ఈ పద్ధతిని అవలంభించండి.

టి. వి. పి. — కొత్తపేట.

మా మామయ్యకు రెండు నెలల క్రితం కొండ నాలుక పెరిగిందని ఆపరేషన్ చేశారు. ఒక నెల మళ్లో మరలా పెరిగింది. మరలా కట్ చేశారు. కాని ఇప్పుడు గొంతు మంట, నొప్పి అంటు న్నారు. నొప్పి ఒక చోట తగ్గితే ఇంకో చోట వస్తోంది.

కొండ నాలుక పెరగటం, దానిని ఆపరేషన్ చేసిన తర్వాత మరలా రావటం దానిని తిరిగి వారు తీసివేయటం— ఏదో వింతగా అనుపిస్తున్నది. ఆ ఆపరేషన్ చేసింది డాక్టరేనా అని అనుమానంగా కూడా ఉన్నది. గొంతునొప్పికి ఒక్క కొండ నాలుక వాపు లేక పొడుగు మాత్రమే కాదు! ఇతర కారణాలెన్నో ఉన్నాయి! ఇ. ఎస్. టి. వైద్యులు మాత్రమే దీనిని పరీక్షించి రోగ నిర్ణయం చెయ్యగలరు!

వి. జి. సి — హైదరాబాద్

నాకు 23 సం లు. నాకు 6 నెలల క్రితం టైఫాయిడ్ వచ్చినది. అప్పటి నుండి నరముల బలహీనత వచ్చినది. మనిషిని సన్నబడ్డాను. చాలా ఇంగ్లీషు మందులు, ఆయుర్వేదం మందులు వాడాను. కాని ఇంతవరకు గుణం కన్పించలేదు. ఎక్కువ వ్రాసినచో చేతులు వణుకుతాయి.

టైఫాయిడ్ జ్వరం (సన్నిపాత జ్వరం) వచ్చిన తర్వాత కొన్ని కారణాల వల్ల— ముఖ్యంగా ఆహారం సరిగా తీసుకో పోవటం వల్ల— ఎక్కువగా మోతాదుకి మించి మందులు (క్లోరోమైసిన్) వాడటం మొదలయినవి అతి ముఖ్యమయినవి.

దీనికి రోగం వచ్చిన సందర్భంలోనే ఈ మందులతో బాటుగా కొన్ని ముఖ్య విటమినులు, అత్యవసర ఆహారపదార్థాలు మొదలయినవి తీసుకోవటమే మంచి ఉపాయం.

మీరు విటమిన్ బి1, బి2, బి12 ఇంజక్షనులు వారానికి 3 వంతున వేయించుకుని, కాప్సూనిక్ మాత్రలు రోజుకి ఒకటి తీసుకోవటం మంచిది.

ఎమ్. ఎస్. ఆర్. — ఆచంట.

నాకు ప్రతి పూట భోజనము చేసేటప్పుడు ముక్కునుండి నీరు కారుతుంది. మొదట్లో కారం తింటే అలా వస్తోందనుకున్నాను. కాని మజ్జిగన్నము తింటే కూడా అలాగే ఉన్నది.

భోజన కాలంలోను, భోజనానంతరము, ఇలా ఏర్పడటం సహజం. వేడి వేడిగా, తొందరగా, ఆదుర్దాగా భోజనం చేస్తే రాగల మార్పులలో ఇది ఒకటి మాత్రమే! దీనిని "గస్టేటరి స్వెటింగ్" అంటారు. రుచి వలన ఏర్పడే ఎక్కువ నీటి ఉత్పత్తి అని అర్థం. ఈ నీటి ఉత్పత్తి ముక్కులో జరిగితే దానినే ముక్కు చీదటం అని అంటారు. ఈ ముక్కులో నీరు కారటానికి, ఆహారపదార్థాలకి సంబంధం లేదు. ప్రత్యేకంగా దీనికి వైద్యం లేదు.

యస్. ఆర్. — చిలకలూరిపేట.

నా వయస్సు 23 సం. లు. ఆటలమ్మ పోసినది. ముఖము నిండా నల్లని మచ్చలు పడినవి. అవి తగ్గుటకు ఏదైనా మందు ఉన్నదా?

"ఆటలమ్మ" వల్ల ఏర్పడిన "మచ్చలు" కాలక్రమేణా వాటంతటవే సమసిపోతాయని మన సాంప్రదాయాన్ని క్రమంతప్పకుండా పాటించే వారు కూడా అంగీకరించే విషయమే కదా!

కాని, ఈ రోగం ఉధృతంగా ఉన్న సమయంలో చీము పొక్కులను గిల్లటం వగైరా చేయటం వల్ల, గుంటలేర్పడవచ్చును. ఈ సందర్భంలో పూర్తిగా నయమవటానికి అవకాశం వైద్య రీత్యా కష్టం. కాని, ప్రస్తుతం కొన్ని "అందానికి చిట్కాలు" లేక అందం కలుగజేయటానికి ఏర్పడిన "బ్యూటీక్లినిక్"లలో ప్రయత్నించండి.

ఆర్. ఆర్. — పొదిలి

రక్తపోటును గురించి ఒకవ్యాసం మీరు వ్రాసిన పాఠకులకు చాలా ఉపయోగముగాపుండును. రక్తపోటుకు మొదటిలక్షణం తెలుప ప్రార్థన.

మీరు కోరినట్లుగానే త్వరలో ఆంధ్రపత్రిక దినసంచికలో—గత మూడేండ్లుగా నేను వ్రాస్తున్న "డాక్టర్—కబుర్లు" శీర్షికలో తెలియజేస్తాను. ఈ శీర్షిక ప్రతిసోమవారం వెలువడే దినసంచికలో ఉంటుంది.

రక్తపుపోటుకి మొదటి లక్షణం తల తిరగటం, ఆయాసం అని చెప్పవచ్చును. ●

ఏసు పుట్టిన రోజు

గనిసెట్టి

ఆగ్రహ రహితుడు
అనురాగ మయుడు
ఆజన్మ బ్రహ్మచర్య వ్రతుడు
అమల చరిత్రుడు

దీన జనోద్ధరణకై
దేవుడే భూమిపై
ప్రేమతో పుట్టించిన
పెన్నిధే ప్రభువైన క్రీస్తు

ముప్పది మూడవ యేట
ముళ్ళ కిరీటము దాల్చి
ముష్కరుల దుష్కార్యములకు
మృతి నొందె శిలువపై

మూడు దినములు సమాధి నుండి
మృత్యుంజయుడై లేచె
దివికి భువికి శాంతి సేతు నిర్మాత
దివ్య లోకాన వెలుగొందు దేవసూతి.
గాంధి మహాత్ముడాచరించిన
సూత్రాలకే కర్త యేసుక్రీస్తు
వెలగాల జగమంత
వెలలేని ప్రేమయని
కలగన్న ఘనుడు— మన
శిలువ ధారి క్రీస్తు
యేసు పుట్టిన రోజు
యెల్ల జగతికి వెలుగు
సంస్మరించిన ప్రభుని
సకల పాపము ల్తొలగు

మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం మీ పైర్లకు అవసరం విజయ్



పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాలుబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేసే...పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాలుబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని ఋజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరిపంట

వేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ.	ఎకరాకు రాబడి రూ.
50 కిలోల నత్రజని	20	1080	1500
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	2175
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1305	2400

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లైయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి.

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.

విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.

విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి

VIJAY
MADRAS FERTILIZERS

విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే
యీక్రింది చిరునామాకు వ్రాయండి.
తగిన సలహాలను, కరపత్రాలను
ఉచితంగా మీకు అందజేస్తారు.

ఏరియా మేనేజర్,
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028



MFL-1074

26-12-1975 శుక్రవారం మొదలు
1-1-1976 గురువారం వరకు

వారఫలం

మహేష్

మేషం :— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఆందోళనకు గురికాగలరు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మిథునం:— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కర్కాటకం:— స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. వారం మధ్యలో సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు —దైవ కార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సింహం :— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కన్య :— మీ శ్రమకు తగినఫలితం లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. రావలసిన డబ్బుసమయానికి అందుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.


వృశ్చికం — ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు:— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.


మకరం :— ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. స్త్రీలకు — దైవకార్యాలు నెరవేరతాయి. విలాస వస్తువులు కొంటారు.

కుంభం:— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

మీనం :— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు.



కళ్లజోడు లేకుండ మీరు కంటి చూపు పొందగలరు!



మీకు ఇంతకన్న ఎక్కువ ఆనందాన్నిచ్చేవార్త మరొకటి ఉంటుందా!

'కాంటాక్ట్ లెన్స్'లను వాడండి

ఈ 'కాంటాక్ట్ లెన్స్'లు హ్రస్వదృష్టి, దూరదృష్టి మరియు అఫాకిక్ (కాటరాక్టు ఆపరేషను పిమ్మట), కెరాటోకోనస్, అనిసోమెట్రోపియా, అనిసికోనియా, పాలియోపియా మొదలైన దృష్టిదోషములు కలవారికి ఉత్తమమైనవి

'కాంటాక్ట్ లెన్స్' లను మీ కంటి పాపలకు మీకుమీరే అతిసులభంగా పెట్టుకొనవచ్చును .. తీసివేసికొనవచ్చును - కొద్దిదినముల అభ్యాసంతో, మీ కళ్లకు పెట్టుకొన్న ఈచిన్న 'కాంటాక్ట్ లెన్స్' లు ఇతరులకు అగుపించవు. కనుక మీ సుందర ముఖంలో ఎట్టిమార్పును వుండదు.

మీ కంటి వైద్యుని సంప్రదించండి

ఇతర వివరములకు: ఆసియా కాంటాక్ట్ లెన్స్ లేబొరెటరీ
4/1, ఆండర్సన్ రోడ్.
మద్రాసు-600 006
ఫోన్: 87865



హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన

HLLS 8698 A

★ సినిమా విశేషాలు ★

దేవులపల్లి "బాలే"

"భలేపేరం" చిత్రాన్ని నిర్మించిన ముప్పలనేని శేషగిరిరావు శ్రీ శ్రీనివాసా ఏజెన్సీస్ అనే బ్యానర్‌పై నవంబర్ 20వ తేదీ ఏ వి యం స్టుడియోలో "ప్రేమాయణం" అనే సాంఘిక చిత్రాన్ని ప్రారంభించారు ఆనాటి ముహూర్తానికి ఎవయుగ ఫిలిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె శ్రీనివాస రావుగారు విచ్చేసి, కెమెరా స్విచ్ ఆన్ చేశారు



"ప్రేమాయణం"లో హేమాచౌదరి

మైసూర్ ఫర్టిలైజర్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వి మోహనరావుగారు క్లాప్ కొట్టారు

ఇలా వుండగానే "స్టార్ట్" అన్నారు దర్శకుడు పెండ్యాల నాగాంజనేయులు "అయ్యో! రామచంద్రా! ఎల్లా చెప్పేది! నే నెల్లా చెప్పేది" అంటూ హేమాచౌదరి, చంద్రమోహన్ వైపు వెళ్లింది ఇంతలో మరోవైపు నుంచి నృత్య దర్శకుడు హీరాలాల్‌గారు వచ్చి, 'అమ్మాయ్! ఇలా వుండాలి మూవ్‌మెంట్' అంటూ డాన్స్ డ్రిల్ ఇవ్వసాగారు హేమాచౌదరికి కెమెరా రెడీ సార్ అంటూ కెమెరామెన్ వి వి ఆర్ చౌదరి చెప్పడంతో "స్టార్ట్" అన్నారు దర్శకుడు పెండ్యాల నాగాంజనేయులు హీరాలాల్‌గారు చెప్పిన స్టెప్స్‌ను చక్కగా ఫాలో అయి, పర్ఫెక్ట్‌గా చేసింది హేమాచౌదరి "కట్", "ఓ కె" అనడంతో షాటు ముగిసింది

"మా చిత్రం కోసం దేవులపల్లిగారిచేత ఓ గమ్మత్తయిన బాలే వ్రాయిస్తున్నాను, ఎనిమిది నిమిషాల ఈ బాలే కోసం లక్ష రూపాయలు ఖర్చు పెట్టాలనుకుంటున్నాను ఈ బాలేలో రాజబాబు, చంద్రమోహన్, నారాయణరావు (కొత్త నటుడు), హేమాచౌదరి పాల్గొంటారు" అన్నారు నిర్మాత ముప్పలనేని

ప్రోలాప్రగడ సత్యనారాయణమూర్తి వ్రాసిన పై కథ ఎన్నో మలుపులు తిరిగి, ఎంతో హుషారుగా సాగిపోతుంది కె వి యస్ ఆచార్య (కొత్త రచయిత) వ్రాసిన "అయ్యో! రామచంద్రా!" అనే పాటకు కె. వి మహదేవన్ కూర్చిన బాణీ ప్రేక్షకుల్ని ఇట్టే ఆకట్టుకుంటుంది రావు గోపాలరావుకు ఈ చిత్రంలో మరో వెరైటీ భూమిక దొరికింది కళాధర్ కళను, భక్తవత్సలం కూర్పును, హరిశ్చంద్రరావు నిర్మాణ నిర్వహణను సమకూరుస్తున్న ఈ చిత్రంలో అల్లు రామలింగయ్య, రోజారమణి, గిరిజారాణి, పుష్పకుమారి ప్రధాన పాత్రధారులు అనిల్ ప్రభాస్ ద్వారా విడుదల

ఫ్యూచర్ హోప్ జయప్రద

కొత్త నటి జయప్రద రాబోయే రోజుల్లో కథానాయికగా రాజ్యమేలే యోగ్యతను బడసియున్న నిజాన్ని, ఆమె ప్రస్తుతం నటిస్తున్న వైవిధ్యం వున్న పాత్రలే చెపుతున్నాయి

హేరంబ చిత్ర మందిర్ వారి "మాంగల్యానికి మరో ముడి" చిత్రం జయప్రద నట జీవితంలో నూతనాధ్యాయాన్ని సృష్టించగలదు విశ్వనాథ్‌గారి శిక్షణలో జయప్రద వుత్తమ నటిగా రాణించగలదు

బాలచందర్‌గారి చిత్రంలో జయప్రద నటన 'ఏ' వన్‌గా వున్న నిజాన్ని ప్రేక్షకులు అంగీకరించగలరు

స్వర్గీయ చక్రపాణిగారు 'జయప్రద'ను ఫ్యూచర్ హోప్‌గా ప్రశంసించిన వాక్యాలను ఆరేడు వారాల క్రితం పాఠకులకు తెలిపివున్నాను

బాపుగారి సారథ్యంలో 'జవరాలు పుత్రి'గా జయప్రద జయాన్ని చవిచూడగలదు

అందం, చందం, నట వాట్యానుభవం వున్న జయప్రదకు భవిష్యత్తు బలేగా వుండగలదు

జయప్రదను హిందీ నిర్మాతలు బొంబాయి మార్కెట్టుకు తీసికెళ్లే సంఘటన జరిగితే, తెలుగు వాళ్లకు ఒక మంచి నటి మిస్ అయినట్టే అవుతుంది

సయిరా, వహీదాల ముఖ పోలికలు జయప్రదకు వుండడంవల్ల, హిందీ రంగానికి వెళ్లేది తథ్యమని పిస్తుంది

జయచిత్రకు ఆరవ చిత్రం

జయచిత్రను "అయిదు చిత్రాల నాయిక" అని గత వారం వ్రాశాను ఈ వారం వార్తలు రాసే సమయానికి, ఆమె మరొక చిత్రాన్ని అంగీకరించిన నిజాన్ని తెలియచేసింది

సురేష్ అధినేత రామానాయుడుగారి హస్తవాసి ఎంత మంచిదయ్యింటె "సోగ్గాడు" చిత్రం విడుదల అవకుండానే, జయచిత్రకు ఆరు చిత్రాల్లో నాయిక వేషం లభించగలదు

ఫిల్మాలయ కంబైన్స్ నిర్మిస్తున్న తొలి చిత్రంలో జయచిత్ర, రామకృష్ణకు జవరాలుగా నటిస్తున్నది 'తెలుగు ఫిలిమ్' సంపాదకుడు రామచంద్రన్ తలపెట్టిన యీ చిత్రానికి "లక్ష్మణరేఖ" ఫేమ్ గోపాలకృష్ణ దర్శకుడు

ఈ చిత్రంలోని మరొ ముఖ్యమైన పాత్రను ప్రభ పోషిస్తున్నది జనవరి 15 నుంచి ఏకధాటిగా షూటింగు జరిపే పథకాన్ని నిర్మాత తయారు చేశారు



"దేవుడున్నాడు జాగ్రత్త"లో సుచిత్ర



''ఆడవాళ్లు — అపనిందలు''లో జయమాలిని

శిలా ప్రదేశానికి సుందరాకృతి

''నటసామ్రాట్'' నాగేశ్వరరావుగారు జూబ్లీ హిల్స్‌లో నిర్మిస్తున్న ''అన్నపూర్ణా స్టుడియోస్''ను స్థాపించారు

శిలా ప్రదేశానికి సుందరాకృతి యిస్తున్న అక్కినేని కృషిని, ఓర్పును అభినందించితీరాలి

160×80

జనవరి 15 నాటికి పెద్ద ఫ్లోర్ తయారు అవుతుందని, ఫిబ్రవరికి మరో ఫ్లోర్ పూర్తి అవుతుందని అక్కినేని చెప్పిన విజాన్ని కళ్లారా చూశాను

1977 జనవరికల్లా, ఎనిమిది ఫ్లోర్లు తయారయ్యేవిధంగా, అక్కినేని పథకం వేశారు

తెలుగు చిత్రరంగానికి అక్కినేని స్టుడియో ''డిస్నీలాండ్'' కాగలదు

విఖ్యాత దర్శక — నిర్మాత ఎల్ వి ప్రసాద్ గారితో నాగేశ్వరరావుగారు తలపెట్టిన ''లాబ్ — థియేటర్'' నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుంది

ప్రేక్షకులకు అక్కినేని కృతజ్ఞత

రోజూ వందలాది ప్రేక్షకులు రాస్తున్న అభిమాన ఉత్తరాలకు అక్కినేని తన కృతజ్ఞతలను పత్రికాముఖంగా తెలుపుతున్నారు

''ప్రేక్షకులే ప్రత్యక్ష దైవాలు'' అనేది అభిప్రాయాన్ని లక్షలాది ప్రేక్షకులకు తెలుపుతున్నారు

మూడు దశాబ్దాల నుంచి, తనపై అభిమాన వర్షాన్ని కురిపిస్తున్న ఆంధ్రుల మంచితనానికి జోహారు అర్పిస్తున్నారు

ప్రజలు యిష్టపడే పాత్రలను పోషిస్తూ, మరో పదేండ్లు కళారంగానికి సేవ చెయ్యడానికి అక్కినేని సుముఖంగా వున్న నిజాన్ని ప్రేక్షకులకు తెలుపుతున్నారు

సంవత్సరానికి అయిదు చిత్రాలు తనవి ఉండ గలవని ప్రజలకు తెలుపుతున్నారు

వాణిశ్రీ నటిస్తున్న చిత్రాలు

అగ్రనటిగా విరాజిల్లుతున్న వాణిశ్రీ నటిస్తున్న చిత్రాల్లో వైవిధ్యం వున్న నిజాన్ని ప్రేక్షకులు వీక్షించగలరు

వైజయంతీ మూవీస్‌వారి 'ఎదురులేని మనిషి'కి, భాస్కర చిత్రవారి 'ఆరాధన'కు, గోపీకృష్ణా మూవీస్‌వారి ''భక్త కన్నప్ప'' చిత్రానికి, సుందరం మూవీస్‌వారి ''దొరలు—దొంగలు'' చిత్రానికి కథా కథనంలో ఎంత మార్పు వున్నదో, వాణిశ్రీ పాత్రల్లో కూడా అంత వ్యత్యాసం కనిపిస్తుంది

వైవిధ్యం వున్న వేషం వున్నప్పుడే, నిర్మాతలు వాణిశ్రీని కోరి పెట్టుకుంటారు

బరువయిన పాత్రలకు, గ్లామర్ పాత్రలకు, హాస్యరసం నిండిన పాత్రలకు, సింపతీ పాత్రలకు అగ్రనటికి సాటి లేరు మరొకరు అన్న ప్రజావాక్యాన్ని పరిశ్రమ కాదనగలదా ?

నవలా నాయకుడు కావ్యనాయిక

నవలా నాయకుడు అక్కినేని, కావ్యనాయిక వాణిశ్రీ కలిసి నటిస్తున్న ''సెక్రటరి''ని ప్రెస్టేజ్ చిత్రంగా నిర్మించే అర్జున్ మహేష్ అధినేతకు గలదని ప్రేక్షకులకు తెలుసు గాబట్టే, ఆ చిత్రం గూర్చి ఆసక్తిని, అనురక్తిని ప్రదర్శిస్తూ వేలాది అభిమానులు రామానాయుడుగారికి ఉత్తరాలు రాస్తున్నారు

''ప్రేమనగర్'' చిత్రాన్ని తలదన్నే చిత్రంగా ''సెక్రటరి'' వుండాలన్న అభిప్రాయం రామానాయుడుగారికి ఎంత వుందో, ఆత్రేయ, మహాదేవన్, కె ఎస్ ప్రకాశరావుగార్లకు కూడా అదే వుద్దేశం వుండడంలో ఆశ్చర్యం లేదు

ప్రధాన పాత్రలను పోషించే నాగేశ్వరరావు, వాణిశ్రీ, చంద్రమోహన్, జయసుధ, రాజబాబు, సత్యనారాయణ, కాంచన, కృష్ణకుమారి, అల్లు రామలింగయ్య రచయిత్రి సృష్టించిన రీతిలో రాణించ గల సమర్థులే

శారద స్థానం

ఆంధ్ర ప్రేక్షకలోకంలో శారదకు ప్రత్యేక స్థానం వున్న నిజాన్ని ఎవ్వరూ కాదనలేరు ముఖ్యంగా ఫామిలీ ఆడియన్స్‌కు శారద నటన మీద మోజు ఎక్కువ కొన్ని పాత్రలకు శారద మాత్రమే సరిపోతుంది అనేది ప్రజాభిప్రాయాన్ని మన దర్శక, నిర్మాతలు గౌరవిస్తూనే వున్నారు

''మనుషులు మారాలి, రాధమ్మ పెళ్లి, శారద, బలిపీఠం, ఊర్వశి'' చిత్రాలలో శారద ధరించిన పాత్రలను ప్రేక్షకులు మరువగలరా ?

ఈమధ్య శారదను ఆమె యింట కలిసినప్పుడు, పదిమంది కేరళ నిర్మాతలు వున్న నిజాన్ని చూశాను

''శారద''ను దేవతగా కేరళ ప్రేక్షకులు పూజిస్తున్నారు ఆమె నటించిన చిత్రాలకు బ్రహ్మరథం పడుతున్నారు

ఆరు చిత్రాల నాయిక

ప్రస్తుతం మన శారద ఆరు కేరళ చిత్రాలలో కథానాయికగా నటిస్తున్నది అంతేగాక, ''ఊర్వశి''ని తనే తమిళంలో నిర్మిస్తున్నది

''ఊర్వశి'' చిత్రంతోబాటు మరో మూడు తమిళ చిత్రాల్లో నటిస్తున్నట్టు తెలుగు శారద చెప్పింది

తెలుగులో ఎన్ని

అన్ని చిత్రాల్లో తనే వుండాలన్న దురాశ శారదకు ఎప్పుడూ లేదు గత ఏడు ఆమె వద్దన్న చిత్రాలు అయిదు వున్నాయి

ప్రస్తుతం ఆమె నాలుగు తెలుగు చిత్రాల్లో నటిస్తున్నట్టు చెప్పింది

''ఉదయలక్ష్మి పిక్చర్స్, సావరిన్ సినీ ఎంటర్ ప్రైజస్, ఉషశ్రీ పిక్చర్స్, ఎడిటర్ సత్యం తలపెట్టిన చిత్రం''



''పూర్ణమ్మ కథ''లో రోజారమణి

సినిమా

సావరిన్ సినీ ఎంటర్‌ప్రైజెస్

ఈ సంస్థ నిర్మించిన మొదటి చిత్రం ''ఓ సీత కథ''ను ప్రజలు ఆదరించి, నిర్మాతకు డబ్బునిస్తే, ప్రభుత్వం, పత్రికలు ప్రశంసించి కథకుడు, దర్శకుడు విశ్వనాథ్‌గారిని సన్మానించి, సత్కరించిన సత్యాన్ని ఎవరూ కాదనలేరు

''ఓ సీత కథ'' చిత్ర నిర్మాత శర్మగారిని గత వారం ఏ వి ఎమ్ స్టుడియోలో కలిసినప్పుడు, తన తర్వాతి చిత్రం గూర్చి చెప్పారు

కొత్త దర్శకుడు

విశ్వనాథ్‌గారు చాలా బిజీగా వుండడంవల్ల, ఆయన కాల్‌షీట్లు ఇప్పట్లో లభించడం కుదరనందు వల్ల, వేరొక దర్శకుడు తన సంస్థలో ప్రవేశించడం జరిగిందని, శర్మ వివరించారు

''మరపురాని తల్లి, అన్నదమ్ముల కథ, సంతానం – సౌభాగ్యం'' చిత్రాలను జనరంజకంగా రూపొందించిన డి ఎస్ ప్రకాశరావును దర్శకుడుగా పెట్టినట్టు శర్మ చెప్పారు

ప్రేక్షకుల అభిమానిస్తున్న శారద, రామ కృష్ణ, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, చంద్రమోహన్, రోజారమణి తన కొత్త చిత్రంలో ప్రధాన పాత్రధారులని, గొల్లపూడి, మహదేవన్, లక్ష్మణగోరే ముఖ్య సాంకేతిక సారథులని, శర్మ చెప్పారు

రామకృష్ణ – శారద జంటగా నటిస్తున్న మొదటి చిత్రం ఇదేనేమో! ఈ చిత్రం షూటింగు రాజమండ్రి, కాకినాడ ప్రాంతాలలో జరుగుతుంది

మంచి మారాజు!

జగపతి రాజేంద్రప్రసాద్‌గారు తన మకుటాన్ని శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌కు యిచ్చినందుకు, నిర్మాత పూర్ణచంద్రరావుగారు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు

''మంచి మారాజు'' వర్ణ చిత్రం షూటింగు నవంబరు 10 నుంచి 20 వరకు జరిగింది మొదటి షెడ్యూల్ ఆరు రీళ్ల చిత్రాన్ని యివ్వ గలిగింది

ఆరంభ షెడ్యూలులో శోభన్‌బాబు, సత్య నారాయణ, రాజబాబు, మురళీమోహన్, జయసుధ, జయప్రద, కాకరాల, పండరీబాయి పాల్గొన్నారు

డిశంబరు 10 నుంచి 20 వరకు జరిగే రెండవ షెడ్యూలు మరో అయిదు రీళ్ల చిత్రాన్ని యివ్వగలదు

ఈ చిత్రానికి మహదేవన్, సత్యానంద్, కన్నప్ప, జి వి సుబ్బారావు, కృష్ణస్వామి, మోహన్‌గాంధీ సాంకేతిక శాఖలకు అధిపత్యం వహిస్తున్నారు



''మహావీర మయూర''లో రాజకుమార్, కుమారి మంజుల

తాతినేని రామారావు దర్శకత్వంలో సర్వ జన రంజకంగా రూపం అందుకుంటున్న ''మంచి మారాజు'' చిత్రాన్ని 'మంచి మనిషి' పూర్ణచంద్ర రావు నిర్మిస్తున్నారు లక్ష్మి ఫిలింస్ విడుదల

రాముడే రాందాసు

''తోటరాముడు''గా చలం బలేగా చేశాడు అని ప్రేక్షకు లిచ్చిన తీర్పు కనుగుణంగా రామవిజేత ఫిలింస్ నిర్మాతలు చలంకు ''రాందాసు'' పాత్ర నిచ్చారు

డాక్టర్ క్రొరపాటి గంగాధరరావుగారి ''లంబా డోళ్ల రాందాసు'' కథను అదే పేరుతో చలన చిత్రంగా నిర్మిస్తున్న రామవిజేత సోదరులు సంభాషణలను పినిసెట్టికి, సంగీతాన్ని రాజేశ్వర రావుకు అప్పగించారు

ఈ చిత్రంలో రావుగోపాలరావు, సావిత్రి, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, పుష్పకుమారి, మాడా ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు

''కళావాచస్పతి'' జగ్గయ్యగారు లేకుండా యీ అపూర్వసోదరుల చిత్రం తీయకూడదని రూల్ పెట్టుకొన్నారు ఆయనకూ యీ సంస్థ పట్ల ప్రత్యేకాభిమానం వుంది

ఘనుడే బాబురావు

తెలుగు చిత్ర పరిశ్రమ గర్వించదగ్గ దర్శకుల జాబితాలో బాబురావు ఒకరు స్వర్గీయ కె వి రెడ్డిగారి శిష్యరికం చేసిన బాబురావు, ఆయన పద్ధతిలో చిత్రాలను రూపొందించే అర్హతను బడసి యున్నాడు తమ్ముడు బాబురావుకు అన్నయ్య ప్రభాకర్ స్నేహితుడా, సహోదరుడా, సోదరుడా లేక నిర్మాత అంటే అన్నీనూ అనవల్సిందే

నటసామ్రాట్‌తో మజ్ను కథ

నాగేశ్వరరావుగారితో ''లైలా – మజ్ను'' చిత్రాన్ని భారీయెత్తున రంగుల్లో రూపొందించా లన్న కోర్కె రామవిజేత సోదరులకు వున్నది వారి కోర్కెను యీడేర్చగల ''మజ్ను'' ఆయన ఒక్కరే మన పరిశ్రమకు



''పిచ్చిమారాజు''లో ఒక దృశ్యం

హీ—మాన్, అగ్రనటి డిశంబరు ఒకటిన విలాసయాత్రకు బయల్దేరారు పదిరోజులు అక్కడ వుండి, సుందర ప్రదేశాల్లో అందాన్ని ఆస్వాదించి, పదికి మద్రాసు చేరారు

- ప్రేక్షకుల ప్రేమజంట పదిరోజులు కాపురం చేసిన ప్రదేశం ఏదన "ఊటీ"

'ఊటీ'లో డ్యూటీ కల్పించినది ఎవరన సత్య చిత్ర అధినేతలు సత్యనారాయణ - సూర్యనారాయణ గార్లు

శోభన్‌బాబు — వాణిశ్రీ నాలుగు పాటల్లో పాల్గొన్నారు

అగ్రదర్శకుడు విశ్వనాథ్‌గారి అంతస్తును పెంచే యీ చిత్రానికి కథ, చిత్రానువాదం ఆయనే సమకూర్చారు

ప్రేక్షకుల నమ్మకం

"తాసిల్దారుగారి అమ్మాయి" చిత్రాన్ని అందించిన సత్య చిత్ర అంత మంచి చిత్రాన్నే నిర్మించగలదన్న నమ్మకం ప్రేక్షకులకు వుంది

ఈ చిత్రంలో 'షావుకారు' జానకి, సత్యనారాయణ, రావుగోపాలరావు, జయప్రద, దేవదాస్ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు

సాంకేతిక శాఖలను గొల్లపూడి, మహాదేవన్, జి కె రాము, బాబు (రచన, సంగీతం, ఛాయాగ్రహణం, కూర్పు) నిర్వహిస్తున్నారు

"జీవనజ్యోతి" వంటి విలువయిన చిత్రాన్ని సృష్టించిన విశ్వనాథ్ మరొక మాణిక్యాన్ని అందివ్వకపోతారా! ఈ చిత్రం లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది


నవరసమయూరి / వాణిశ్రీ !

నవంబర్ 30వ తేదీ "కళాసాగర్" తృతీయ వార్షికోత్సవం ఈ వార్షికోత్సవాన్ని మద్రాస్ యూనివర్సిటీ సెంటెనరీ హాల్లో ఏర్పాటు చేసారు "కళాసాగర్" అధ్యక్షులు డా ముద్దు కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టి వి కె శాస్త్రిగారలు

వార్షికోత్సవ వేడుకల్లో మొదటి ఘట్టం ఆనంద్, సుజాత, సావిత్రి అనే వర్ధమాన గాయక, గాయకురాండ్ర లలిత సంగీత కచేరీ జరిగింది ద్వితీయ ఘట్టం కుమారి లక్ష్మి, కుమారి పద్మినిల భరతనాట్యం సాగింది

తృతీయ ఘట్టం అతి ప్రధానమైంది, అతి సుందరమైంది కూడా స్వయం కృషితో ఉచ్ఛస్థితికి చేరుకున్న అగ్రనటి వాణిశ్రీకి ఘన సన్మానం ఏర్పాటు చేసారు

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీయం వి కృష్ణారావు, తమిళనాడు స్థానిక పరిపాలనామంత్రి శ్రీ యస్ రామచంద్రన్, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ మంత్రి సూర్యనారాయణరాజు, నడిగర్ తిలకం శివాజీగణేశన్, జస్టిస్ రామప్రసాదరావు, అమెరికా, రష్యా దేశాల కాన్సలేట్ జనరల్స్, నిర్మాత యం యస్ రెడ్డి, విద్యామంత్రి శ్రీమతి, నటులు కృష్ణంరాజు, అల్లు రామలింగయ్యగార్ల మధ్య



"నిజం నిద్రపోదు"లో ఒక దృశ్యం

వేదోక్తంగా వాణిశ్రీని సన్మానించింది "కళాసాగర్" ఈ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టి వి కె శాస్త్రిగారు వాణిశ్రీకి సన్మాన పత్రాన్ని సమర్పించి, "నవరసమయూరి" అనే బిరుదుతో సత్కరించారు

వాణిశ్రీ నటనా వైశిష్ట్యాన్నిగూర్చి పైనుదహరించిన వారందరూ వారి, వారి అభిప్రాయాలను వెల్లడించి, అభినందించారు సాగరమెలా విభేదం లేకుండా విభిన్న ప్రాంతాల్లోకి వ్యాపిస్తుందో, అలాగే ఈ కళాసాగర్ విభిన్న వ్యక్తుల మధ్యకు విస్తరించిందనడానికి పై సభకు హాజరైన విభిన్న రంగాల వ్యక్తులే తార్కాణం

తనకు జరిగిన సన్మానానికి వుచిత రీతిని కృతజ్ఞతలు తెల్పింది కళాభినేత్రి ఈ శుభ సందర్భంలోనే, తుఫాన్ బాధితుల సహాయార్థం పది వేల రూపాయల విరాళాన్ని ప్రకటించి, తన విశాల హృదయాన్ని మరోసారి ఋజువు చేసింది వాణిశ్రీ

శివాజీగణేశన్ తన తొలి పలుకులు తెలుగులో మాట్లాడడం, వివిధ భాషా వ్యక్తులు ఈ సభలో పాల్గొనడం ఈ వేడుకల విశేషం

— శ్రీనివాస్ ●

'కళాసాగర్' కుమారి వాణిశ్రీకి సన్మానం చేసిన సందర్భంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంటు శ్రీ టి వి కె శాస్త్రి, విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీమతి మండలి వెంకట కృష్ణారావు గార్లని చిత్రంలో చూడవచ్చు



తెలుగునేల నాలుగుచెరగులా కుప్పలుగా విరిసిన బంతులూ, చామంతులూ ప్రకృతికాంతకు పూల మాలలు వేస్తున్నాయి. నిండుగా నవ్వే పంట చేలు, మంచుతెరల ముసుగులు ధరించి సంధ్యా సౌందర్యాన్ని ఓరకంట చూస్తున్నాయి

సాయంత్రం ఆరుగంటలు దాటింది...

ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థిలా ఏనుగెక్కినంత సంబరంతో పున్నమి చంద్రుడు పడమటి కనుమల మీదకు వస్తున్నాడు.

సీరియల్ మనుగడలో మలుపులు

జీడిగుంట రామచంద్రమూర్తి

పొలాల్లోకి పనుల కెళ్లిన జనం — ఆనందం వెనుక తమ అలసటను దాచుకుని యిళ్లకు తిరిగి వస్తున్నారు. కలవారి కోడళ్ళు కడవలు భుజాన వేసుకుని — కబుర్లాడుకుంటూ చెఱువుకు వెడుతున్నారు.

రాబోయే సంక్రాంతి వైభవమంతా వాళ్ళ ముఖాల్లో ప్రస్ఫుటిస్తోంది ...

పచ్చని పంటపొలాలతోబాటు, ఆ ఊరి మొదట్లో అందమైన కోనేరుకూడా వుంది. భాద్రపదమాసం వచ్చేముందు — ఆ కోనేటిలో ఎన్నో కలువపూలు విరగబూసి, చూసేవారి కన్నులకు పండుగ చేస్తాయి...

ఆ కోనేటికి కుడిప్రక్కనే వేణుగోపాలస్వామి ఆలయం వుంది. చక్కని శిల్పచాతుర్యంతో మలచబడిన గాలిగోపురం, ఎత్తైన ధ్వజస్తంభం, ఆ దేవాలయానికి ఎంతో శోభను చేకూరుస్తాయి

ఆ దేవాలయం అరుగులు చాలా విశాలంగా వుంటాయి. వాటిమీద కూర్చున్న యిద్దరు ముగ్గురు మోతుబర్లు పంచాయతీ రేడియో నుంచి వినవస్తున్న కార్యక్రమాన్ని అతిశ్రద్ధగా వింటున్నారు. వాళ్లకు దూరంగా మరో మూల అయిదారుగురు పిల్లలు — దాదాపు ఒకే యీడువాళ్ళు కూర్చున్నారు... అందులో ఒకడు తక్కిన పిల్లలకు తాను పట్నంలో చూసొచ్చిన కొత్త సినీమా కథ కాబోలు చెబుతున్నాడు !

సరిగ్గా అప్పుడే అక్కడకు ఒక రిక్షా వచ్చి ఆగింది .. అరుగుమీద కూర్చున్నవారందరి దృష్టి అటు మరలింది...

''ఇక్కడ కూసున్నవార్ని అడగండి బాబూ — తెలుస్తాది''— అంటున్నాడు రిక్షావాడు.

రిక్షాలోంచి అతను క్రిందకు దిగాడు...

మనిషి ఎత్తుగా—పుష్టిగా వున్నాడు...

అప్పటికి వెన్నెల పుచ్చపువ్వులా వుంది.''

అతను వేసుకున్న లాల్చీ, పైజమా, మల్లెపువ్వుల్లా స్వచ్ఛంగా, తెల్లగా వున్నాయి...

ఆ బట్టల తెల్లదనంలో, ఆ వెన్నెల చల్లదనంలో అతన్నీ అతని మనసునూ చూడగలిగారు అక్కడున్నవాళ్ళు !

ధ్వజస్తంభం మీదనున్న చిన్న చిన్న గంటలు— చిరుసవ్వడి చేస్తూ—అక్కడి వాతావరణాన్ని ఆహ్లాదపరుస్తున్నాయి...

''ఎవరు కావాలిబాబూ ?'' — వాళ్లల్లోంచి ఒక మోతుబరి ముందుకువచ్చి వినయంగా అడిగాడు.

''నాపేరు సూర్యప్రకాశరావు ... విజయనగరం నుంచి వచ్చాను. ఇక్కడ వెంకట్రామయ్యగారనీ — కోపరేటివ్ సొసైటీ ప్రెశిడెంటుగారున్నారు''— అని ఇంకా ఏదో చెప్పబోతున్న అతన్ని వారిస్తూ—

''అవును ! వారిల్లు కావాలా? ఈ రోడ్డునే కొసకంటా వెడితే అక్కడ అమ్మవారి గుడి కనిపిస్తుంది. ఆ గుడికి ఎడంప్రక్కసందులో వున్న డాబాయిల్లే వెంకట్రామయ్య గారిది'' — అని గుక్కతిప్పుకోకుండా చెప్పాడు ఆ మోతుబరి.

ఇంతలో అక్కడే అరుగుమీద కూర్చున్న మరో పెద్దమనిషి లేచి ముందుకు వచ్చాడు. అతని వయస్సు అరవై సంవత్సరాలు పైబడే ఉంటుంది.

''అయితే బాబూ ! నాకు తెలియకడుగుతాను, నువ్ ఆదిశేషయ్యగారి మనవడివి కాదుకదా ?''



పీకను తీసి దూరంగా విసిరేస్తూ!

సూర్యప్రకాశరావు చిన్నగా నవ్వుకున్నాడు.

ఔనని చెప్పాలా ? కాదని చెప్పాలా ?

ఆ ప్రశ్నకు సమాధానం తన దగ్గర లేదు తన మౌనాన్ని అంగీకారంగా తీసుకున్నాడు అవతలి మనిషి.

'నేనపుడే అనుకున్నాను! ఆ ఒడ్డూ పొడుగూ, ఆ కనుముక్కుతీరూ — అంతా తాతగారి పోలికే! పద బాబూ! అంతవరకూ నేను సాయం వస్తాను! ఆ వీధికి దగ్గరలోనే మా యిల్లు..." అంటూ ముందుకు నడిచాడు.

అతిన్ని అనుసరించాడు సూర్యప్రకాశరావు.

వాళ్ళ వెనకాలే రిక్షా!

"ఏం చదువుతున్నావ్ బాబూ ?" నడుస్తున్న పెద్దమనిషి అడిగాడు.

"బి. ఎస్సీ!"

"అంటే బి. ఎ. కంటే పెద్దచదువేనా ?"

ఆ ప్రశ్నకు సూర్యప్రకాశరావుకి నవ్వొచ్చింది.

ఆ తరువాత జాలేసింది! చదువురానివాళ్ళే కాకుండా చదువంటే తెలియనివాళ్ళుకూడా అలాంటి పల్లెసీమల్లో ఎందరో వున్నారనుకున్నాడు.

"రెండూ ఒకటే! ఎటొచ్చీ చదివే పుస్తకాలలో మాత్రం భేదముంటుంది!" జవాబు చెప్పాడు సూర్యప్రకాశరావు.

"ఏమిటో బాబూ! చదువులసంగతి మాకే తెలుస్తుంది ?. పట్నవాసాల్లో బోలెడన్నిరక చదువులుంటాయంటారు!"— అంటూ తన లో జేబులోంచి పుగాకుతీసి—నడుస్తూనే దాన్ని చుట్ట ప్రారంభించాడు.

పిల్లిద్దరి సంభాషణా తనకేమీ పట్టనట్టు రోడ్డుమీద గుంటల్నీ—గతుకుల్నీ తప్పించుకుంటూ వాళ్ళవెనకాలే రిక్షాని నెమ్మదిగా లాక్కొస్తున్నా రిక్షావాలా!...

అప్పుడప్పుడే చలి ఎక్కువవుతోంది.

కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా గడిచిపోయా

చుట్ట పూర్తికాగానే జేబులోంచి అగ్గిపెకె తీసి వెలిగించుకున్నాడు ఆ పెద్దమనిషి...

తర్వాత—

"అయితే బాబూ! వెంకట్రామయ్యగారు నిన రమ్మనమని ఉత్తరంగాని రాశారా ఏమిటి ?" ఆ ప్రశ్నించాడు.

"ఉత్తరం రాయలేదనుకోండి! అంతమాత్ర చేత రాకూడదని ఏముంది ? అయినా నేను చా కాలంగా రావాలనే అనుకుంటున్నాను. ఇప్పటికి వీ దొరికింది"—

"నిజమే మరి! వచ్చిపోతూంటేనే కదా బం త్వాలు!"

అంతలో అమ్మవారిగుడి రానేవచ్చింది. ఆ యానికి ఎడంప్రక్కనే ఓ సందు.

"అదిగో! దూరంగా కనిపించటంలేదూ ?. ఎత్తరుగులడాబా ?...అదే వెంకట్రామయ్యగారిల్లు వెళ్లిరండి. నేను శలవు తీసుకుంటాను"—అంట ఆ సందుమొగదగ్గరే ఆగిపోయాడు ఆ పెద్దమని

ఆయనకు తన కళ్ళతోనే కృతజ్ఞతలు చెప్పక ముందుకు నడిచాడు సూర్యప్రకాశరావు.

డాబా చిన్నదయినా అందంగానూ ఆకర్షణీయ గానూ వుంది. గోడలకు కొత్తగా సున్నం వేసినట న్నారు — వెన్నెలలో మెరుస్తున్నాయి. నల్లటి నా రాయి అరుగులమీద తెల్లటి ముగ్గులు తీర్చిది ఉన్నాయి.

గుమ్మం దగ్గరగా వచ్చిన సూర్యప్రకాశరా అప్రయత్నంగా ఆగిపోయాడు! తలుపు దగ్గర వేసివుంది. తలుపు తీసుకుని వెళ్ళటమా — లేకపో సభ్యతకోసం తలుపు తట్టటమా అని ఓ క్షణ ఆలోచించాడు.

ఎంత విచిత్రమైన పరిస్థితి అది ?

తనవాళ్లకు తానెవరో తెలియచెప్పకోవలసి పరిస్థితి! తలుపులు తీసేవున్నా, 'లోపలకు వె టమా మానటమా' అని ఆలోచింపచేసే పరిస్థితి

వరసపెట్టి పిలవాలో, పేరుపెట్టి పిలవా అంతకంటే తెలియని అయోమయ పరిస్థితి!

తీరా లోపలకు వెళ్లిన తర్వాత — 'మవ్వెవ మాకు తెలియదు పొమ్మంటే ? ఆ ఆలోచన వ నందుకు తనలో తనే నవ్వుకున్నాడు సూ ప్రకాశరావు!

అంతలో అతని 'సూట్‌కేసు'ను తెచ్చి అరు మీద పెట్టాడు రిక్షావాలా! అతనికి డబ్బులి పంపించి తలుపు తట్టాడు.



మరు నిముషంలో తలుపులు తెరుచుకున్నాయి.

"వెంకట్రామయ్యగారిల్లు...?" ఎలా ప్రారం ంచాలో ఏం మాట్లాడాలో తెలియని సూర్యప్రకాశ వు అర్ధోక్తిలో ఆగిపోయాడు!

"అవును! ఇదే! మీరెవరు?"—తలుపుతీసిన ర్ధనమ్మ ప్రశ్నించింది.

ఆమెవైపు నిశితంగా చూశాడు.

కనిపించని వయస్సు నలభయ్యోపడిలోపడినా, ుిస్తున్న ఐశ్వర్యం దాన్ని కప్పిపుచ్చుతోంది.

తన సూట్‌కేసు చేతిలోకి తీసుకుని లోపలకు ుుగుపెట్టాడు సూర్యప్రకాశరావు

"నేను సూర్యాన్ని! విజయనగరంనుంచి స్తాను"—అన్నాడు ముక్తసరిగా.

క్షణంసేపు ఆశ్చర్యపడినా, తర్వాత ఆమెలో ేో చైతన్యం కనిపించింది.

"సూర్యానివా? పెద్దవాడివయిపోయావే! రా... ార్చో...మంచినీళ్లు కావాలా?"— అంటూ అతని ిలోని సూట్‌కేసు అందుకుని గోడవారన ట్టింది.

అక్కడే వున్న వాలుకుర్చీలో కూర్చున్నాడు ూర్యం

"మీనాన్న కులాసాగా తిరుగుతున్నారా?"

"ఆ! కులాసాగానే వున్నారు!"

"ఏం చదువుతున్నావ్ నువ్?"—

"బి.ఎస్సీ. పరీక్ష రాయ లి"

'ఇప్పుడు శలవలా?"

'అవును! అందుకే మిమ్మల్నందర్నీ చూసి దామని వచ్చాను"

వర్ధనమ్మ అడుగుతున్న ప్రశ్నలకు సమాధా లు చెబుతూనే మెట్టూ ఎవరికోసమో—కళ్ళతో— కుతుకుతున్నాడు

"మీ మావయ్య ఇంకా పొలంనుంచి రాలేదు! ప్పే వేళయిందిలే! ఉండు మంచినీళ్లు తెస్తాను"— ంటూ లోపలకు వెళ్లింది వర్ధనమ్మ.

ఒక్కసారి తృప్తిగా నిట్టూర్చి — కుర్చీలో ిుతవడ్డాడు సూర్యం. గదంతా పరిశీలనగా ాశాడు.

విశాలంగా వున్న ఆ గదిలో ఓ మూల చిన్న ుబిలు వుంది దానిమీద ఫ్లవర్‌వేజ్. అందులో ంగు రంగుల కాగితం పూలున్నాయి.



పెనుగడలో మలుపులు

గోడమీద రెండు మూడు దేవుడి బొమ్మల కేలండర్లూ, మరో రెండు మూడు ఫొటోలూ వున్నాయి.

సూర్యం కుర్చీలోంచి లేచి గోడ దగ్గరకు వెళ్లి ఫొటో లెవరివో చూస్తున్నాడు

"ఎవరదీ?" వెనుకనుంచి వినిపించింది. సూర్యం వెనక్కితిరిగి చూశాడు.

వెంకట్రామయ్య ... తన మేనమామ!

తానెపుడూ ముఖత: ఆయన్ని చూసివుండక పోయినా ఫొటోలో చూశాడు ఒకసారి. అందుకే ఇవుడు చూడగానే గుర్తుపట్టగలిగాడు.

"నేనే సూర్యాన్ని! విజయనగరం నుంచి వచ్చాను!" అన్నాడు సూర్యం.

వెంటనే అర్థంకాలేదు వెంకట్రామయ్యకి.

"అదేమిటండీ అలా తెల్లబోతారూ? మీ శేషగిరి బావ కొడుకు! సూర్యం! అవున్లెండి! మీకు మాత్రం ఎలా గుర్తుంటుంది? ఎప్పుడైనా చూస్తేకదా? మనం వాళ్ళ ఊరు వెళ్లినపుడు యితను బాగా చిన్నవాడు. మహావుంటే అప్పుడు అయిదారేళ్ళుంటాయేమో?" అంది అప్పుడే అక్కడకు వచ్చిన వర్ధనమ్మ.

తాను తీసుకొచ్చిన మంచినీళ్ల గ్లాసును సూర్యానికి యిచ్చింది.

"ఒహో! నువ్వా? ఏమిటీ విశేషాలూ? మీ నాన్న కులాసాగా . తిరుగుతున్నాడా?" పైమీది కండువాను తీసి భార్య చేతికి అందిస్తూ అడిగాడు వెంకట్రామయ్య.

"కులాసాగానే వున్నాడు. నిమ్మా, అత్తయ్యనీ మరీ మరీ అడిగినట్లు చెప్పమన్నాడు."

ఆ తర్వాత కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడచి పోయాయి. వర్ధనమ్మ మళ్లీ లోపలకు వెళ్లిపోయింది. పెరట్లోకి వెళ్లిన వెంకట్రామయ్య కాళ్లూచేతులూ కడుక్కొచ్చి అక్కడున్న మరోకుర్చీలో కూర్చు న్నాడు

ఏం మాట్లాడాలన్నా ఇద్దరికీ మాటలు దొరకటంలేదు. ముఖ్యంగా మేనమావముందు కూర్చున్న సూర్యానికి మరీ ఇబ్బందిగా వుంది!

* * *

కొత్తప్రదేశం, కొత్త మనుషులూ — పైగా ఎన్నోరకాల ఆలోచనలు.... వీటి కారణంగా రాత్రి సరిగా నిద్రపట్టలేదు సూర్యానికి మర్నాడు నిద్ర నుంచి లేచేసరికి బారెడు పొద్దెక్కిపోయింది

ఆలస్యంగా నిద్ర లేచినందుకు కొంచెం సిగ్గు పడ్డాడు సూర్యం. తన సూట్‌కేసులోంచి టూత్ పేస్టూ-బ్రష్షూ తీసుకుని పెరట్లోకి నడిచాడు

"అమ్మాయ్ రాధా! బావ లేచినట్టున్నాడు... ఏం కావాలో చూడమ్మా!"—వంటగదిలోంచి వర్ధ నమ్మ మాటలు వినిపించాయి.

సూర్యానికి నిద్ర బద్ధకమంతా వదలిపోయి నట్లనిపించింది.

"అయితే రాధ ఇక్కడే వుందా?.. మరి రాత్రి కనిపించలేదేం?"

విజయవాడలో సౌందర్యా కల్చరల్ ఆర్గనైజేషన్‌కు సినీనటి కుమారి సంగీత ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

అసలు రాధను చూడాలనే, తాను ఆ ఊరు వచ్చాడు. రాధ ఎలావుంటుందో? రాధ పుట్టినప్పుడు తను మరీ చిన్నవాడు. మహావుంటే అయిదేళ్లు వుంటాయేమో!

"ఒరేయ్! నీకు పెళ్లాం పుట్టిందిరా"— అంది తనతల్లి. పెళ్లామంటే ఏమిటో! పెళ్లి ఎందుకు చేసుకోవాలో తెలియనివయస్సు తనదప్పుడు

వెంకట్రామయ్య దంపతులు తమ కుమార్తె బారసాల వేడుకలు ఘనంగా చేశారు. పాపకు 'అనూ రాధ' అని పేరుపెట్టారు ఆ సందర్భంలోనే తను తల్లితో కూడా విజయనగరంనుంచి మొదటిసారి ఆ ఊరు వచ్చాడు.

"ఒరేయ్! నీ పెళ్ళాన్ని చూశావురా? ఎంత తెల్లగావుందో?"—అంది తన అత్త వర్ధనమ్మ.

"నీ అల్లుడుకూడా తెలుపేనమ్మోయ్! ఏమి టనుకుంటున్నావో!" అని సమర్థించింది తన తల్లి.

తాను అక్కడున్న నాలుగు రోజుల్లోనూ రెండు మూడుసార్లయినా రాధను ఎత్తుకుని ఆడించాడు అప్పుడు! అయిదోరోజున తల్లితో కలిసి తిరిగి విజయనగరం వచ్చేశాడు!

ఆ తర్వాత ఏడాదికూడా తిరక్కుండానే తన తల్లి మరణించింది! అప్పుడే తన తండ్రికీ — మేన మావ వెంకట్రామయ్యకీ మధ్య ఏవో మనస్పర్థలు వచ్చాయి మాటా మాటా అనుకున్నారు ... మాట్లాడుకోవటం మానుకున్నారు.

మనుషులు పోయినా మాటలు వుండిపోతాయి.

తనకు పెళ్లాం పుట్టిందని, తన తల్లి చెప్పిన మాట కూడా సూర్యం మనసులో వుండిపోయింది.

పెరిగే అతని మనసుతోబాటు, ఆ మాట కూడా రకరకాల భావాల్నీ భావనల్నీ సంతరించు కుంది!

కాలేజీ పుస్తకాల్లో ప్రేమపాఠాలు చదివే టప్పుడూ, సినిమాల్లో ప్రేమ ఘట్టాలు చూసే టప్పుడూ తన కళ్ళముందు రాధ రూపం కనిపించి కవ్వించేది, కలవరపెట్టేది.

అందమైన ఆడపిల్లలు ఎవరు కనిపించినా, తన రాధ అలాగే వుంటుందని అంచనా వేసు కునేవాడు

"వేణ్ణీళ్ళు ఇక్కడ పెడుతున్నాను." అప్పుడే అక్కడకు వచ్చిన రాధ మరచెంబుతో వేణ్ణీళ్ళు అక్కడ పెట్టింది.

సూర్యం ఆలోచనలు తెగిపోయాయి.

ఎదురుగా వున్న రాధను చూశాడు.

గుండ్రని ముఖం, తీర్చిదిద్దినట్లున్న కను ముక్కు తీరూ సూర్యాన్ని మరీ ఆకర్షించాయి.

"నువ్ రాధవికదూ?" అడిగాడు.


అవునన్నట్లు కళ్లతోనే సమాధానం చెప్పింది.

"నేను రాత్రే వచ్చాను విజయనగరం నుంచి"— అలా చెబితేనే, తమ బంధుత్వం ఆమెకు అర్థమవు తుందనుకున్నాడు సూర్యం.

"అవును! అమ్మ చెప్పింది!"

"మరి నువ్ రాత్రి కనిపించలేదేం?" —

"మా పక్కింటి వాళ్ళతో కలసి పట్నంలో సర్కస్ చూడటానికి వెళ్లాను. రాత్రి వచ్చేసరికి రెండయిపోయింది" —



జంట   ఫోటో బి ఏ రెడ్డి (హైదరాబాద్)

అంతలో — రాధని వర్ధనమ్మ పిలిచింది

వడివడిగా అడుగు వేస్తూ రాధ వంట గది వైపు వెళ్ళిపోయింది

"రాధ చాలా అందంగా వుంది" — అనుకున్నాడు సూర్యం ఆ క్షణాన

ముఖం కడుక్కుని గదిలోకి వెళ్ళేసరికి — ఓ కుర్రాడు టర్కీటవలుతో ప్రత్యక్షమయ్యాడు వాడికి ఎంతో వయస్సు లేదు పన్నెండేళ్ళుంటాయి! పొట్టి నిక్కరు వేసుకున్నాడు వెలసిపోయిన చొక్కా తొడుక్కున్నాడు జుట్టంతా చెదిరిపోయి వుంది వాణ్ణి చూడగానే ఆ యింట్లో పని చేస్తున్న కుర్రాడయి వుంటాడనుకున్నాడు సూర్యం

"నువ్ ఈ ఇంట్లో పని చేస్తుంటావా?"— టవలు అందుకుంటూ అడిగాడు

బెదురుగా చూస్తూ 'అవు' నన్నట్లు తల ఊపాడు వాడు

"నీ పేరేమిటి ?" — తుడుచుకోవటం ముగించి అడిగాడు సూర్యం

వాడు పేరు చెప్పలేదు భయం భయంగా చూస్తూ నిలబడిపోయాడు

అద్దం దువ్వెన తీసుకుని రాధ కూడా అక్కడకే వచ్చింది వాటిని అందుకుంటూ

"వీడి పేరు చెప్పమంటే అలా దొంగాడిలా చూస్తాడేమిటి ?" — అన్నాడు

'వాడి అసలు పేరు మూకరాజు మేమంతా రాజా' అని పిలుస్తాం"

"మరి పేరు చెప్పటానికి అలా భయపడతాడేం ?"

"వాడికి మాటలురావు బావా! పాపం మూగవాడు" సూర్యం షాక్ తిన్నాడు "అయ్యో పాపం!" అంటూ జాలిగా వాడివైపు చూశాడు

వాడి కళ్ళల్లో కన్నీటిముక్కలు విరిగిన ముత్యపు ముక్కల్లా నిలవటం గమనించాడు అవాలోచితంగా అద్దం వెనుక దువ్వెన గుచ్చి ఆటే చూస్తున్నాడు

"ఒరేయ్ రాజా! అమ్మ కరివేపాకు కావాలంటోంది వెళ్ళి కోసిచ్చిరా!" అంటూ రాజుని అక్కడ్నుంచి పంపించేసింది రాధ

"జీవితమనేది భగవంతుడు ప్రసాదించే ఓ అమూల్యమైన వరమయితే, ఆ జీవితంలో అంధత్వం, మూగతనం అనేవి తీరని శాపాలు" అన్నాడు సూర్యం వెళ్ళిపోతున్న రాజువైపే చూస్తూ

"నిజమే బావా! పాపం రాజుని చూస్తుంటే నాకూ అలాగే అనిపిస్తుంది తల్లీతండ్రీ కూడా లేరట! రెండేళ్ళక్రితం ఓసారి నాన్నగారు హైదరాబాద్ వెళ్ళినప్పుడు అక్కడ అనాథాశ్రమంలో చూశారు వీడ్ని! ఆ ఆశ్రమం అధికారి నాన్నగారి స్నేహితుడేనట ఇంట్లో చిన్న చిన్న పనులు చేయటానికి ఉపయోగపడతాడనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చారు"

ఆ విషయం విన్న సూర్యానికి మరీ బాధేసింది

రాజా అసలే మూగవాడు అనాథ! నగరంలో అటువంటివారికి జీవనోపాధి కల్పించే చదువులు చాలా వున్నాయి మావయ్య మంచివాడయితే — నిజంగా రాజుమీద అభిమానమున్న వాడయితే — వాడికి ఇతోధికంగా సహాయంచేసి వుండవలసింది! కకపోగా ఆశ్రమం అధికారితో తనకున్న పరిచయాన్ని అసరాగా తీసుకుని — ఇంట్లోని పనులకు చేదోడు వాదోడుగా వుంటాడని వాణ్ణి తీసుకరావటం సూర్యానికి బాధ కలిగించింది!

"ఏమిటి బావా ఆలోచిస్తున్నావ్ ?"

"ఆఁ " — అంటూ తేరుకుని తలను అనాలోచితంగా చేత్తో సర్దుకున్నాడు

"ఓహో! మూనె కావాలా " అంటూ నవ్వింది

"నువ్వేం మూనె వాడతావ్ ?" అని అడిగింది మళ్ళీ

"ఏదైనా ఫరవాలేదు" — రాధ నొక్కుల జుత్తును చూస్తూ అన్నాడు సూర్యం

"మేమైతే కొబ్బరిమూనే వాడతాం కాకపోతే నేను మన తోటలోంచి మందార పూలు కోసి దాన్ని ప్రత్యేకంగా వండాను చాలా బావుంటుంది"—

"నాకూ నీలాంటి నొక్కుల జుత్తు వస్తుందంటావా ?" — అద్దం చూసుకుంటూ అడిగాడు

రాధ సిగ్గుపడింది.

'మరి అదైతే తెలీదు కానీ — మంచి పరిమళం!. నేడి చేయదు ఇదిగో చూడు" — అంటూ తన పొడువాటి జడని సూర్యానికి అందించింది

రాధ అమాయకత్వానికి సూర్యం ముగ్ధుడైపోయాడు జడ కొనలు చేతుల్లోకి తీసుకున్నాడు

"ఆదేమిటి ?"

సూర్యం రాధ తల వెనుక కుడిచెయ్యి వేసి దగ్గరగా లాక్కున్నాడు. ఆ పరిమళాన్ని ఆస్వాదించి మరిక ఉండలేక తలమీద ముద్దు పెట్టుకున్నాడు

రాధ అమాయకంగానే "బావుంది కదూ ?" అంటే — ఏదో చేయరాని పొరపాటు చేసినట్టు గతుక్కుమన్నాడు

ఇంతలో రెండు ప్లేట్లతో ఇడ్లీ తీసుకుని రాజా వచ్చాడు ముందు అవి క్రింద పెట్టి ఒక స్టూలు మంచం దగ్గరగా లాగి రాధని కూచోబెట్టాడు పక్కనే సూర్యాన్ని మంచంమీద కూచోమని సైగ చేశాడు

సూర్యం కూచున్నాడు నిజంగా తనకి ఆకలిగా వుంది కారప్పొడి ఘుమాయింపుకి నోరూరింది!

ఆత్రంగా ఇడ్లీముక్క త్రుంచి, కారప్పొడిలో అద్దుకోబోతూంటే — తన గడ్డం పట్టుకున్నట్లయింది తలయెత్తి చూశాడు

[ఇంకా ఉంది]



సీతాలు ఇంత బరితెగిస్తుందా? సిగ్గూ ఎగ్గూ విడిచి ఇంత అపవాదును ప్రచారం చేస్తుందా? ఈ నీలి వార్త

విన్నప్పటినుండీ నా మనసే ఇంతగా కలవరపడి పోతుంటే, ఇహ ఆడది, రాజ్యలక్ష్మి అంతగా తల్లడిల్లి పోయిందంటే పోదూ మరి! ఏ పని చేయాలన్నా, ఎటు పోవాలన్నా మనసు మనసులో లేదు. నరనరాన్నీ గుంజి విదుముత్తున్న ఏదో అశాంతి; మరేదో తపన. సీతాల్ని తక్షణం కల్సుకోవాలి. ఇటువంటి అసందర్భపు ప్రేలాపనలు మరెప్పుడూ ఆడొద్దని చివాట్లేయాలి. పరువుగల బ్రతుకు బ్రతకమని హెచ్చరించాలి. మనసులో ఎంత సమరం జరుగుతున్నా కాళ్ళు మాత్రం సీతాలు హోటల్ వైపే వెళ్ళాయి. హోటల్లో సీతాలు లేదు. ఎటు వెళ్లి వుంటుందో!

రాజ్యలక్ష్మి నాకు అర్థాంగే కాదు. అన్ని విధాలా నన్నర్థం చేసుకొన్న వ్యక్తి. ఏనాడూ నా ప్రవర్తనను వేలెట్టి చూపెట్టని మనిషి. అటువంటి రాజ్యలక్ష్మి ఉదయం లేవగానే ఇంత రాద్ధాంతం చేసిందంటే చేయదూ మరి; ఇదేమైనా సామాన్య విషయమా? సరిపెట్టుకొనేదానికి. ఇంత కాలంబట్టీ నేను పెంచుకొంటూ వచ్చిన పరపతినీ, వ్యక్తిత్వాన్నీ సమూలంగా పెరికివేసే విష ప్రచారమేగదా ఇది. సీతా లెందుకింత తెగబడిందో? నాకూ రాజ్యలక్ష్మికీ మధ్య మనస్పర్థలు పెంచి ఆమె సాధించదల్చిందేమిటో? మనసంతా అల్లకల్లోలమై పోతున్నది. గంట గడిచింది. సీతా లింకా రాలేదు. ఇంటికి వెళ్దామంటే హృదయంలో ఏదో శంక. రాజ్యలక్ష్మి మళ్లీ ఏ ఉపద్రవాన్ని తెచ్చిపెడుతుందో? ఏమి వాదాన్ని పెంచి పెద్దచేస్తుందో? నిప్పు లేకుండానే పొగ. ఏనాడో చదివిన షేక్స్పియర్ "మచ్ ఎ డో ఎబౌట్ నథింగ్" నాటకం గుర్తుకొచ్చి పేలవంగా నవ్వుకొన్నాను.

"కావాలంటే పదో పరకో ఇచ్చి సాయం చేయండి. లేనిపోని బరువూ బాధ్యతలు మీ కెందుకు?" అంటూ సీతాలుకు నేను మాట ఇచ్చిన రోజున కరాఖండిగా సలహా ఇచ్చింది రాజ్యలక్ష్మి. ముందు చూపుతో ఆమె చెప్పినా, ఆ సలహాను నేను త్రోసి రాజన్నాను. ఆనాడు పొలంపుట్రా సర్వం అమ్ముకొని, ఆ పల్లెటూరి నుండి పట్నం వస్తున్నప్పుడు సీతాలు దీనంగా వచ్చి "బాబుగారూ! ఈడ నాకేటి మిగిలినాది. నేనూ మీతోపాటే వత్తా. ఏదో పని పాటా చేసికొనేదుంటే నా పొట్ట గడిచిపోద్ది. ఆదు లేనిచోట వుండాలంటే మనసంతా గుబులు గుబులై పోతుండాది. కాదనక నాగ్గూడా కాత్త ఆదరువు ఆడనే చూపెట్టండి బాబుగారూ" అంటూ అదే పనిగా బ్రతిమలాడింది. కాదనలేకపోయాను. ఆ కారణంగానే మాతోపాటే సీతాలుగూడా యిక్కడ కొచ్చింది. దాని మామకు ఆ పల్లెటూర్లోనే ఓ చిన్న హోటలుండేది. కొంతకాలం రద్దీగానే సాగి ఆ హోటల్ ఎందువల్లనో మూతపడింది. ఆ తర్వాత దాని మామ ఎటు పోయినాడో ఆచూకీ లేదు ఒంటరి ఆడది. పలుకరించే దిక్కులేని పల్లె. పైగా యింతకాలం మా ఇంటిని కనిపెట్టుకొని వున్న మనిషి. నాకు సానుభూతీ, అంతకు మించిన బాధా కల్గింది. అందుకే వచ్చి మాతోపాటే ఉండమన్నాను.

అటూ యిటూ అనవసరమైన తిరుగుడు తిరిగి, ఇంటికి వస్తూ వస్తూ తిరిగి సీతాలు హోటల్‌కేసి చూశాను. సీతాలింకా వచ్చినట్లు లేదు. హోటల్‌కు ఆవైపూ, యీవైపూ ఆగిన లారీలను, రిక్షాలను చూస్తే సీతాలు హోటల్ మంచి పరపతిలోనే వుందనిపించింది. ఉండి ఉండి సీతాలీ ప్రచారం ఎందుకు చేసిందో? అది చేసిందా లేక యిది కట్టు కథా? ఎటూ నిర్ధారించుకోలేక ఒక నిట్టూర్పు విడిచాను.

"ఏటనుకొన్నావురా ఎదవనాయాలా; నానంటే ఎవరనుకొన్నావురా! బాబుగారి నీడలోనే గాదురా; నేను ఆరి మడిసినే; కబడ్దార్! మక్కెలిరగతన్ని

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే 'ఇంధనాన్ని' సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

మీ కార్యక్రమాన్ని ప్రతిరోజూ ఉత్సాహంగా ప్రారంభించడంకోసం మీకుకూడా రైలుమోస్తరుగా, ఇంధనం కావాలి. శక్తినిచ్చే ఇంధనం మిమ్మల్ని రోజల్లా చురుకుగా వుంచి, చకచకా పనులు చేసుకునేలట్లు చేస్తుంది. అందుచేతనే మీకు ప్రతి ఉదయం బూస్ట్ కావాలి. ముఖ్యంగా మీ పిల్లలు చదువులోనూ, ఆటల్లోనూ అదనపు శక్తిని వినియోగిస్తారు. వారికి బూస్ట్ ఇవ్వండి. ఇది కొత్త మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' వారు తయారు చేసిన సహజంగా లభించే ఆహారంతోనూ, విటమిన్లతోనూ, ఖనిజాలతోనూ బూస్ట్ తయారు చేశారు. దీనిలో పూర్తి మీగడపాలు, గోధుమ, బార్లీ మాల్టు మరియు కోకో వున్నాయి. సమృద్ధిగా మీగడతో కూడిన మాల్ట్ చాకొలెట్ రుచి దీనికి వుంది. మీ కుటుంబమంతా ఇష్టపడుతుంది. బూస్ట్ మీ రోజుని ప్రారంభించేందుకు ఇది ఖచ్చితమైన మార్గం—ప్రతిరోజూ

రెండు సైజులలో లభిస్తుంది.

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

G-3945-A Tel.

ఆంధ్రప్రదేశ్ మరియు కేరళలో మాత్రం లభించును.

ఎన్. — హైదరాబాదు

తల్లి ప్రేమకు సాటి మరొకటి లేదు ంటారు మరి భార్య ప్రేమకు సాటి ?

★ మరొకటి లేదు —

బి. ఎస్. — కాకినాడ

అనుమానం నన్ను కదలనీయదు ఏమో పౌతుందోనన్న పిరికితనంతో అడుగు ముందుకు య్యలేకపోతున్నాను.

★ అనుమానం వస్తే —ఆగాలి. కాని ఆగిపో గాడదు.

. యు. ఆర్. ఎమ్. — ఘజియాబాద్

రామలక్ష్మిగారూ, తమరు ప్రశ్నలకు జవాబులు వో తెలివిగా యిస్తున్నాను అనుకొంటున్నారని 'యొక్క ఉద్దేశ్యము. అది పొరపాటు.

★ ఏది ? నీయొక్క యుద్దేశ్యమా ? 'యొక్క తెలివిగా యిస్తున్నాననుకొంటున్న మ్మకమా ? !

వి. ఆర్. — పెదఓగిరాల

మగవాడు బయట చెయ్యవలసిన వ్యవహారాలను 'నే నిర్వహిస్తూ తన మగవాడికి సంఘంలో 'రవంలేకుండా చేసి మహిళామండలి, క్లబ్బులంటూ వ్వలవిడిగా తిరిగే ఆడదంటే నాకు భలే ఒళ్ళు ంట, పరమ అసహ్యం. మీరేమంటారు ?

ప్రశ్నావళి - క. రామలక్ష్మి

★ వాళ్ళ జోలికి పోవద్దంటాను.

యు. వి. ఆర్. — జార్సుగుడ

బతికేది చిన్న బతుకైనా చెప్పేది చాలా గొప్పగా చెప్పుకుంటారు. ఇంతకీ మీ ఆడజాతే ఇంతా?

★ చిత్రం. పూర్వంలో ధనవంతులని తెలియ డానికి అన్నంతిని పారేసిన ఎంగిలాకులకి ఆముదం రాసి అవతల వేసేవారట. 'అబ్బ! ఎంతెంత నెయ్యి వేసుకు తిన్నారో' అనుకుందుకు. ఊహల్లో గొప్పగా బతకాలన్న వాంఛ తప్పులేదుగాని అది ఒక్క ఆడ జాతికే అనుకోడం తప్పు. చిరుగుల చొక్కా కప్పు డానికి ఎరువు కోటు వేసుకునే మగవాళ్ళు లేరా ?

వి. ఎన్. — వాసాపురం

అసూయా ద్వేషాలకు మారుపేరు స్త్రీ అన్నారు పెద్దలు. మీ జవాబులు చదువుతున్నప్పుడు ఆ వాక్యం మీపట్ల నూటికి నూరుపాళ్ళు వర్తి స్తుందనిపిస్తుంది

★ పోనీయండి. పెద్దలన్న మాట కొక్క దాన్నేనా - ఉదాహరణగా నిలచేను ! చాలా గర్వంగా వుంది.

ఎస్. హెచ్. బి. — గూడూరు

కేవలం వాళ్ళ యిళ్లలో విందులకు, విలాసా లకు వీలుకాక మహిళామండలులు ఏర్పరచుకుంటారా లేక ప్రజోపకార కార్యక్రమాల కోసమా ?

★ పురుషుల సాంస్కృతిక సంస్థలు, క్లబ్బులు ఎందుకు పని చేస్తున్నాయి ? పుణ్యాం పురుషార్థంకోసమేగా ! అలాగే మహిళామండలులూ. పరదాకీ, సామూహిక కార్యక్రమాలు చేపట్టడానికే నని ఎందుకు మీరు అనుకోరు.

డి. ఎల్. ఎన్. — నాయుడుపేట

ఆడదానికి ముఖ్యంగా కావలసినదేమిటి ?

★ జాణతనం.

కె ఎన్ ఆర్. - మరిగిపూడి

స్త్రీ హృదయం అద్దంలాంటి దంటారు. అంటే అర్థం ?

★ అద్దంలా సున్నితమైనది. నిర్లక్ష్యంగా సూటిపోటీ మాటలనేవారు ఆ హృదయం యిట్టే పగులుతుందని గ్రహించలేరూ, గ్రహించాలి అని—

...ను'' అంటూ శ్రుతిమించిన రసికత్వం గాపెట్టబోయిన ఒక లారీ డ్రైవర్‌మీద విరుచుకు ిందట సీతాలు. ఇక్కడ సీతాలు మాటల్లోని 'బుగార్ని నేనే మా ప్రాకారంలో సీతాలు వేసికొన్న క యింకా వుంది. ''బాబుగారి మడిసినే'' అన్న 'ర్త కార్చిచ్చులా పాకి పాకి రాజ్యలక్ష్మి చెవుల రకూ చేరింది.

''అలుసివ్వొద్దంటే యిచ్చారు. హోటల్ ద్తానంటే తలూపారు. ఇప్పుడది అడ్డూ అపూ కుండా మాట్లాడుతున్నది. బాబుగారి మడిసినే ి యిప్పుడంటున్నది. రేపు ''నీతోపాటే నేనూ'' ంటూ నా సరసనే చేర్తుంది. దాని హోటల్ ాగతేమోగాని దాని పాక ముందిక్కణ్నుండి తీసే ంచండి'' అని చిందులుత్రొక్కిన రాజ్యలక్ష్మి గాపం గుర్తుకొచ్చి మనసులో ముల్లుపెట్టి డిచినట్లైంది.

సాయంత్రం సీతాల్ని యింటికే పిల్చి విషయ ంతా కనుక్కొని ఒక హెచ్చరిక చేయవచ్చుని ాటిముఖం పట్టాను. కోపం వచ్చినపుడు నాలుగు మిషాలు వూగిపోతుందిగాని, యితరత్రా ఒట్టి 'శా మనిషి రాజ్యలక్ష్మి. మా యింట్లోనూ, ాట్టుప్రక్కల యిండ్లలోనూ తొలిరోజుల్లో పనీ టా చేసేది సీతాలు నీతి నిజాయితీలు గలదని ారు తెచ్చుకొందిగూడా.

''బాబుగారూ ! మనీది చివర్న ఆ రేకుల ద్దు ఖాళీ అయినాది. అందులోనే నేనూ కాపీ హోటల్ తెరుద్దామని వుంది. రద్దీగూడా మా స్తిగానే వుంటాది. మీరూ అవునంటే నాకేటో ాడుగా వుంటాది'' నేచూపులు చూస్తూ రోజు అంది సీతాలు.

''హోటల్ నడువుతావా ఒక్కదానివి ?''

నిప్పు లేని పొగ

''పర్లేదు బాబుగారూ! 'లోగడ అలవా టైందిగా.''

''ఇక్కడ నీవల్లేమవుతుంది ?''

''ఆ హోటల్లో పన్జేసిన యిద్దరు పిల్లలూ యింకా ఈడనే వున్నారు. అళ్ళ సాయంతోటే. ''

''నీయిష్టం మాటరాకుండా చూసుకో'' అంటూ నాదగ్గర దాచుకొన్న డబ్బును ఆనాడే సీతాలు కిచ్చివేశాను.

''ఆడ..... హోటల్ పెట్టటమేమిటి ? మీ రంగీకరించటమేమిటి ?'' అని ఆనాడే రాజ్య లక్ష్మి నన్ను నిలదీసింది.

''పోనీలే. అది సవ్యంగా నడిస్తే నాలుగురాళ్ళు వెనకేసుకొంటుంది.''

''దానికి వెనకా ముందూ ఎవరున్నారని ఈ యావ.''

''దాని మామ లేడూ.''

''వాడెప్పుడో దేశంమీదబడి పోయాడుగా.''

''తిరిగి రాడని ఏముంది ?''

''బాగానే వుంది మీ సమర్థింపూ, దాని హోటల్ సంబడం !'' గొణుక్కుంటూ వెళ్ళి పోయింది రాజ్యలక్ష్మి.

గతాన్ని నెమరువేసుకొంటూ అన్యమనస్కంగా గేటు తీసికొని లోనికి అడుగు పెట్టిన నేను, అక్కడి దృశ్యాన్ని చూసి విభ్రాంతి చెంది అట్లాగే నిలబడి పోయాను. క్షణం క్రితం వరకూ అవి పులీ మేకలు. ఇప్పుడు కలిసి కబుర్లాడుకొంటున్నై. కుర్చీలో కూర్చొని వుంది రాజ్యలక్ష్మి. కాళ్ళ దగ్గర సీతాలు. రాజ్యలక్ష్మిలో ఇప్పుడు కాళీ అవతారం లేదు. ప్రసన్నంగానే వుంది ముఖం. ఏమిటో ఈ మిష్టరీ !

''అవునండమ్మగారూ; ఆ చచ్చినోడు మీద చెయ్యి ఏయబోయిండు. రచ్చించుకొనేదానికి వేరే దారి దొరక్క ఆ పాపిష్టి కూత కూసినాను. ఇంత ఆలోచన అపుడు రానేలేదు. దేవుడులాటి బాబుగారి మనసుగూడా బాధ పెట్టానంటే ఏటోలాగుండాది. నన్ను మన్నించండమ్మా.''

''అవునే; ఇట్లా ఎంత కాలం నెగ్గుకురాగల్వు తావ్'' రాజ్యలక్ష్మి ఊరడింపు

సీతాలు సిగ్గుతో తల దించుకోటం స్పష్టంగా చూశాను.

''ఆడొత్తున్నట్లు కబురందిందమ్మగారూ. ఒక వారంనాటికల్లా ఈడకే వత్తాడంట. అంతదనుకనే నాకీ యాతన.''

''ఎవరే; నీ మామా !''

అవునన్నట్లు పారిజాతం చెట్టులా తలూపింది సీతాలు.

ఆ ఇద్దర్లో ఎవరూ నా రాకను గమనించే స్థితిలో లేరు. పొడిగా ఒక దగ్గు దగ్గాను.

''మన్నించండి బాబుగారూ'' మరో మాటకు నాకు అవకాశం ఇవ్వకుండానే తలొంచుకొని పాక వైపు వెళ్ళిపోయింది సీతాలు.

''పాపం అది నీతిగలదేనండీ. ఏదో ఆపదలో వుండి అట్లా చెప్పాల్సొచ్చిందట. మీరూ ఏమీ మనసులో పెట్టుకోకండి. ఇప్పటికే అది చచ్చి సగమైంది ''

ఈయవల్సిన సలహా నిచ్చి రాజ్యలక్ష్మి లోని కెళ్ళిపోయింది.

నేనా మనసులో పెట్టుకొని కాళికా రూపం దాల్చింది ? ఉదయం నుండి నేను పడ్డ అవస్థ గుర్తుకొచ్చి ఒక్క క్షణం అక్కడే కూలబడి పోయాను. ●

వి.వి. ఎస్. ఆర్. విశాఖపట్నం.

జేబుదొంగ సినిమాలో నీలాలసింగిలో పాటలో మంజుల శోభన్‌బాబు కాలికి బూటు వుండగా— నమస్కరించుతుంది. అది హిందూ ఆచార ధర్మానికి విరుద్ధంకదా ?

అలాగెంతి, గిలగిల్లాడిపోయి, దొర్లి పరుగెత్తి పాటలు పాడడం—మీ హిందూ ధర్మశాస్త్రసమ్మతమేనా ?! మంజుల కూడా జోళ్ళు పైగా మేజోళ్ళొకటి వేసుకునే వుందిగా ఫర్వాలేదు సర్దుకుపొండి

టి. జి.; ఎస్. సిహెచ్. ఆర్. తొర్గాల.

ఏమండీ కె. రాగారు మీ వలె ఎంత మంది లౌ మేరేజెస్ విజయవంతం అవుతున్నాయండీ.

పెళ్లితో ప్రేమ కిటికీలోంచి ఎగిరి పోయింది అనుకునే వాళ్లవి తప్ప — ప్రయత్నిస్తే అందరివీ విజయవంతం అవుతాయి. జీవితాన్ని ఎలా గడపాలన్న తర్జన భర్జనలతో జీవితం కాస్తా ముగిసే ప్రమాదం వుంది అని గ్రహించాలి. చిన్న చిన్న ఆనందాలే — సంతోషంగా పెరుగుతాయని తెలుసుకోవాలి. ప్రతికూలాభిప్రాయాలను పెంచుకుని పంతాలకి పోవడం బలహీనతగానీ గొప్పదనం కాదని గుర్తించాలి. కలిసి బ్రతుకు పంచుకుంటూ ప్రయత్నించాలి కాని భారం చేసుకుందామని ప్రయత్నించకూడదు.

టి. ఆర్. కె. నాగాయలంక.

రచయితలకు కోపం, క్షణికోద్రేకం ఎక్కువ అంటారు నిజమా ?

రచయిత కేమిటి ? ఏ మనిషికైనా అవి ఉంటాయి.

బి. హెచ్. ఎస్. ఆర్. విశాఖ

డబ్బున్న వారికి గర్వం వుందంటారు. మరిమీరే మంటారు ?

వాళ్లకెందుకూ మధ్యన— గర్వం— డబ్బు ఎంత చంచలస్వభావం కలదో వాళ్ళకి తెలిసినంత యింకెవరికీ తెలియదంటాను.

ఎమ్. ఎమ్. విజయవాడ


ఆంధ్రప్రదేశ్‌లో 'జర్నలిజంలో స్త్రీలు' పేరు రాసినవ్యాసం బాగుంది. కాని వివర్లో మీ ప్రపాటలు చదువుతుంటే ఎంతో సంతోషం కొంచెం సిగ్గు కల్గాయి. మీ ధైర్యానికి థాంక్స్.

నిజం కనుక అంత నిర్భయంగా రాయగల్గాను. అదే అసత్యం అయితే— ఏ పక్కో అన్నం పెట్టినట్టు దొట్టుబట్టి చెప్పి చెప్పినట్టు చెప్పు నేదాన్ని ! కే. శే. ఖాసా దగ్గిర, శ్రీ గోరాశాస్త్రి దగ్గర తర్ఫీదు పొందిన నాకు ధైర్యం కాక హిపొటిజం ఎలావస్తుంది

కె. ఎస్. దిప్పకాయంపాడు

ఏమండీ, మీరంటే మగాళ్ల కెందుకండీ ఇంత కోపం ?

కోపం కాదది. ఉడుకుబోతుతనం. వాళ్ళ అంతరాంతరాలు, మర్యాద ముసుగులో, ఎవరికీ తెలియవని దాచుకునే పచ్చినిజం కొంచెం ఇంకా బెరుకు లేకుండా చెప్పేస్తానని.



ఉప్మాలో పరమాత్మ

దేవకోటైకు చెందిన వెంకటరామన్ అనే వో 27 కుర్రాడికి వాళ్ళమ్మ ఆపేక్షతో ఉప్మా వండి పెట్టిందట. ఆ ఉప్మా తిన్న తనయుడు అమ్మా అని, అంతతో ఆగక అబ్బా అని కూడా అంటూ మెలికలు తిరిగిపోయాట్ట. దాంతో అతన్ని ఆసుపత్రికి తీసుకువెళితే డాక్టర్లు అతని పొట్టను ఎక్స్‌రే తీసి నిర్ఘాంతపోయారట. అతని పొట్టలో ఒకటిన్నర అంగుళం పొడవున్న శ్రీకృష్ణ పరమాత్ముడు లోహ విగ్రహ రూపంలో ఉన్నాడట. పొట్ట కోసి, ఆ పరమాత్మను బయటపెట్టారట. ఆ విగ్రహం వెంకట్రామన్ తల్లి పూజ లోనిదట. అది ఉప్మాలోకి ఎలా వచ్చింది. వచ్చెనుపో ఆ వెంకట్రామన్ అంత విగ్రహా న్నెలా మింగేశాడు! అసలు ఉప్మా నమలేదా అనే ప్రశ్నలకు సమాధానాలేవు! మనకేం!!

ఫాలాక్షుని డైరీ

దొంగ మందుల బిల్లు

మధురలె పోస్టాఫీసుకు చెందిన వోతొమ్మండుగురు ఉద్యోగులు తమకనారోగ్యం వల్ల అయిన మందుల బిల్లులు కొన్ని ప్రభుత్వానికి దాఖలు చేశారట. అనుమానంతో ప్రభుత్వం విచారించి, దొంగ సరిఫికేట్లను యిచ్చిన త్యాగరాజన్, సుబ్రహ్మణ్యం, అబ్దుల్ రజాన్ అనే ముగ్గురు డాక్టర్లను, పుచ్చుకున్న తొమ్మండుగురు ఉద్యోగులను అరెస్టు చేశారట.


చట్ట ధిక్కరణ చెడుపే

మధురజిల్లాపూసిలంపట్టి గ్రామానికి చెందిన జగన్నాథన్ అనే అతని భార్య 23 ఏళ్ల పుణ్యవతి పురిటికి పుట్టింటికి వెళ్లిందట. భార్య లేనందువల్ల బొత్తిగా కాలక్షేపం లేక, ఏం తోచక జగన్నాథన్ ధన్‌మని కరుప్పాయి అనే వో అమ్మాయిని రెండవ పెళ్లి చేసేసుకుని ఎంచక్కా కాపురం ప్రారంభించాడట. పుట్టింట్లో ఉన్న పుణ్యవతికీ విషయం తెలిసి, వెంటనే కోర్టులో ఫిర్యాదు చేసిందట. కోర్టు విచారించి జగన్నాథన్‌కు ఆర్నెల్ల కఠిన శిక్ష, కరుప్పాయి తలిదండ్రులకు, ఆ వివాహాన్ని ప్రోత్సహించిన మరో అయిదుగురికి పదిహేనేసి రోజులు జైలు శిక్ష విధించిందట. తాళి కట్టించుకుని, కొన్నాళ్ళు కాపురం చేసిన కరుప్పాయి బతుకేమవ్వాలి పాపం!

కక్షలతో ఇద్దరి మరణం

ఖమ్మం జిల్లా వెంకటాయపాలానికి చెందిన పర్సా్రరు లక్ష్మీనారాయణ అనే ఆయన యింటి

కుటుంబము అంతటికి 2 ఫోస్‌ఫోమిన్ టానిక్కు వలన ఆరోగ్యము కలుగును



ఫోస్‌ఫోమిన్ ఐరన్

స్త్రీల కోసం ఐరన్ టానిక్

శరీరములో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అదనంగా ఐరన్ సమకూర్చి, శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలో బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి. అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి అలసటను దూరం చేస్తాయి. స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రధమ టానిక్—ఫోస్‌ఫోమిన్ ఐరన్.



ఫోస్‌ఫోమిన్ విటమిన్

కుటుంబము అంతటికి విటమిన్ టానిక్


పండ్ల రుచిగల టానిక్. ఆహారాన్ని హరించేందుకు మేలైనది. దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని సమకూరుస్తాయి కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్—ఫోస్‌ఫోమిన్ విటమిన్.

ఫోస్‌ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

TsT® SQUIBB® SARABHAI CHEMICALS LTD/ ®ఇ ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు ఏప్పుం కీని తైపెన్స్‌డు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.

Shilpi SC 4A/75 (e)

ఏ పైరుకైనా
సక్రమమైన పోషణకు–సమృద్ధిమైన పంటలకు
సుఫల 15:15:15 + యూరియా



"మార్కెటింగ్ విభాగము"


ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.

(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఆంధ్ర ప్రదేశ్ రీజనల్ ఆఫీస్

5-10-173 ఫతేమైదాన్ రోడ్ హైదరాబాద్-500 004

kiron-FCI-1



అమృతాంజన్ ఇన్‌హేలర్, ముక్కు దిబ్బెడ, ముక్కు కారుడు, తలలో చలికి వెంటనే ఉపశమనం కల్గించి శీఘ్రంగా నివారిస్తుంది. ఎందుకంటే ఇందులో జలుబులను శీఘ్రంగా నివారించి వెంటనే ఉపశమనం కల్గించే ఔషధాలు ముఖ్యమైనవి ఐదు చేరివుండడం చేత చేతిలో ఎప్పుడూ అనువుగా ఒక అమృతాంజన్ ఇన్‌హేలర్‌ను పెట్టుకోండి!

అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చ్ రోడ్డు
మద్రాసు 600 004

SAA/AM/1939 TEL

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1. 'దైవదర్శిని' :— ఇందు దైవాన్ని పొందిన వారు, జీవితం వృధా కాకుండా బాగుకి, బాధల విముక్తికి, వారి ప్రియ శిష్యులకు చెప్పిన అనేక దివ్య దైవ రహస్యాలున్నాయి. వెల రు. 10.00
2. 'రసికప్రియ కథలు' :— చదివిన కొలదీ చదవాలనిపించే మధురమైన 70 శృంగార కథలు. అవి గుర్తుకొచ్చినప్పుడల్లా ముసి ముసి నవ్వులు తెప్పిస్తాయి. వెల. రు. 5—00.
3. 'అద్భుత హాస్య కథలు' :— ఈ పుస్తకంలో బ్రహ్మాండంగా నవ్వు పుట్టించే చిన్నకథలు కొన్ని వందలున్నాయి. నవ్వి, నవ్వించటానికి ఉపయోగం. వెల. రు. 5—00.
4. 'చేతి పనులు' :— చిన్న పరిశ్రమలకు, సర్దాకి, సంపాదనకు మీ కిష్టమైన ఎన్నో రకాల సరుకులు సులభంగా ఇంట్లో తయారుచేసుకునే విధానాలు ఇందుగలవు. వెల. రు. 5—00.
5. 'మంత్రశక్తి' :— మీ కోర్కెలు నెరవేర్చుకోటానికి వివిధ మంత్రాలు, వాటి అద్భుత రహస్యాలు, సాధనమార్గాలు ఈ పుస్తకంలో పేర్కొనబడినవి. వెల రు. 5—00.
6. 'జీవిత రహస్యాలు' :— మీ దాంపత్యజీవితాన్ని సం పూర్ణ ఆనందమయం చేసుకోవడానికి అనేక దివ్య కామసూత్రాలు ఇందు కలవు. మీరు చదువదగినది. వెల. రు. 5—00.
7. 'యువతి' :— స్త్రీలను గురించి యువతీ యువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహల విషయాలు గలవు. అందరూ చదువదగినది. వెల: రు. 5—00.
8. 'సంతానము' :— కామసుఖాలు అనుభవించుచు కూడా అవసరంలేనప్పుడు గర్భం రాకుండా అవలంబించదగు 60 సులభ మార్గాలు పేర్కొనబడినవి. వెల: రు. 5— 00.
9. 'మీ స్వప్న ఫలాలు' :— 3 వేల స్వప్నఫలితాలు 12 వేల వివరాలతో డిక్షనరీలాగ ఇవ్వబడ్డాయి. గూడార్థాలలో ఉండే మీ స్వప్న ఫలాలను సులువుగా తెలుసుకోవచ్చు. వెల. రు. 5.00
10 'మానసిక శక్తులు' :— మీలోని ఆకర్షణశక్తి, ఆత్మశక్తి, దివ్యదృష్టి, మెస్మరిజం, హిప్నాటిజం, ఇంకా అనేక మహత్తరశక్తుల వివరాలు, వాటిసిద్ధికి సాధనరహస్యాలు ఉన్నాయి. రు. 5.00

వీటి రచన: ఎ. ఎస్. మూర్తి, ఎం.ఏ. ఒకే పుస్తకం కావలసిన వారికి పోస్టు ఖర్చు రు. 2.00 అదనం. ఏ రెండైనా లేక అంతకు మించి కొనేవారికి పోస్టు ఖర్చులు ఉచితం.

దేశసేవ ప్రచురణలు, అశోకనగరు, ఏలూరు-2.

(ఆంధ్ర)కు వ్రాస్తే మీకు కావలసిన పుస్తకాలు వి. పి. పోస్టుద్వారా పంపబడును.

ఘాలాకుని డైరీ

మీద మొన్న నాలుగో తేదీ కుబుంచిక కృష్ణమోహనరావు అనే ఆయన మరో యిరవై మందితో దాడి చేసి, చేతికందిన వారినందరినీ గొడ్డళ్ళతోనూ కర్రలతోనూ గాయపరచారట. అదే రోజున కుంబక లక్ష్మీనారాయణ అనే ఆయన వో నలభై మందిని, ఆయుధాలను తీసుకుని పర్చూరు ఆదినారాయణ అనే ఆయనింటిమీద దాడి చేసి, అందినవారినందర్నీ గాయపరచారట. పర్చూరు లక్ష్మీనారాయణ, ఆదినారాయణ లిద్దరూ ఆసుపత్రిలో చనిపోయారట. మరో డజనుమంది మాత్రం గాయాలు తీవ్రంగా తగిలాయట.

అభివృద్ధి చెందని వైద్యశాస్త్రం

వైద్యం యింత జామ్మని పెరిగిపోయి, సాదా మానవుడికక్కూడా యిట్టే అందిపోతోందని, వైద్య సౌకర్యాలు పల్లెలకక్కూడా విరివిగా పాకాయని మనం ఆనందించుతున్నాం (అవునా!) కాని క్షయరోగం వంటి రోగాలకు యింకా సరియైన చికిత్స అందటం లేదని, దేశంలో ఎంత లేదన్నా షడి లక్షల మంది క్షయరోగులు వున్నారని, యీ సంఖ్యకు వైద్య సదుపాయం అందనే అందటం లేదని, ఢిల్లీ క్షయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు డింగ్లీ అన్నారట! రియల్లీ!!

అప్పులు చేసిన హత్య

మద్రాసు అంబత్తూరుకు చెందిన 39 ఏళ్ళ కణ్ణాన్ అనే యువకుడు శక్తివంచన లేకుండా దొరికిన మేర వూరంతా అప్పులు చేసి, అవి తీర్చ లేక, వేరే పథకం ఏమీ లేక 75 ఏళ్ల తన అమ్మమ్మ నిద్రపోతుండగా ఆమెను సమీపించి కాళ్ళు చేతులూ మంచానికి కట్టేసి గుడ్డతో ముఖం మూసేసి, కత్తితో ఆమె శరీరంలో పది కొండు సార్లు పొడిచి, ఆమె చనిపోయాక ఆమె వంటి మీద బంగారు నగానట్రా తీసుకు పారిపోయాడట. ఈ కేసు పోలీసులు కూపీలాగి కణ్ణాన్ని పట్టేశారట. కణ్ణాన్ హత్యచేసినరాత్రి ఆ యింటిలో పాపమా వృద్ధురాలొక్కతే వుందట.

స్కూళు మూసేస్తే నిరుద్యోగం పోతుందా

ఉపాధ్యాయులలో (ట్రయినింగు అయిన వారని తాత్పర్యము) నిరుద్యోగులు ఎక్కువవుతున్న కారణంగా తమిళనాడులోని ఉపాధ్యాయ ట్రయినింగు స్కూళ్లను వో మూడేళ్లపాటు మూసి ఉంచ ఆలోచిస్తున్నట్లు ఆ రాష్ట్రతత్సంబంధ మంత్రి శ్రీ నెడుంజెళియన్ అన్నారట. ఇప్పటికి పన్నెండు వేల సెకెండరీ గ్రేడు టీచర్లు 'ఉద్యోగాలోయ్' అని కూర్చున్నారట. బాగుందికానీ ట్రయినింగు స్కూళ్లు మూసేస్తే ఆ స్కూల్లోని ఉపాధ్యాయులు ప్లస్ చేరదల్చుకున్నవారూ అంతా తడిసి మోపెడుమంది నిరుద్యోగులవ్వరా? అన్‌ట్రయిన్డ్ వాళ్ళు మాత్రం నిరుద్యోగుల లిస్టులోకి రారా! అవునా!! వాస్తవన్ందాన్!

మీ తల్లిఇచ్చిన సలహాను నమ్మండి



మీ పాప ఏడ్చినపుడు,
మీ అమ్మమ్మ చెప్పినట్లుగానే,

వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్

వాడమని చెప్పుతుంది.

100 ఏళ్లుగా మాతృలోకం విశ్వసించినది



OPCM-I 75 TEL

రూ 800 బహుమతి కథ

ప రి ధి

(గత సంచిక తరువాయి)

4

ఆశ్వీయుజ మాసంలో లక్ష్మి పెళ్లి ఏ లోపం లేకుండా జరిగింది అల్లుడికి ఏదైనా వస్తువు రూపంలో ఇవ్వాలని శివరామయ్య చాలా అనుకున్నాడు. అలక పానుపుపైన అల్లుడిని ఏమన్నా కోరుకొమ్మని అడిగాడు.

"నేను అలగిందే!' అని కొట్టి పారేసాడు రఘు

"కనీసం మా ముచ్చటకోసం అడుగు బాబూ" అన్నాడాయన. అల్లుడి మంచి తనంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఆయనకి తెల్లని కాకులుకూడా ఎక్కడో ఉండకపోవు అనిపించింది ఆక్షణాన.

"ఆయన సంతోషంకొద్దీ యిస్తున్నప్పుడు తప్పులేదు. మామగారు తండ్రితో సమానం అడుగు" అని సుబ్బారావు వియ్యంకుడిని సమర్థించాడు

"నాకు వదు బాబూ అంటే వినరేం" అన్నాడు రఘు విసుగ్గా.

"అడగండి బావగారూ!" నరసింగరావ్ కోరాడు.

"ఓ చిన్న విమానం కావాలి"

"నీ చిన్న విమానం కోరిక నా శక్తి కంటె పెద్దది బాబూ!" అన్నాడు శివరామయ్య నవ్వుతూ.

"పోని ఓ బెంజ్ లారీ."

"ఏమిట్రా పెద్దవాళ్లతో ఆ వేళాకోళం" రఘుని తండ్రి మందలించాడు.

"ఆయనసలే ఇంత ఖర్చుపెట్టి పెళ్లి చేసారుకదా! ఇంకా ఇవన్నీ ఏమిటి నాన్నా?"

"వద్దంటే ఇప్పుడే ఇవ్వను. అమ్మాయిని



బ్యాలట్ కోసం వేస్తున్న
దీపావళి సీరియల్ కథ




డిపీస్
ప్రతిపైసా
ఆదాచేసేందుకు
గృహిణుల ఇబ్బందులు డిపీస్‌కు తెలుసు. ఓ పక్క ధరలు ఆకాశాన్నంటుతుంటే, రుచిగల పదార్థాలు ఆదా అయిన తీరులో తయారు చేసి వడ్డించడమెలా అన్నది వారికి రోజూ ఎదురయే సమస్య. దీనికి పరిష్కారమేమిటో డిపీస్‌కు తెలుసు!
అనుకోకుండా అతిథులు వస్తే వారికి సీసాలలో బిగింపబడ్డ పానీయాలను అందించకండి. వాటి ఖరీదు ఎక్కువ; పైగా ఫ్రిడ్జ్‌లో బోలెడు చోటును ఆక్రమిస్తాయి. వాటికి బదులుగా డిపీస్ స్క్వాష్‌తో విందు చేయండి. మంచి రుచిగల ఆరు రకాలు...లెమన్ స్క్వాష్, లెమన్ బార్లీ, మేంగో స్క్వాష్, పైన్ ఆపిల్ క్రష్, ఆరెంజ్ స్క్వాష్ మరియు లైమ్ జ్యూస్ కార్డియల్. ప్రతి ఒక సీసా స్క్వాష్‌తో పుష్టినీ, తాజాదనాన్నీ యిచ్చే 15 గ్లాసుల పానీయం తయారవుతుంది. ఫలితంగా మీ డబ్బు ఆదా అవుతుంది—రుచి పచి లేనివి యిచ్చామేమో నన్న బాధా మీకుండదు.
భోజనం తర్వాత, ఫలహారానికి కూడా డిపీస్ సమకూర్చేవి, ప్రకృతి సమకూర్చే వాటిని మించినవే మరి. డిపీస్ జెల్లీ క్రిస్టల్స్ తాజా పండ్ల రుచి గలవి. సంవత్సరం పొడుగునా దొరుకుతాయి.
పళ్ళు వచ్చే కాలంలో, చెట్లపైనే పండిన పళ్ళతో డిపీస్ జామ్స్ తయారు చేయబడతాయి. అందరూ మెచ్చే రుచిగల 8 రకాలు దొరుకుతాయి—ఏప్రికాట్, మామిడి, మిక్స్‌డ్ ఫ్రూట్, అనాస, రాస్ప్‌బెర్రీ, స్ట్రాబెర్రీ, గోవా జెల్లి, ఆరెంజ్ మార్మలేడ్.
అవును మరి! డిపీస్ టొమాటో కేచప్, సాస్ కూడా అప్పుడే కోసిన మధురమైన రుచిగల టొమాటోలతో తయారవుతుంది.
Dipy's
RASPBERRY JELLY CRYSTALS
ORANGE SQUASH
ROSE SYRUP
BAKED BEANS
Dipy's LIVE HAPPY FOODS
డిపీస్ సమకూర్చే రకరకాల
ఆహారపదార్థాలను వాడండి—వాని రుచిని మర్చిపోలేరింక!
Interpub/HL/11/75 Tel

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17.

గృహిణులకు శుభవార్త!
కరెంటు కవ్వం
5 నిముషములలో వెన్న తయారు
నెలకు 5 పైసలు కరెంటు ఖర్చు
ధర రు. 250 మాత్రం
తయారీ దారులు :
సోనో విజన్,
ఏలూరురోడ్, విజయవాడ-2.

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

నవ్య ప్రయోగం, అంగము చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.
డా. దేవర, ఫోన్: 551, వార్పాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి : 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17

సంపూర్ణమైన ఆనందమునకు
22.CT. బంగారు కవరింగ్

శ్రీ శ్రీనివాస
ఆభరణములు
నమ్మకమైనవి. మన్నిక గలవి.
శ్రీ శ్రీనివాస గోల్డు కవరింగ్ వర్క్సు (REGD)
మచిలీపట్నం-1 ఎ.పి. (ఇండియా).

ప రి ధి

మీ యింటికి పంపేటప్పటికి, కాస్త కాలు చెయ్యి, కూడదీసుకొని కొంటాను. అందుకని నీక్కావలసిందేదో అడుగు'' అన్నాడు రాజీగా శివరామయ్య.

రఘు ఆలోచించాడు. చాలా రోజుల్నుంచి అతనికి మోటార్ సైకిల్ కొనుక్కోవాలని ఉంది. అది మగవాడన్నవాడికి ఉండాల్సిన వాహనం అని అతని నమ్మకం. మగవాడన్న వాడికి మోటార్ సైకిల్తోపాటు వెనక కూర్చోపెట్టుకోడానికి ఓ మగువ కావాలి. ఆ మగువ మనసైన మగువ కావాలి. అందుకని పెళ్ళయ్యాక కొనుక్కుందామని మానేసాడు. హఠాత్తుగా బ్రేకులు వేస్తుంటే వెనకాతల కూర్చున్న శాల్తీ వచ్చి తన్ను గట్టిగా వాటేసుకొంటుంటే, కౌగిలింత ఒక్కటికి ఒక్కో రూపాయి చొప్పున లెక్కవేసుకున్నా, మోటార్ సైకిల్‌కి ఖర్చుపెట్టిన డబ్బు కిట్టుబాటవడమే గాకుండా, రెండేళ్లు తిరిగే సరికి లాభాలు వచ్చి పడ్తాయి. అందుకని "మోటార్ సైకిల్" అని రఘు తన కోరిక చెప్పాడు.

"ఏమండోయి బావగారూ! మావాడు అడిగేశాడు. మీరు కొనక తప్పదు. మీరు కొనకపోతే మావాడికి కోపం వస్తుంది. అసలే పెంకి ఘటం'' హెచ్చరించాడు సుబ్బారావు.

"మీరు మమ్మల్ని మరీ తీసిపారేస్తున్నారు. విమానాలు, లారీలు ఇవ్వలేకపోయినా మోటార్ సైకిల్ కొనివ్వలేకపోం. బావగారూ! మీరింక అలకపాన్పు దిగండి. మీ యింటికి మా చెల్లెలు, మోటార్ సైకిల్ ఒకేసారి వస్తాయి'' అన్నాడు నరసింగరావ్.

"మీ చెల్లెల్ని మీరు పంపించడం విషయంలో నాకే అనుమానం లేదు'' అన్నాడు రఘు హాస్యంగా.

"అంటే మీకు మోటార్ సైకిల్ విషయంలోనే అన్నమాట అనుమానం ఉంది. మోటార్ సైకిల్ మేం కొనిచ్చాకే మీరు మా చెల్లెల్ని రానిద్దురుగాని'' అన్నాడు నరసింగరావ్ కొంచెం తీవ్రంగా.

"బావుంది. అల్లా అంటే, మీ ముద్దుల చెల్లెలు మీ యింట్లోనే ఉండిపోతుంది. నేను పెళ్లి చేసుకుంది అందుకా?'' హాస్యాలు శ్రుతిమించుతున్నాయని గ్రహించి. "హాస్యాలు చాలుగాని లేవరా రఘూ'' అన్నారు

జరిగినకథ 1: నరసింగరావ్, లక్ష్మిలు అన్నపూర్ణమ్మ శివరామయ్యల సంతానం. పినమామగారి కూతురు నర్సమ్మ వచ్చినప్పుడు అంటీ అంట నట్టుంటుంది అన్నపూర్ణ. ఇల్లు నడిపే మగవాడు — చాకిరీచేసే ఆడదాని తల్లిదండ్రులు, తోబుట్టువులు — వారి కుటుంబాలు మాత్రమే బంధువులని, ఇపుడు మామగారు లేరు కనుక నర్సమ్మ బంధువు కాదని తెగేసి చెప్తుంది అత్త లక్ష్మమ్మతో అన్నపూర్ణ. నరసింగరావ్ సుభద్రలు ప్రేమించి పెళ్లి చేసుకుంటారు. లక్ష్మి వివాహం జూనియర్ ఇంజనీర్‌గా పని చేస్తున్న రఘుతో నిశ్చయమౌతుంది.

సుబ్బారావు.

అప్పగింతల సమయంలో అన్నపూర్ణమ్మ దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. "మీరు, నేను మనవాళ్లను వదిలేసుకొని రాలేదా? అల్లాగే లక్ష్మిను. మంచిచోటుకు వెళ్తోంది మీరు బాధపడకూడదు'' అంది సుభద్ర.

"అమ్మా! మీకు తెలియదని కాదు. పెళ్లయితే ఆడపిల్ల మీ యింట్లోంచి వెళ్లిపోతోంది అనుకోకూడదు. అల్లుడనే కొత్త సభ్యుడు మీ కుటుంబంలోకి వస్తున్నాడు అనుకోవాలి. అల్లుళ్ళు, కోడళ్లు కుటుంబ పరిధిని పెంచుతారేగాని తగ్గించరు'' అని ఓదార్చాడు సుబ్బారావు.

"ఆడపిల్లను కన్నవారి బాధ ఈ సమయంలో.........''

"నేను కాదనడం లేదు. అయినా పరీక్షలయ్యేవరకు అమ్మాయి యిక్కడే ఉంటుంది. మూడు నిద్ర లవగానే వెనక్కి వచ్చేస్తుంది. ఆడపిల్లలు పెళ్లయి తల్లిదండ్రుల్ని వదిలేస్తే మొగపిల్లలు ఉద్యోగరీత్యా వదలి వెళ్తారు. అంతే తేడా. కణ్వుడంతటి వాడు శకుంతల అత్తవారింటికి వెళ్తుంటే బాధపడ్డాడు. మీరు బాధపడటం సహజమే. కాని మీరు బాధపడ్తే అమ్మాయి బెంగపెట్టుకొంటుంది. అందుకనే ఇంతగా చెప్పాను.''

అన్నపూర్ణమ్మ కళ్లు తుడుచుకొంది. కూతురు చేతులు వియ్యపురాలి చేతిలో పెట్టి నమస్కారం పెట్టి "సింహానికి దీనికి పన్నెండేళ్లు తేడా. అందుకని లక్ష్మికి చాలా గారాబం

సువర్ణ సుందరికి సుగంధ చందనం

గోకుల్ సాంటాల్ పౌడరును మీ శరీర మంతా వాడండి. మీరు ఇంతవరకు కానని సుగంధ చందన సువాసనను అనుభవించండి.



గోకుల్
సాంటాల్ టాయలెట్ పౌడరు

తయారీలు :
టి.యస్.ఆర్. &
కంపెని, మద్రాసు
మద్రాసు - 600089

ADWAVE-TSR-335 TEL

ఆంధ్ర మరియు తెలంగాణా ప్రాంతాలకు ఏజంట్లు:
మెస్సర్స్: ట్రేడ్ ప్రొమోటింగు కార్పొరేషన్, పి. బి. నెం. 711
లబ్బీపేట P. O., విజయవాడ – 10.

హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగరాలకు ఏజంట్లు:
మెస్సర్స్: సోమ & సన్సు,
27, హైదర్ బస్తీ, సికింద్రాబాద్.

ర్గింది మా అమ్మాయిని నెత్తికెక్కించుకో అని చెప్పను కాని...''

వియ్యపురాలు నవ్వి "నా కూతురు మరో చోట కాపురం చేస్తోందన్న విషయం నాకు గుర్తుంటుంది వదినగారూ! దాన్ని దానత్త గారు ఎల్లా చూడాలని కోరుకొంటానో మీ అమ్మాయిని అల్లా చూసుకొంటాను. సరేనా! అయినా లక్ష్మి ఇప్పుడు కాపురానికి రావటం లేదుకదా!'' అంది.

5

అత్తవారింటినుంచి సంక్రాంతికి ఆహ్వానం వస్తుందనుకున్న రఘుకి తన మామగారు ఏక్సిడెంటయిపోయారన్న టెలిగ్రామ్ అందింది. కబురు వినగానే రఘు విశాఖపట్నం వెళ్ళాడు. లక్ష్మి రఘుని చూడగానే బావురు మంది. ఆత్మీయుల్ని చూడగానే దుఃఖం పెల్లుబుకుతుంది. పెళ్ళిలోను తరువాత దీపావళికి మాత్రమే చూసిన రఘు, లక్ష్మికి అత్యంత ఆత్మీయుడయ్యాడు. రఘు లక్ష్మిని దగ్గరకు తీసుకొని ఓదార్చాడు. "బాగా చదువుకో లక్ష్మీ! పరీక్షలు దగ్గరకి వస్తున్నాయికదా! చదువులో ఎల్లాంటి దుఃఖాన్నైనా మరిచిపోవచ్చు'' అన్నాడు రఘు.

అన్నపూర్ణమ్మ మూలగదిలోంచి బయటికి రాలేదు, అన్ని రోజులు సుభద్రే అన్ని పనులు చూసుకొంది. నరసింగరావ్ శాస్త్రోక్తంగా కర్మచేసాడు. దానాలదగ్గరకువచ్చేసరికి అందరు గోదానం చెయ్యాలన్నారు. అన్నపూర్ణమ్మ కూడా చెయ్యమంది సుభద్ర మాత్రం "మనం ఓయాభై పెట్టి ఆవును కొన్నట్టు, అదిమనం దానం చేసినట్టు నటిస్తే, అది దానం పుచ్చుకున్న బ్రాహ్మడు మళ్ళీ దాన్ని మనకు ఆవును అమ్మినవాడికి ముప్పైకి అమ్మేస్తాడు. ఎందుకీ నాటకం? నిజంగా మనం ఓ రెండు మూడొందలు ఖర్చుచేసి ఆవును కొని దానం చేసి, ఆ బ్రాహ్మడు దాన్ని ఉంచుకొని, దాని పాడి అనుభవిస్తే ఆ దానానికి అర్థం ఉంటుంది. అల్లా ఇష్టం లేకపోతే బ్రాహ్మడి చేతిలో ఓ పదో పదిహేనో పెట్టి దండం పెట్టండి'' అంది.

"అల్లాగ చేస్తే పెద్దయ్యోరి ఆత్మ కట్టుమెట్టుకోదా!'' అన్నాడు ఆవును అమ్మినట్టు నటించడానికి వచ్చిన గౌరవాడు.

"చచ్చిపోయినవాళ్ళ ఆత్మకోసం, ఇల్లాంటి అబద్ధపు పనులు చెయ్యటం నాకిష్టం లేదు'' అంది సుభద్ర.

ప రి ధి

నరసింగరావ్‌కి సుభద్రమాటే నచ్చింది. అన్నపూర్ణమాట వినలేదు. తన చేతిలోంచి పెత్తనం సుభద్ర తీసుకొంటున్నట్టు తనకు తెలియజెప్పటానికి సుభద్ర ఈ సందర్భాన్ని వాడుకుందని అన్నపూర్ణమ్మకి అవగాహన యింది. అందుకని అన్నపూర్ణమ్మ మరి మాట్లాడలేదు.

రఘు తిరిగి వెళ్ళిపోతూ "బాగా చదువు లక్ష్మీ! పరీక్షలయిపోగానే హైదరాబాద్ వద్దూగాని మీ అమ్మగారిని కొంచెం బాధ మరిచిపోయేవరకు కనిపెట్టుకొని ఉండు'' అని లక్ష్మితో చెప్పాడు.

నెల తిరక్కుండానే ఇంట్లో చాలా మార్పులు వచ్చాయి కొన్ని అడ్డుగోడలు వచ్చాయి. మనుషులు కుర్చీలు బల్లలు స్థలాలు మారాయి. నరసింగరావ్ తండ్రి, ప్రేమగా వాడుకొంటూ వచ్చిన వస్తువులు పాత వస్తువుల పేరుతో అటకలకెక్కాయి. లక్ష్మికి అన్నపూర్ణమ్మకి కలిసి ఒక గది కేటాయింపబడింది. సగం భాగం అద్దెకివ్వబడింది.

తల్లి రాత్రిళ్ళు ఉండి ఉండి ఏడ్చేది. ఆ ఏడ్పుతో లక్ష్మి చదువు సాగేది కాదు. పరామర్శకెవరైన వచ్చినప్పుడల్లా మాను తున్న గాయం కెలుకుతున్నట్లయ్యేది. కూతురి పరీక్షలు దగ్గర పడుతున్న కొద్దీ అన్నపూర్ణమ్మ గుండె దిటవు చేసుకొని ఇంట్లో పనులు చెయ్యటం, మనవడితో కబుర్లు చెప్పటం మొదలు పెట్టింది. దానివల్ల లక్ష్మి చదువుమీద శ్రద్ధ చూపించటానికి అవకాశం కలిగింది.

పరీక్షలన్నీ లక్ష్మి బాగానే వ్రాసింది. ఫస్టుక్లాసు రాకపోయినా పాస్ కాకపోను అనుకొంది. అన్నని, వదిన్ని మేనల్లుడిని వదిలి వెళ్ళాలంటే బాధగానే ఉన్నా చవిమాడబోయే కొత్త అనుభవాలకోసం మనస్సు ఉరకలు వేస్తోంది.

6

చి. నరసింగరావ్‌కి,

చి. సౌ. లక్ష్మి పరీక్షలు అయిపోయాయని తెలిసింది. కనుక కోడల్ని తీసుకొనివచ్చి ఇక్కడ దింపవలసింది. ఇక్కడ కొన్నాళ్ళుంచుకొని హైదరాబాదు పంపిస్తాం.

ఇట్లు,
సుబ్బారావు.

నరసింగరావ్ చదివి వినిపించిన ఉత్తరం విని అన్నపూర్ణమ్మ "మంచిరోజు చూసి అమ్మాయిని అత్తవారింట్లో నువ్వా నీ పెళ్ళాం వెళ్ళి దింపిరండి'' అంది

నరసింగరావ్ స్టెయిన్‌లెస్ స్టీల్ గిన్నెలు, పళ్ళాలు, బట్టలు కొన్నాడు. సుభద్ర లడ్డూలూ, జిలేబీలు చేయించింది. మంచం పరుపు కొనుక్కోమని చెల్లెలి చేతిలో ఓ ఐదువందలుంచాడు. ప్రయాణం రెండ్రోజులుగా ఉందనగా రఘు దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

డాక్టర్ నరసింగరావ్ గారికి,

మోటార్ సైకిల్ మాట మర్చిపోయి ఉండరని అనుకుంటున్నాను. మూడువేలా అయిదు వందలు మీ చెల్లెలి చేతికిచ్చే పంపవలసింది. జావా కొనుక్కుంటాను.

ఇట్లు భవదీయుడు,
రఘు

"గుర్రమా? లొట్టిపిట్టా?"

మధ్య ఆసియా రిపబ్లిక్ తుర్క్మెనియాలో లెనిన్‌గ్రాడ్ శాస్త్రవేత్తలు జరిపిన తవ్వకాలు మధ్య ఆసియాలో మొదట మచ్చికయిన లాగుడు జంతువు గుర్రమా, లొట్టిపిట్టా అని చరిత్ర కారుల్ని ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యను పరిష్కారం చేశాయి. లొట్టిపిట్టేనని స్పష్టమయింది. క్రీస్తుపూర్వం 3 వేల సంవత్సరాల నాటి సంస్కృతి వర్ధిల్లిన పొరలలో దాని ఎముకలు దొరికేయి. ఆ నాటి పొరలలో మచ్చికయిన గుర్రాలవి కాని, గాడిదలవి కాని పెరిలి కూడా కనబడలేదు.

లెనిన్‌గ్రాడ్ పురాతత్వవేత్తలు ఓర్పుతో కొన్ని ఏళ్ళపాటు జరిపిన కృషి మరో విషయాన్ని వెలుగులోకి తెచ్చింది. సోవియట్ భూ భాగంలో 5 వేల ఏళ్ళ క్రితంనాడున్న పెద్ద జనావాసం అక్కడుండేదని వారు కనుక్కొన్నారు. కంచు, వెండి పాత్రలు, అద్భుత జీవాల బొమ్మలు, దేవతల బొమ్మలు సమాధులలో దొరికేయి. జంతువుల ఎముకల మీదా, బొమ్మల మీదా ఏవో సంకేతాలు కనిపిస్తున్నాయి. అవేమిటో యింకా తెలియలేదు.

ఆ ఉత్తరం చూడగానే నరసింగరావ్ తన నెత్తిమీద ఎవరో సుత్తితో కొట్టినట్టు దిమ్మెరబోయాడు. అతనా విషయం మర్చిపోయాడు. చెల్లెల్ని అత్తవారింటికి పంపడానికిగాను ఇప్పటికే వెయ్యి రూపాయలు ఖర్చు చేసాడు. మరో మూడు వేల అయిదు వందలు కావాలి!

"ఏమిట్రా ఆ వుత్తరం?" అని అన్నపూర్ణమ్మ అడిగింది.

"రఘు ఉత్తరం వ్రాసాడు. పెళ్ళిలో అలకపాన్పు మీద కొంటామన్న మోటార్ సైకిల్ విషయం గుర్తు చేసాడు"

"అవును. అప్పుడు అమ్మాయిని పంపేటప్పుడు కొంటామని అన్నాం. ఇప్పుడు కొనడమే మర్యాద."

"అలకపాన్పు అనేది ఓ ముచ్చట. తమాషాను దాన్ని సీరియస్‌గా తీసుకొంటే ఎలా?" అంది సుభద్ర.

'మరే" అన్నాడు నరసింగరావ్.

"తమాషా ఏమిట్రా! అతను వద్దు మొఱ్ఱో అంటుంటే మీరే అడగమని బలవంతపెట్టి, ఇప్పుడు తమాషా అంటే ఎల్లా?"

"అతను అడిగినప్పుడు తమాషాగానే అడిగాడు అనుకున్నాను"

"అల్లా అని మానేస్తే అతనికి కోపం రాదూ!"

"కోపంవస్తే ఏం చేస్తాడుట. లక్ష్మిని మనింట్లోనే ఉంచేస్తాడా? ఉంచనీ! లక్ష్మి మనకేం బరువా?"

"మనింట్లో ఉంచుకోడానికే దానికి పెళ్ళి చేశామా? అప్పుడు ఇస్తామని ఇప్పుడు ఇవ్వకపోతే ఏం మర్యాదా?"

"అయినా ఇస్తానన్నది మావగారు. ఆయనే లేరు ఇప్పుడు" అంది సుభద్ర కళ్ళించుకొని.

"అన్నయ్య మాత్రం పౌరుషానికి పోలేదా? విమానాలు, లారీలు ఇవ్వలేమేమోగాని మోటార్ సైకిల్ కొనలేకపోం అని అనలా?" అంది లక్ష్మి కోపంగా.

"అప్పుడే మొగుణ్ని వెనకేసుకొస్తున్నావే" అంది సుభద్ర నవ్వడానికి ప్రయత్నిస్తూ.

"నువ్వు వేసుకొని రావడంలా? అల్లాగే నేనూను" అంది లక్ష్మి.

"ఇప్పటికే మీ అన్నయ్య ఓ వెయ్యి ఖర్చు వడ్డారా! మరో మూడ్నాలుగు వేలంటే మాటలా! నువ్వే ఆలోచించు" అంది సుభద్ర.

"ఇవన్నీ ఆరోజన మాటిచ్చిన రోజున అనుకొని వుండాల్సింది. ఇప్పుడనుకొని ఏం ప్రయోజనం? సింహం! చూడు! మీ నాన్నగారి ఇన్సూరెన్సు డబ్బుంది కదా! అందులోది ఖర్చుపెట్టు" అంది అన్నపూర్ణమ్మ చివరి మాటగా నరసింగరావ్‌తో.

"ఆ పదివేలు నీ పేరుమీద వేద్దామనుకుంటున్నానమ్మా! నీపేర్న కొంత డబ్బుంటూ ఉండటం మంచిది కదా!" అన్నాడు తెలివిగా నరసింగరావ్.

"ఇన్సూరెన్సు డబ్బు దానికియ్యి ఇంట్లో సగభాగం అద్దెకిచ్చామా? దాని మీద అద్దె నెలనెలా నాకియ్యి నేనుకూడా పోయాక ఇల్లు నువ్వు తీసుకో. ప్రావిడెంట్ ఫండ్ ఎల్లాగో నీకే" అంది అన్నపూర్ణమ్మ. కూతుర్ని రెండ్రోజుల్లో అత్తవారింటికి పంపుతూ వాటాలు వేసుకోవాల్సి వస్తున్నందుకు బాధపడ్తూ.

"అమ్మా! లక్ష్మికి పెద్ద చదువు చెప్పించాం. చాలా ఖర్చుపెట్టి పెళ్లి చేశాం. రేపు పురుళ్లకి పుణ్యాలకి ఇక్కడికే వచ్చిపోతూ ఉంటుంది. మళ్లీ ఇప్పుడు వాటా ఏమిటమ్మా" అన్నాడు నరసింగరావ్ అనునయంగా.

"ఇవాళ ఇంత ఆలోచిస్తున్నవాడివి; ఎప్పుడో ఏదో చేస్తానంటావేమిట్రా! రఘు పేరుమీద మూడు వేల అయిదు వందలకి డ్రాఫ్టు తీసుకో, మిగిలిన ఇన్సూరెన్సు డబ్బే నా పేరుమీద వెయ్యి. ఇంటి అద్దె నువ్వే తీసుకో. ఇంక మాట్లాడకు" అని అన్నపూర్ణమ్మ తేల్చి చెప్పేసింది

ఆ సాయంత్రం రఘు పేరుమీద మూడు వేల అయిదు వందలకి డ్రాఫ్టు తీసుకున్నాడు. ఇంటికి వచ్చాక "అమ్మా! డ్రాఫ్టు, సారె కలిపి నాలుగువేల అయిదు వందలైంది. అయిదు వేల అయిదు వందలు ఇన్సూరెన్సు తాలూకు డబ్బు మిగిలింది. అది రేపు నువ్వు బ్యాంకుకివస్తే నీపేర్నవేస్తాను." అని లెక్కలు చెప్పాడు నరసింగరావ్.

"చెల్లెలికి తనంతట తానుగా కొన్న సారె సామాన్లు, చేతిలో పెట్టిన డబ్బు కూడా వీడు నా మొత్తంలో లెక్క కట్టే అంతటి స్వార్థపరుడయ్యాడేమిటి!" అని ఆశ్చర్యపోయింది అన్నపూర్ణమ్మ. కాని ఆ మాట బయటికి అనలేదు తన పెంపకంలో ఏం లోటుందా అని ఆలోచనలో పడింది.

తను తన కొడుక్కి కొంత స్వార్థంనేర్పితే మిగిలింది అతనంతట అతనే నేర్చుకొన్నాడన్న విషయం అన్నపూర్ణమ్మకి తట్టలేదు

లక్ష్మి అత్తవారింటికి వెళ్ళింది. అక్కడ్నుంచి రఘు హైదరాబాద్ తీసుకొని వెళ్లాడు. ఊరు చేరగానే బ్యాంక్‌కి లక్ష్మిని తీసుకు వెళ్లాడు. నరసింగరావ్ పంపిన డబ్బుకి మరో పదిహేను వందలు కలిపి మొత్తం అయిదువేలు లక్ష్మి పేరుమీద ఫిక్సెడ్ డిపాజిట్‌లో పడవేశాడు. లక్ష్మికి అంతా అయోమయంగా ఉంది. ఇంటికి వచ్చాక.

"మీరు మోటార్ సైకిల్ కొనుక్కోరూ" అని అడిగింది.


'ఊహూ"

"పోనీ మీకని ఇచ్చిన డబ్బు మీ పేరుమీద వేసుకోకుండా నాపేరుమీద వేశారేం?"

"మీ నాన్నగారి డబ్బుగదా అందుకని నీ పేరుమీద వేశాను నీకు నీది అంటూ కొంత డబ్బు ఉండటం మంచిది కదా అసలు బ్యాంక్‌లో ఉంటే వడ్డీ తినచ్చు"

"నా కంటూ ప్రత్యేకించి ఖర్చులేం ఉంటాయి."

"నేనింట్లో లేనప్పుడు అయిస్ ఫ్రూట్ అమ్మ వస్తుంది. నీకు తినాలనిపిస్తుంది.



మీరెంతసేపూ ఆ బస్‌స్టాపులో నిల్చున్న అమ్మాయి వేపే చూస్తుంటే క్రాఫ్ కుదరటం లేదుసార్ !!

ప రి ధి

అప్పుడు ఏమండి అయిదు ప్రైజలిస్తారా అని అడగాల్సి వస్తుంది.''

''ఆకాడికి మీరే నాకు నెల నెలా కొంత పాకెట్‌మనీ ఇవ్వ వచ్చుకదా!''

''ఇవ్వవచ్చు. ఇవ్వాలనే ఉంటుంది. కాని ఇవ్వలేను. ఎందుకంటే ఇంటిఖర్చు లెప్పుడూ జీతానికి సరిపడా పెరిగి కూర్చుంటాయని అనుభవజ్ఞులు అంటారు.''

''మరి మోటార్ సైకిల్ మాటో.''

''నేను మూడునెలల క్రితమే కొన్నాను. మీ అన్నయ్య మన పెళ్ళిలో అంత పౌరుషానికి పోయాడని తమాషాకి ఆ విషయం గుర్తు చేస్తూ రాశాను. అప్పటికే కొనక్కున్నాను. నిన్ను ఏకంగా ఆశ్చర్యపరుద్దామని నీకు రాయలేదు.''

''మా అన్నయ్యకి పాపం డబ్బూ వదిలి, పేరూ దక్కలేదు''.

''అల్లా ఎందుకనుకోవాలి! మీ అన్నయ్య మోటార్ సైకిల్ కొన్నట్టే లెక్క. బ్యాంక్‌లో వేసిన అయిదు వేలు నీకు నా ప్రెజెంట్.''

''ఇంతకూ అసలు శాల్తీ ఏదీ?''

''మా ఫ్రెండు దగ్గరుంది. నేను మా వూరు వచ్చినప్పుడు అతనికిచ్చాను. తెచ్చుకోవాలి.''

(ఇంకావుంది)



హైదరాబాద్ నోట్ బుక్

కళాకారుడు శ్రీ వి. వి. స్వామి :

నవంబర్ 24 నుండి 30వ తేదీ వరకు కళాభవన్‌లో జరిగిన శ్రీ వి. వి. స్వామి చిత్రప్రదర్శనం చూచినప్పుడు (మొత్తం 40 చిత్రాలు) ప్రాచీన నవీన రీతులన్నిటినీ ఒకేచోట చూచి, ఆనందించిన తృప్తి కలిగింది. ప్రబంధ సన్నివేశాలు మొదలు ప్లాట్‌ఫారం మీది జనం, ఎమర్జెన్సీ వరకు ఆయన చిత్ర వస్తువులు. కాయితం మొదలు కోడి గుడ్డు వరకు దేనం చూచే యంత్రాల వరకు



స్నానానంతరం చిత్రం : వి. వి. స్వామి

ఆయన చిత్ర భూమికలే. ఆయన ప్రవరుడు, శకుంతలాగమనం, విప్రనారాయణుడు కావ్య సన్నివేశాల చిత్రణ చతురికి తార్కాణ. రాముని శివధనుర్భంగంలో సీత ఆశ్చర్యం, సిద్ధార్థ పునరాగమనంలో యశోదర ఉత్కంఠ, ఇందిర హస్తంలో దొంగ వ్యాపారులను తన తృతీయ నేత్రంతో కాల్చివేస్తున్న ఇందిర మహా శక్తిస్వరూపం, స్నానానంతరంలో తడిబట్టల లోపలనుండి తొంగి చూచే శరీర లావణ్యపు పారదర్శకత్వం, కావ్యావతరణంలో వాల్మీకి వ్యాకులత, పాంచాలీ ప్రతిజ్ఞలో పాంచాలి కురులను పన్నగాలుగా చిత్రించిన వూహా రమ్యత ప్రేక్షక రసికులను ఆహా అనిపిస్తాయి. రమణ మహర్షి, సత్యసాయిబాబా వంటి వ్యక్తి చిత్రాలు వాస్తవికతా జీవి ఉట్టిపడేటటువంటివి. కోడిగుడ్డు డొల్లపై చిత్రాలు చెక్కడం ఆటలు కాదు. దానికెంతో ఏకాగ్రత, సహనం అవసరం. ఏమాత్రం ఏమారినా, డొల్ల విరిగిపోతుంది. ఈ కళ భారత రాష్ట్రపతి శ్రీ

ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్, జెకొస్లొవేకియా అధ్యక్షుడు డాక్టర్ గుస్తావ్, బ్రెక్ నేవ్, ఎడ్వర్డ్ హీత్, రిచర్డ్ నిక్సన్, డాక్టర్ రాధాకృష్ణన్, వి. వి. గిరి, జవహర్‌లాల్ నెహ్రూ మున్నగువారి ప్రశంసలు అందుకొంది. శ్రీ స్వామి తండ్రిగారు శ్రీ వి. వెంకటేశ్వర్లు గూడా సుప్రసిద్ధ కళాకారుడు, శ్రీ స్వామి చిన్నతనంలో ఆయన వద్ద శిక్షణ పొందారు. వివిధ కళారీతులలో ఈయన రంగుల ఎన్నిక, వర్ణాధ్యత, రేఖా పాటవం, వ్యూహ వైభవం మొదలయినవాటికి ఎన్నయినా చిత్రాలు ఉదహరించవచ్చు. శ్రీ స్వామి ఇంతకుముందు ఎన్నో సార్లు తమ చిత్రాలు వన్ మ్యాన్ షోలుగా ప్రదర్శించారు. శ్రీ స్వామి రామచంద్రాపురం హెవీ ఇంజనీర్స్‌లో కళాకారుడు. ఈయన చిత్రాలు యావద్భారత ఖ్యాతి గడిస్తాయని నా సంపూర్ణ విశ్వాసం. ఒకటి మరిచాను—"శ్రీ సత్య సాయిబాబా" వ్యక్తిచిత్రం (పోర్ట్రెయిట్) చూచిన సత్యసాయి సంతోషంతోఅంతరాళం నుండి ఒక పతకాన్ని తీసి



క్రిస్ట్‌మస్ సందర్భములో

ఉచిత బహుమతులు

అందరిని ఆకర్షించే డిజైనులు అద్భుతమైన ఛాయలు అందముగా, హుందాగా వుండుటకు భారత దేశంలో ప్రఖ్యాతి చెందిన గ్వాలియర్ సూటింగు, షర్టింగులకు దయచేయండి.

శ్రీ లక్ష్మి

గ్వాలియర్ సూటింగు షోరూమ్,

కొత్తగూడెం.

(శ్రీ లక్ష్మి క్లాత్‌స్టోర్సు బిల్డింగుపైన) B.A.P



అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది

జలుబులు, వళ్లునొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, తలనొప్పి—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్ AM/7570

హైదరాబాద్ నోట్ బుక్

స్వామికి ఇచ్చారు. దానిని ఆయన ఎంతో భద్రంగా గర్వంగా దాచుకున్నారు.

కేంద్ర విశ్వవిద్యాలయం ప్రారంభం :

దక్షిణ భారతంలో తొలి కేంద్ర విశ్వవిద్యాలయం హైదరాబాద్ విశ్వవిద్యాలయం డిసెంబర్ 1వ తేదీ నుండి 33 మంది విద్యార్థులతో లాంఛనంగా ప్రారంభమయింది. ఈ విద్యార్థులు నాలుగు విజ్ఞాన శాస్త్ర శాఖలకు చెందినవారు. డిసెంబరు 15 నుంచి మరి రెండు కోర్సులు ప్రారంభమయ్యాయి. ఇంగ్లీషు కోర్సులు ఇదివరకే ఆరంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ సమైక్య సంరక్షణకు ఉద్దేశించిన ఈ విశ్వవిద్యాలయంలో కేంద్రం అనే సాకుతో ఇతర రాష్ట్రాలవారు నిండిపోయి, తెలుగువారికి స్థానం లేకుండా పోయే ప్రమాదం రాకుండా చూడాలి. అలా జరిగితే 'ఇతోభ్రష్ట: తతోభ్రష్ట:' పరిస్థితి అవుతుంది తెలుగువారికి.

సాంఘిక శాస్త్ర పరిశోధన కేంద్రం :

హైదరాబాద్‌లో ఉన్న భారతీయ సాంఘిక శాస్త్ర పరిశోధన మండలి దక్షిణ ప్రాంత కేంద్రం డిసెంబరు నెల నుంచి జాతీయ కేంద్రంగా పరిగణింపబడి కన్నడ, తమిళ, మలయాళ భాషలలో పరిశోధన కొనసాగిస్తుందని డైరెక్టర్ శ్రీ జి. రామరెడ్డి తెలిపారు. ఇదివరకు ఈ కేంద్రం తెలుగు ఉర్దూ భాషలలో మాత్రమే సాంఘిక శాస్త్ర పరిశోధనలు జరిపేది. ఈ సంస్థ ఇకమీద పైన పేర్కొన్న భాషలతో సహా ఆరు భాషలలో పరిశోధనలు జరిపేవారికి వివిధ విషయాలు అందజేస్తుంది. ఇలాంటి కేంద్రాలు కలకత్తా, బొంబాయి నగరాలలో చెరి ఒకటి ఉన్నాయి.

ఉద్యోగులకు కరువుబత్తెం పెంపు :

రాష్ట్రమంతటా ఉన్న ఐదు లక్షల మంది ప్రభుత్వోద్యోగులకు, లక్షమంది గ్రామోద్యోగులకు కరువుబత్తెం జనవరి నుంచి 14 నుంచి 19 శాతం పెంచడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల ఏటా ప్రభుత్వానికి 35 కోట్లు అదనంగా వ్యయం కాగలదట. ఏమయినా, ధరలు తగ్గందే ఏ బత్తెం పెంచినా ప్రయోజనం లేదు. కరువుబత్తెంతోపాటు, మరొక బత్తెంతోపాటు ధరలు కూడా పెరగవుగదా!

ఉపశ్రుతి :

"ఇప్పటికైనా నీకు పూర్వజన్మ కర్మపై నమ్మకం కుదిరిందా?" అని ప్రశ్నించాడు నన్ను ఒక మిత్రుడు.


"ఏం! ఎందుకు?" అన్నాను.

"ఉత్తరప్రదేశ్‌లో రిటైరైన ఉద్యోగులపై కూడా క్రమశిక్షణ చర్య తీసుకోడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందట!" అన్నాడు మిత్రుడు.

—తిరుమల రామచంద్ర

177 రూపాయలకు మాత్రమే బ్రహ్మాండమైన, స్పష్టమైన శబ్దం

177 రూపాయలకు మాత్రమే తక్కువ బ్యాటరీ ఖర్చు, అందమైన ఆకారం



2 బ్యాండ్ల నెల్కో తాపీ

ఈ విషయాలను పరీక్షించి చూసుకోండి –
నెల్కో తాపీ యొక్క 950 mW మెక్సిమమ్ ఔట్‌పుట్ మీకు బ్రహ్మాండమైన శబ్దాన్ని యిస్తుంది.
నెల్కో తాపీ షార్ట్‌వేవ్ సెన్సిటివిటీ 10-20 μV/m వలన రేడియో స్టేషన్ ఎంత దూరంగావున్నా, మీకు స్పష్టంగా వినిపిస్తుంది.
నెల్కో తాపీ యొక్క కరంటు (Iq) కేవలం 16 mA గనక, రేడియో బ్యాటరీలు ఎక్కువ కాలం మన్నుతాయి.
214* రూపాయలకైనా సరే మీకు, బజార్లో యింతకన్న మంచి రేడియో దొరకదు.
ఇంకా 14 రకాల, ఇంత మంచి రేడియోలు, మీ నెల్కో డీలర్ దగ్గర దొరుకుతాయి.

NELCO నెల్కో – ప్రియ మిత్రసమానం అతి విశ్వాసనీయం.

Creative Unit-A 2099 Tel

* ఎక్సైజ్ పన్నులతో సహా. స్థానిక పన్నులు అదనం.

ది నేషనల్ రేడియో & ఎలక్ట్రానిక్స్ కం. లిమిటెడ్,
8092/1-2, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్-500003.



B.A., సెక్స్ స్పెషలిస్, వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, వరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగవులకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రామూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

ఫ్రెంచి భాష

పోస్టుద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు, ఇంటివద్ద ఇంగ్లీషు ద్వారా నేర్చుకొనండి వివరములకు అడ్మిషన్ ఫారముకు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.

Principal,
IMPERIAL INSTITUTES (A.P.W.)
Doriwalan, DELHI-110005.

ఇంటింటి చిట్కాలు

★ పురుగు (చీడ) పట్టిన, మొక్కలకూ పాదులకూ, ఇంగువ నీళ్లు పోస్తే, పురుగులు (చీడ) పోయి, చక్కని కాపు కాస్తాయి.

★ కోడిగుడ్డు డొల్లను మెత్తగా పొడిచేసి పాదులకు కాని, మొక్కలకు కాని, వేస్తే, మంచి ఎరువులా పనిచేస్తుంది.

★ పాత చెప్పులను కానీ, కొత్తవి కానీ, ఎప్పుడూ బట్టతో తుడవ కూడదు. తుడవడము వలన, షైనింగూ పైన పొట్టూ పోతుంది. స్పాంజి ముక్కతోనే తుడవాలి. మంచి షైనింగ్ వస్తుంది, పైన పొట్టు లా లేచిపోదు.

★ కత్తెరలు కాని, చాకులు కానీ. పదును పెట్టించుకోవా లనుకున్నప్పుడు. ఒక గరుకు (ఉప్పు) కాగితంతో, గట్టిగా రుద్దితే, పదునెక్కుతుంది. ఇది, ఇంట్లో మనమే చేసుకోవచ్చును.

★ ఎప్పుడయినా బట్టల మీద ఇండియన్ ఇంక్ కాని పెయింట్స్ కాని పడ్డా యంటే వెంటనే నీళ్లలో కొద్దిగా కిరసనాయిలు వేసి, ఆ బట్టలను ఒకరోజు పూర్తిగా నానబెట్టి ఉతకండి. ఆ పడిన వాటితో సహా, ఆబట్టలకున్న కుళ్లు కూడా వదిలిపోయి, కొత్త బట్టల్లా శుభ్రపడతాయి.

—జి. రామలక్ష్మి.★

WHEN NATURE FAILS

H New Super eight మరింతఎత్తు, పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ)

For Super Heihtness

మీరూపొడుగు పెరగదలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great **name and meant for popular people.** వెల : బుడ్డి 1 కి (20 Tabs) Rs. 4-75. పోస్టేజి అదనం. 3 Phails (60 Tabs) Rs. 14-25. Postage free.

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR పిన్నవారుగా అగుపించండి. మీరు పిన్నవారైనట్లే మీకుఅనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour అద్భుతముగ తెల్లవెట్రుకలను శాశ్వతంగా వేళ్లనుంచినల్లబడేట్లు చేస్తుంది. వెల:బుడ్డి 1కి Rs. 4 only. పోస్టేజి అదనం. 3బుడ్లు Rs. 8-80 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.

(Correspond in Inglish)
M/S. VICTORIA COMMERCIAL COY,
A.M.W. (12/75) Flat Door No. 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)


దేహ పిటు REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టకు

SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

MFRS: SEENU & CO., MADRAS-21


ఉచితం! ఉచితం!!



ప్రతి గ్రామములోను మరియు ప్రతి పట్టణములోను మీ ఇంటి వద్దకే ప్రసిద్ధి చెందిన శక్తివంతమైన విక్టర్ పేవర్ 4 బ్యాండ్ లైఫ్ వరర్డ్ గ్యారంటీగల ట్రాన్సిష్టరు తెప్పించుకోండి. ధర రు. 185/– నెలసరి వాయిదా రు. 5 లకే పొందవచ్చును. ఒక అందమైన క్రొత్త సంవత్సరం డైరీ ఉచితం. నేడే ఆర్డరు పంపండి.

BRITISH AGENCIES Co (AM)
J-13/16, Rajouri garden,
New Delhi-27

ఉచితం!



14" లెదర్ ఫినిష్డు ప్లాస్టిక్ హేండ్ బేగ్ ఉచితముగా పొందండి!

నేడే గౌతమీ గ్రూపు లో రూ2l చెల్లించి మెంబరుగా చేరండి.


వివరములకు:

ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్స్ ప్రై లిమిటెడ్
పోష్టుబాక్స నెం: 47 రాజమండ్రి-533101

విజయవాడ, గుంటూరు తాలూకాలలో ప్రతినిధులుగాపని చేయుటకు జీతము లేక కమీషనుపై కావలెను. వివరములకు స్వయముగా కాని లేక పోష్టు ద్వారా ఈ దిగువ వారిని సంప్రదించండి...

K·LINGARAJU, DEVELOPMENT OFFICER
% THE POORNA Pic., [P] LTD, VIJAYAWADA-3

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna




చంద్రగ్రహణం పట్టూ - విడుపూ

నవంబర్ 19 వ తేదీనాడు పట్టిన చంద్రగ్రహణానికి తీసిన ఫొటోలను పైన చూడవచ్చును మొదటి చిత్రంలో నాటి రాత్రి 2-15 నిముషముల నుంచి ప్రతి పది నిముషాలకు ఒకసారి చొప్పున గ్రహణం పట్టు పూర్తి అయ్యేదాకా తీస్తూవచ్చిన దృశ్యం. అలానే తెల్లారగట్ల 4-15 నుంచి తిరిగి విడుపు పూర్తి అయ్యేదాకా తీసిన చిత్రం రెండవది. [ఫొటోలు: 'డాక్టర్' "ఉష" "జయరాం" నెల్లూరు.]

యువతరం


కాలేజీల సంఖ్య పెరిగింది కళాశాలల సంఖ్యలాగే సినిమా థియేటర్ల సంఖ్యా పెరిగింది. పాఠ్య గ్రంథాల సంఖ్యలాగే, కాలక్షేప నిక్షేపాల సంఖ్య తామరతంపర అయింది. యువతరం వాటి మధ్య నలిగిపోతున్నది ఒరిజినాలిటీకన్నా యిమిటేషన్ ఎక్కువగా వుంది. కనుక కుర్రాళ్ళకి హీరో వర్షిప్‌లో లభించే ఆనందం, హీరోస్ అవ్వాలనే పట్టుదలలో దొరకటంలేదు — మన కుర్రతరంలో గల వేగం వారి దృక్పథంలో గల వైవిధ్యం చూడ టానికి భూతద్దాలేమీ అక్కరలేదు కొంచెం వోపిక వుంటే చాలుననిపిస్తోంది .

ఈ ప్రక్క బొమ్మలో వున్న యిరవైమూడేళ్ల జె. వి కృష్ణయ్య గుడివాడ తాలూకా ఒరుమద్దాలి గ్రామంలో పుట్టిపెరిగాడు. అంతా బుజ్జీ అని పిలుస్తారుట. ఆంధ్రా యూనివర్సిటీ ఎం. ఏ. చదువుకుంటు న్నాడు. చదివేది రాజకీయ శాస్త్రమే అయినా రాజ కీయ మంటే గిట్టదు. సినిమాలు వంటికి పడతాయి శోభన్‌బాబు యిష్టం. 'బలిపీఠం' యితని అభిమాన చిత్రం గవర్నమెంట్ ఉద్యోగం చేయాలంటే సరదా గల



కృష్ణయ్యకి "బ్యాట్‌మింటన్" అని ఉచ్చరిస్తు న్నాడు కాని బాడ్‌మింటన్ ఆటంటే యిష్టం— స్కూలు రోజుల్లో ప్రయిజులుకూడా కొట్టాడు నెమ్మదిగా మంచీ మర్యాదా తెలిసినవానిగా మాట్లాడ వాడు అందానికి వెలకట్టేవారంటే యితనికొప్పం అని చెబుతున్నాడు. మరి కట్నం తీసుకోకుండానే కళ్యాణం చేసుకుంటాడేమో వేచి చూడాలి శ్రీమతి గాంధీ పెట్టిన ఎమర్జన్సీ మంచిదని యీ మంచి విద్యార్థి అభిప్రాయం. వాళ్ళ నాన్నగారు డ్రిల్లు మాష్టర్ ఇతనికీ క్రమశిక్షణ అంటే ఇష్టాయే — వేంకటేశ్వరస్వామి అంటే ప్రీతి.

ఇవతలప్రక్క బొమ్మలో వున్న చికిలె రాజశేఖర్ బాబు బెజవాడలో పుట్టాడుగాని ఆటపాటలన్నీ శ్రీకాకుళం జిల్లాలోని శ్రీముఖలింగంలో జరి గాయి — విచిత్రమైన స్టేట్‌మెంట్ ఒకటి చేశాడ—"నేను ప్రేమించే వారికన్న నన్ను ప్రేమించే వారంటే నాకు ఇష్టం" అని సినిమాలు, నాట కాలు యితని హాబీలు. నాటకాలాడట మంటే సరదా. డిగ్రీ తీసుకున్నాక యాక్టింగ్ స్కూల్లో



చేరుదామని సరదా పడుతున్న శేఖర్‌బాబుకి మన జాతీయ క్రీడ [?] క్రికెట్ అన్నా పటౌడీ అన్నా లైకింగట. [మన జాతీయక్రీడ హాకీ అంటూ గవర్న మెంటువారు రేడియోలో మధ్య మధ్య శ్రోతల రికార్డులమధ్య చెప్పేస్తే ఎలా వుంటుంది ?] అమ్మాయిల్ని ఏడిపించలేదట గాని నలుగురితో షైరు వెళ్తూ కొన్ని జోకులు మాత్రం విసిరాట్ట కొన్నిసార్లు. అతని మాటలు కొన్ని యిలా వున్నాయి

"ఈమధ్య నే చూసిన సినిమాలలో నాకు బాగా నచ్చింది "దేవుడే దిగివస్తే" లో కోటయ్యకు సీరియస్‌గా వున్న సమయంలో యితని భార్యకు కూతురుకూడా ప్రాణహాని చేసుకుంటున్నదన్న వార్త విని సతమతమవుచున్న సన్నివేశం బాగుంది." హోటల్‌కు వచ్చిన రౌడీలను సర్వరు ఒక్కడే కొట్టడం, ఇంత గొడవ జరిగినా పోలీసులకు ఫోను చెయ్యకుండా వుండటం నాకు నచ్చని సన్నివేశం

"ఇప్పటికి త్రాగాలనిపించలేదు. సిగరెట్లే అలవాటులేని నాకు త్రాగుడెందుకండి! ఇకముందు త్రాగాలనే ఉద్దేశంకూడా లేదు

ఊళ్ళో మా పనులకోసం సైకిలుమీద తిరుగు తాను చిన్న మార్గమైనను సునాయాసంగా, తొందరగా పోవుటకు వీలుండును గనక."

ఇక చివుకుల సీతారాంబాబు శేఖర్‌బాబులా నటుడు కాదు రచయిత. బి. ఎస్‌సి. గుంటూరు చదువుకుంటున్నాడు. లైబ్రరీలు పత్రి అతనికి పవిత్రమైన పదార్థాలని వేరే చెప్ప ర్లేదు. అతనికి 'భారతి' పత్రిక యిష్టం. శ బాబు 'శ్రీకాంత్' నవలంటే మరీ యిష "సాధారణంగా తెనుగు కథల్లో 'శైలి' ప్రతి కనపడదని యితని అభిప్రాయం. అతని మా కొన్ని యివి.

"సినిమా తారలని చూసితీరాలన్న విం మేమి లేదు. ఎప్పుడన్నా కనబడితే చూస్తాను. చూసిన సినిమాల్లో చివరగా నచ్చిన చి 'ఓ సీత కథ'.

మా కాలేజిలో ప్లే గ్రౌండ్ అయితే కాని నేనేం ఆటలు ఆడ లేదు. సహజంగా గేమ్స్ మీద నాకు ఇంట్రస్ట్ తక్కువ. తీరికగాఉన్నప్పుడు పుస్తకాలు చదువుతుం టాను కథలు రాస్తుం టాను.



ఏ బుక్కింగ్ ఆఫీసు దగ్గరయినాసరే తప్పని సరిగా క్యూలో నిలబడ తాను ఒకళ్ళిద్దరికి క్యూలో నిలబడమని సలహా చెప్ప బోయి చివాట్లుతిన్న సంఘటనలు చాలా ఉన్నా

బియ్యం మానేసి గోధుమలు తినమంటా నిరభ్యంతరంగా తింటాను అయితే దాని ఏ కొంచెమయినా లాభ ముండాలిమరి! [ఏమి లాభమంటే]

నా ఆశయం — సాధ్యమయినంతమేరలో సా జిక ప్రయోజనాన్ని, సాహిత్య ప్రయోజనాన్ని ఉండే మంచి, గొప్ప రచనలు చేసి పాఠక లోక శాశ్వత స్థానాన్ని పొందాలని నా కెంకో కోరిక ఉంది. ఇంగ్లీషులో కథలు రాయాలని." [సి

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

